ఆల్విన్ రిఫ్రిజిరేటర్స్ పిప్పిక్కలో పొరపాటు
ఆల్విన్ పిప్పిక్కోల్డు 6.25 cc రూ 1,500
ఆల్విన్ 4.4 cc రూ 1090
(పన్నులు అదనం.) సర్వీసు మా ప్రత్యేకత
డిస్ట్రిబ్యూటర్సు :
పద్మజా కమ్షర్షియల్ కార్పొరేషన్
రాజగోపాలాచారి రోడ్ : విజయవాడ-2
బ్రాంచి ఆఫీసులు : గుంటూరు, నెల్లూరు, కాకినాడ.

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

302198

Regd. No H. 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52. సంచిక 117

టెక్స్‌మో మోటారు & పంపులు
Phone 34
Grams Texmoto
TEXMO
టెక్స్‌మో ఇండస్ట్రీస్. పోస్టు బాక్సు 1 విజయవాడ-1

విజయవాడ, మంగళవారం 27-7-1965 THE ANDHRA PATRIKA MORNING ** 6 పుటలు : 8 పైసలు

విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు సంకోచం అనవసరం

నిపుణుల సిఫార్సును కేంద్రం ఆమోదిస్తుందనే గవర్నర్ ఆశాభావం

4వ ప్రణాళికలో కొద్ది ఎత్తున అదనపు పన్నులు విధింపు సంభవమని వెల్లడి

శాసనసభల సమావేశం ప్రారంభం: ఈ సంవత్సరం ఆఖరుకు 80 పురపాలక సంఘాలకు ఎన్నికలు పూర్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, జులై 26:

"విశాఖపట్టణం వద్ద ఉక్కుకర్మాగార స్థాపనవిషయంలో నిపుణుల బృందం చేసిన సుస్పష్టమైన సిఫార్సులను ఆమోదించడంలో కేంద్రప్రభుత్వం ఏమాత్రం సంకోచించబోదని నేను ఆశిస్తున్నాను." అని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ పట్టంథానుపిళ్ళై నేడు ఉభయశాసనసభల సంయుక్త సమావేశాన్ని ప్రారంభిస్తూ అన్నారు.

గవర్నర్ తమ ప్రసంగంలో నాలుగవ ప్రణాళిక సంగతి ప్రస్తావించి, నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులకు కేంద్రం ఆర్థిక సహాయం విషయమై, ప్రభుత్వం తన ప్రయత్నాన్ని కొనసాగిస్తుందని చెప్పారు. రాష్ట్రం నాలుగవ ప్రణాళికకు రు. 700 కోట్ల పెట్టుబడి లంచనా వేయబడిందని, ఇందులో నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల పెట్టుబడిఖర్చు చేర్చలేదని తెలియజేశారు. రెవిన్యూ బకాయిల వసూళ్ళ ద్వారాను, పెద్ద, చిన్న పొదుపు మొత్తాలను సేకరించడంద్వారా, కొద్దిఎత్తున అదనపు పన్నులు విధించడంద్వారానూ, ప్రణాళిక వనరులకోసం శాయశక్తులా ప్రయత్నించాల్సి ఉంటుందనీ, ప్రతివ్యక్తీ, ప్రతివర్గం ఇందుకు స్వయంకృషిద్వారా సంపూర్ణంగా తోడ్పడేట్లు చూడవలసి ఉంటుందని అన్నారు.



అభివృద్ధి విషయంలో ప్రాంతీయమైన అసమానత తొలగించేందుకు, ఈ రాష్ట్రంలో కేంద్రం ఆర్థికాన్ని భారీపరిశ్రమలు నెలకొల్పాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి అభ్యర్థనను భారతప్రభుత్వం ఆలకించగలదనే ఆశాభావాన్ని గవర్నర్ వ్యక్తంచేశారు.

రాష్ట్రంలో మొత్తం 80 పురపాలక సంఘాలకు కొత్తచట్టంక్రింద ఈ సంవత్సరాంతానికల్లా ఎన్నికలు పూర్తి అవుతాయని వెల్లడించారు.

నవంబర్ 1 వ తేదీనుంచి కాకినాడలో రంగరాయ వైద్యకళాశాలను వరంగల్‌లోని కాకతీయ వైద్యకళాశాలను స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని, రాష్ట్రంలో అన్ని వైద్యకళాశాలలకు సమానమైన సౌకర్యాలు లభించేందుకు, వైద్య విద్యలో ఒకేరకమైన ప్రమాణం ఏర్పడేందుకు ప్రభుత్వం ఈ చర్య సంకల్పించిందని గవర్నర్ తెలియజేశారు.

విద్యాశాఖ డైరెక్టరేట్‌ను విభాగించి, ప్రాథమిక, సెకండరీవిద్యకు ఒక డైరెక్టరేట్‌ను, కాలేజివిద్యకు ఒక డైరెక్టరేట్‌ను ఏర్పాటు చేయాలన్న ఆలోచన సంగతి ప్రస్తావించి, సెకండరీ, కళాశాలస్థాయి విద్యలో నాణ్యతను పెంపొందించడమే ఈ చర్య ఉద్దేశమని వివరించారు.

శాసనసభ సచివాలయాన్ని సభాపతి పరిషత్ అధ్యక్షులు అధ్వర్యాన పనిచేసే ఒక శాఖగా ఏర్పాటుచేసి, దానిని మంత్రుల శాఖలలో ఒకటిగా చేర్చాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు గవర్నర్ తెలిపారు.

2,000 కాందిశీకుల కుటుంబాల పునరావాసానికి పథకాలు రూపొందించడమైనదని, రామగుండం, లేదా నాగార్జునసాగర్ ప్రాంతంలో 5 కోట్లతో పారిశ్రామికనగరాన్ని నిర్మించి అందులో కుటీర పరిశ్రమలకు, చిన్నతరహా పరిశ్రమలకు అవకాశం కల్పించాలన్న ఆలోచన వున్నదని, ఎక్కడ ఈ పారిశ్రామికనగరాన్ని నిర్మించేదీ త్వరలో కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించినమీదట నిర్ణయించబడుతుందనీ చెప్పారు.

మొత్తం 18 పేజీల ప్రసంగం చదవడానికి 35 నిముషాలు పట్టింది.

గవర్నర్ శ్రీ ఖానుపిళ్ళై శాసనసభాభవనం వద్దకురాగానే గేటువద్ద శాసనపరిషత్ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, శాసనసభ సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, శాసనసభా కార్యదర్శి శ్రీ జి. వి. చౌదరి స్వాగతం చెప్పారు.

శాసనసభాగ్యాలరీలన్నీ ప్రేక్షకులతో క్రిక్కిరిసిపోయినవి. శాసనసభ సభాపతి, పరిషత్ అధ్యక్షులు ఇద్దరూ గవర్నర్‌ను [illegible]

శాసన సభలో చర్చకు వచ్చే బిల్లులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 26 : ఈ శాసనసభా సమావేశాలలో ఈకింది బిల్లులు చర్చకు వచ్చునని గవర్నర్ శ్రీ ఖానుపిళ్ళై తన ప్రసంగంలో సూచించారు.

1. ఆంధ్ర విశ్వవిద్యాలయచట్టం సవరణ బిల్లు 2. వెంకటేశ్వర విశ్వవిద్యాలయ చట్టం సవరణబిల్లు 3. ఉస్మానియా విశ్వవిద్యాలయ చట్టం సవరణ బిల్లు 4, రాష్ట్ర వినోద పన్నులచట్టం సవరణ బిల్లు 5.భళ్ళాధ్యాయాల చట్టం సవరణ బిల్లు 6. వ్యవసాయ మార్కెట్టు చట్టం సవరణ బిల్లు 7. కవులు దారీ చట్టం సవరణబిల్లు 8. ఇన్షూరెన్స్ చట్టం సవరణ బిల్లు.

ప్రధాని శాస్త్రి యుగోస్లావియా ప్రధాని ప్రశంస

బెల్‌గ్రేడ్, జులై 26: శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, భారత, యుగోస్లావియా దేశాల మైత్రికే కాక, ప్రపంచంలో శాంతి సహకారాలు బలపరిచేందుకు ఈ ఉభయదేశాలు కొనసాగిస్తున్న కృషికి ప్రతిరూపమని యుగోస్లావియా ప్రధాని శ్రీ పీటర్ స్టాంబోలిక్ నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

యుగోస్లావియాలో భారత ప్రధాని త్వరలో జరుపనున్న పర్యటన గూర్చి పి.టి.ఐ. విలేఖరితో మాట్లాడుతూ ఆయన ఒక ప్రకటన చేశారు.

భారత, యుగోస్లావియా దేశాల ప్రజల అభివృద్ధికి అనుసరణగా అన్ని రంగాలలోనూ పరస్పర సహకారాన్ని అభివృద్ధిపరచుకోగలిగేందుకు శ్రీ శాస్త్రి పర్యటన తోడ్పడగలదని తాము దృఢంగా విశ్వసిస్తున్నామని కూడా శ్రీ స్టాంబోలిక్ అన్నారు.



ప్రధాని శ్రీ శాస్త్రి ఈ నెల 21 వ తేదీన న్యూఢిల్లీలో హామ్‌దర్ద్ దేశీయ వైద్యపరిశోధనాలయాన్ని ప్రారంభించారు.

ప్రభుత్వపార్టీస్థాయిల్లో సమైక్యతా సాధన

బెంగుళూరు ఎ. ఐ. సి. సి. ఆమోదించిన తీర్మానాల ప్రాముఖ్యంపై ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, జులై 26.

ప్రభుత్వస్థాయిలోనూ, పార్టీస్థాయిలోనూ వివాదాల పరిష్కారానికై ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేసేందుకు బెంగుళూరులో జరిగిన ఎ. ఐ. సి. సి. సమావేశం మొట్టమొదటిసారిగా ప్రయత్నించిందనీ, ఆ సమావేశం ఆమోదించిన తీర్మానాల విశిష్టత అదేనని ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నేడు ఇక్కడ ఉద్ఘాటించారు.

ప్రభుత్వం, పార్టీ స్థాయిలో కన్ని పరిస్థితులను ఎక్కబెట్టేందుకు బెంగుళూరు సమావేశం రెండు ముఖ్యమైన తీర్మానాలను ఆమోదించిందనీ, దేశంలోనూ, పార్టీలోనూ సమైక్యతను పరిరక్షించటమే వాటి ప్రధానోద్దేశ్యమనీ పాలం విమానాశ్రయంలో దిగిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రధాన మంత్రి అన్నారు. ఈ తీర్మానాల వెనుక ఉన్న లక్ష్యాన్ని ప్రజలు, వాటిలో ప్రత్యక్ష సంబంధం కలవారు కూడా పూర్తిగా బంపరచగలరని తాము ఆశిస్తున్నామని తెలియజేశారు.

పార్టీ సమైక్యతకు సంబంధించిన తీర్మానాన్ని ప్రస్తావించి, పార్టీలో ప్రస్తుతం ఉన్న విభేధాలను పరిష్కరించేందుకు ఇవి కొన్ని చర్యలని ప్రధానమంత్రి చెప్పారు. గతంలో ఇలాంటి యంత్రాంగం లేదని, ఈ యంత్రాంగం తనకు నివేదించబడిన వివాదాలను పరిష్కరించగలదనీ, అని దాదాపు తుది పరిష్కారాలు కాగలవనీ ఆయన వివరించారు.

దేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితులలో కాంగ్రెసు సంస్థ సమైక్యంగా ఉండటం ముఖ్యమని శ్రీ శాస్త్రి చెప్పారు.

గోవా సమస్యకు పరిష్కారం సాధ్యం

ప్రధానమంత్రి ఆశాభావం

న్యూఢిల్లీ, జులై 26; అన్ని పక్షాలవారికి ఆమోదనీయమైన విధంగా గోవా సమస్యను పరిష్కరించుకోవచ్చునన్న ఆశాభావాన్ని ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నేడు వ్యక్తం చేశారు.

బెంగుళూరులో ఎ. ఐ. సి. సి. సమావేశానికి హాజరై ఇక్కడకు తిరిగివచ్చిన మీడియా పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, గోవా సమస్యకు పరిష్కారాన్ని సాధించవచ్చునని తాము అనుకుంటున్నట్లు ప్రధానమంత్రి చెప్పారు. గోవాప్రజల అభివృద్ధాన్ని తెలుసుకునేందుకు ఎన్నికలు జరపాలన్న ప్రాథమిక సూచనను ఎవరూ వ్యతిరేకించటం లేదనీ, ఇందుకు సంబంధించిన వివరాలు తరువాత రూపొందగలవనీ ఆయన చెప్పారు.

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్క్, జులై 26.

ప్రారంభం ధర	29.73
ముగింపు ధర	

ప్రజలను వేధించే సమస్యల ప్రసక్తి లేదు

గవర్నర్ ప్రసంగంపై ప్రతిపక్షాల వ్యాఖ్య

హైదరాబాదు, జూలై 26 : ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఇవాళ శాసన సభల సంయుక్త సమావేశంలో చేసిన ప్రసంగము నిత్యము ప్రజలను కలత పెడుతున్న అధికధరలు, కొరత సమస్యలను గూర్చిగాని, ప్రజలకు ఉపశాంతి కలిగించే మార్గాలను గురించికాని ప్రస్తావించ నందుకు పలువురు ప్రతిపక్ష సభ్యులు, నాయకులు తమ అసంతృప్తిని వెల్లడించారు.

శ్రీ లెచ్చేటి విశ్వనాథం యిలా అన్నారు: మామూలుగా గవర్నర్ ప్రసంగం ఎలా వుండాలో యిదీ అలాగే ఉంది. ప్రస్తావించిన వాటికన్నా ప్రస్తావించని హంశాలు అనేకం ఉన్నాయి.. శ్రీ ఆలపాటి వృత్తిగూర్చి అందు ప్రస్తావించక పోవడము సబబుగాలేదు. రైతులకు కొన్ని సౌకర్యాలు ప్రకటించారు. అయితే కొత్తవన్నులకు సిద్ధముగా లేనని చెప్పడములో ఆసౌకర్యము జాస్తా రద్దు అయినట్లే. విశ్వవిద్యాలయం సవరణబిల్లులో గూడా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులనే, లీసివేయడానికి అధికారాలు తీసుకుంటున్నారు.

అహార పదార్థాల కొరతలు నిత్యావసరాల కొరతలు అధిక ధరల గూర్చి ప్రస్తావించక పోవడము శోచనీయము"

శ్రీ ముక్కు మెహిద్దీన్ (శాసన మండలిలో ప్రతిపక్ష నాయకులు) "ఎస్.జి.పి.లను కలతపెట్టే సమస్యను తృప్తికరమైన పరిష్కారము చెప్పలేదు. పారిశ్రామికాభివృద్ధికి విద్యుచ్ఛక్తి విస్తరణ పథకాల అమలు ప్రసంగానియమే. అధిక ధరలు కొరతలు తగ్గించే ఉపాయాలు చెప్పలేదు. కొత్తపన్నుల సంఘముపై యింకా దుస్పష్టతల నివ్వగలవు.

[illegible]

లను ప్రసంగంలో ప్రస్తావించనందుకు ప్రతిపక్షనాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు వివరం వెలిబుచ్చారు. తెలుగును అధికార భాషగా చేస్తూ చట్టం చేస్తామని ముఖ్యమంత్రి హామీ యిచ్చినా ప్రభుత్వం దాన్ని గురించి పూర్తిగా మర్చిపోయినట్లు కనిపిస్తున్నదన్నారు.

"ఎస్.జి. వో. ల ఆందోళన విషయమై ప్రభుత్వంగడ్డగా ఎందుకు వ్యవహరిస్తోందో; ఎట్టిఅభిప్రాయం ఎందుకు ప్రకటించటం లేదో ఆశ్చర్యంగా వుంది.

బెల్‌గ్రేడ్‌కు నేడే శాస్త్రి ప్రయాణం

న్యూఢిల్లీ, జులై 26 : భారత ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి యుగోస్లావియాలో నాలుగు రోజుల పాటు పర్యటించే నిమిత్తం రేపు (మంగళవారంనాడు) ఇక్కడినుంచి బొంబాయి మీదుగా బెల్‌గ్రేడ్ బయల్దేరి వెళుతున్నారు.

ప్రధాని శాస్త్రి, యుగోస్లావియా అధ్యక్షుడు టిటోల మధ్య జరుగుతున్న చర్చలలో వియత్నాం పరిస్థితి ప్రముఖంగా ప్రస్తావనకు రాగలదని తెలుస్తున్నది. హిందు రాజ్యాం వ్యవస్థను అరబ్‌రిపబ్లిక్, భారత్ లోపాటు యుగోస్లావియాకూడా పెట్టనికోటగా ఉంటున్నది.

శాస్త్రి, టిటోల మధ్య చర్చకు రావున్న అంశాలలో వియత్నాం [illegible]

సహకారరంగంలో నూలుమిల్లులు

నెల్లూరు, రాజమండ్రిలలో నెలకొల్పేందుకు లైసెన్సులు మంజూరు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 26: సహకారరంగంలో నెల్లూరులో ఒకటి, రాజమండ్రిలో ఒకటి నూలు మిల్లులను నెలకొల్పడానికి భారత ప్రభుత్వం లైసెన్సును మంజూరు చేసినట్లు తెలియ వచ్చింది.

ఈ రెండు మిల్లులతో ఏపీ మ్యూడవ ప్రణాళికా కాలంలో మొత్తం ఆరు నూలు మిల్లులను సహకార రంగంలో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది.

మిల్లులకు లైసెన్సులను పొందడం కోసం, బ్రిటన్ నుంచి యంత్రాలను దిగుమతి చేసుకోడానికి సంబంధించిన పనిని త్వరితం చేయడం కోసం చేనేత వ్యవహారాల డైరెక్టర్ శ్రీ వి. కె. దర్ ఇటీవల ఢిల్లీ వెళ్ళారు.

కరీంనగర్, విజయవాడ, శ్రీకాకుళం జిల్లాలోని నరసన్నపేట, చిత్తూరు జిల్లాలోని పుత్తూరులోను నెలకొల్ప దలచిన మరి నాలుగు మిల్లుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికా సంఘంతో సంప్రతిస్తున్నట్లు తెలియ వచ్చింది.

ఈ నాలుగు మిల్లులకు కావలసిన యంత్రాలు దేశంలో ఉత్పత్తి జరగనందువల్ల, వాటిని జపాన్ నుంచి దిగుమతి చేసుకోడానికి సంకల్పించినట్లు కూడా తెలుస్తున్నది.

ప్రతి నూలుమిల్లు స్థాపనకు 50 నుంచి 60 లక్షల రూపాయలు పెట్టుబడి కావలసి ఉంటుంది. ప్రతిమిల్లుకు 12 వేల కదుళ్లు ఉంటాయి.

హైదరాబాద్‌లో ఉన్ని నేతమిల్లు

హైదరాబాద్‌లో 25లక్షలరూపాయల పెట్టుబడితో ఉన్ని నేతమిల్లును నెలకొల్పే ప్రతిపాదన ఒకటి చేనేత పరిశ్రమ డైరెక్టర్ శ్రీ వి. కె. దర్ పరిశీలనలో ఉన్నట్లు తెలియ వచ్చింది.

హైదరాబాద్ ఉన్ని పారిశ్రామిక కేంద్ర సహకార సంఘం ఆధ్వర్యాన 500 కదుళ్ళతో ఈ మిల్లును ఏర్పాటు చేయడానికి సంకల్పించారు. మహబూబ్‌నగర్, కర్నూలు, అనంతపురం జిల్లాలలో ఉత్పత్తి అవుతున్న ఉన్నిని వినియోగించుకొనే ఉద్దేశంతో ఈ ప్రతిపాదన రూపొందించ బడింది.

మిల్లుకు కావలసిన యంత్రాలను, ఇటీవల భారత ప్రభుత్వం జపాన్ ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందం క్రింద జపాన్ నుంచి దిగుమతి చేసుకొనడానికి నిశ్చయించినట్లు కూడా తెలియ వచ్చింది.

దేశంలో ఉత్పత్తి అవుతున్న ఉన్నిని చేసే పరిశ్రమ ప్రస్తుతం పానిపట్టులో కేంద్రీకృతమై ఉంది. ఆంధ్రప్రదేశ్ నుంచి ఎగుమతి అయ్యే ఉన్నిలో సూటికి 70 ఎంతులను ఇతర ప్రాంతాలనుంచి వచ్చే ఉన్నిలో కలుపుతున్నారు.

రాష్ట్రం నుంచి ఆ 70 శాతం ఉన్నిని పానిపట్టుకు ఎగుమతి చేయడానికి బదులు రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే ఉన్ని విని యోగించుకొనడానికి ఒక మిల్లును నెలకొల్పడం మంచిదని భావించడం జరిగింది. మనకు కావలసిన మిగతా 30 శాతం మేలురకం ఉన్నిని బికనీర్ మొదలైన ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకొనదగునని భావించారు.

ఆయూబ్ తల్లి మృతి

కరాచీ, జులై 26 : పాకిస్తాన్ అధ్యక్షులు ఆయూబ్‌ఖాన్ వృద్ధమాత రావల్పిండి సమీపంలో వున్న ఒక గ్రామంలో నిన్న మరణించింది.

సందాకు కేరళలో నల్లజెండాల ప్రదర్శన

త్రివేంద్రం, జూలై 26: కేరళ పరిపాలనా వ్యవహారాల పార్లమెంటరీ సలహా సంఘం సమావేశానికి అధ్యక్షత వహించే నిమిత్తం కేంద్ర దేశీయాంగ మంత్రి శ్రీ నందా నేడిక్కడికి ప్రత్యేక విమానంలో వచ్చిన సందర్భంగా అతివాద కమ్యూనిస్టులు నల్లజెండాల ప్రదర్శనం జరిపారు.

విమానాశ్రయానికి కొన్ని వుల్లంగుల దూరంలో వల్లకడవును శ్రీ నందా వయనిస్తున్న కారు సమీపించే సరికి సుమారు 20 మంది అతివాద కమ్యూనిస్టులు నల్లజెండాలను ప్రదర్శిస్తూ "ప్రధానిస్టు నందా తిరిగిపో, అమెరికన్ ఏజెంట్ నందా తిరిగిపో, ప్రజాస్వామికం పాంతకుడవైన నందా రాజీనామా చేయాలి, ఓటెన్యాలను విడుదల చేయాలి" అని వారు నినాదాలు చేశారు.

నగరంలో వ్యాపార కేంద్రమైన పెంగడి వద్ద సుమారు రెండు వందల అతివాద కమ్యూనిస్టులు కూడా విధమైన నినాదాలతో నల్ల జెండాల ప్రదర్శన జరిపారు. రోడ్డు పడి మధ్యన నల్ల జెండా సదనానే రెండు నల్లజెండాలు కూడా ఎగురవేసి ఉన్నవి.

నల్లకడువువద్ద స్థానిక కాంగ్రెస్‌వాదులు శ్రీ నందాకు స్వాగతం చెప్పి పూలమాలలు వేశారు. ఆ సందర్భంలో అక్కడ కాంగ్రెస్ పతాకాలతో అలంకరించిన రెండు ఆర్చీలను నిర్మించారు.

విమానాశ్రయంవద్ద రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎ. పి. జైన్, దేశీయాంగ శాఖ సహాయమంత్రి శ్రీ జె. మఖ్ లాల్‌పాధి, గవర్నర్ సంబంధారులైన శ్రీ యస్.ఇ. ఎస్. రావువారి ప్రసాద్, కేరళ శాసనసభ మాజీ సభాపతి శ్రీ శ్రీ ఆర్. అలెగ్జాండర్ పరంధితారు, స్థానిక కాంగ్రెస్ నాయకులు శ్రీ నందాకు స్వాగతం చెప్పారు.

కేంద్ర అహారశాఖ మంత్రి శ్రీ సి. పి. సుబ్రహ్మణ్యం ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. సి. అబ్రహాం కూడా శ్రీ నందా వెంట అదే విమానంలో ఇక్కడకు వచ్చారు.

గవర్నర్‌వెంటకారులో శ్రీ నందా రాజభవన్‌కు వెళ్ళారు.

ఇక్కడ ప్రదర్శనలు చేసిన తర్వాత, 200 మంది అతివాద కమ్యూనిస్టులు వూరేగింపుగా బయలుదేరి నినాదాలు చేసుకుంటూ రాజభవన్‌కు వెళ్ళారు. సచివాలయంముందు కొంతసేపు నిలబడి నినాదాలు చేశారు.

రాజభవన్‌కువెళ్లే మూడుమైళ్లదూరం ఈ వూరేగింపు సాగేట్పటికి, వీరిసంఖ్య 350కి పెరిగింది. రాజభవన్‌వద్ద రోడ్డుకు ఇరువైపుల నిలబడి, పదినిముషాలేసేపు నల్ల జెండాలువూపి, చివరకు ఎక్కడివారు అక్కడ వెళ్లిపోయారు. తిరువేంద్రం తాలూకా, జిల్లాపార్టీవారు ఈ వూరేగింపుకు నాయకత్వంవహించారు. వీరివెంట పోలీసులు తగిన బందోబస్తుతో వుంటూవచ్చారు.

రష్యాచే కొత్త రకపు రాకెట్ల పరీక్ష

మాస్కో, జులై 26· జూలై 28 నుండి లక్ష్యాలకు 15 లోగా అంతర్జాతీయ పరిశోధనల నుపయోగించే 6 రకాల కొత్తరకపు రాకెట్లను తాము పరీక్ష చేయగలమని సోవియట్ రష్యా ప్రకటించింది. అందుచేత పసిఫిక్‌లో 40 మైళ్ళ ప్రాంతంలో ఎటువంటి నౌకలు గాని, తదితర వోడలు గాని రావందని సోవియట్ యూనియన్ హెచ్చరించినట్లు టాస్ వార్తా సంస్థ ప్రకటించింది.

రైలు ప్రమాదాల నివారణకు లెవెల్ క్రాసింగ్ లవద్ద కొత్త పద్ధతుల అమలు

సికింద్రాబాద్ గోష్ఠిలో శ్రీ ఖోస్లా వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

సికింద్రాబాద్, జులై 26 : ప్రజలు భద్రతా ప్రాముఖ్యాన్ని గుర్తించేటట్లు రైల్వే భద్రతా విభాగం అధికారులు శ్రద్ధగా కృషి చేయాలని రైల్వేబోర్డు (భద్రతా విభాగం) డైరెక్టర్ శ్రీ జి.ఎస్. ఖోస్లా నేడిక్కడ విజ్ఞప్తిచేశారు.

భద్రతా చర్యల ప్రాముఖ్యాన్ని గురించి ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయడం ద్వారా రైలుప్రమాదాలను, ముఖ్యంగా లెవెల్ క్రాసింగ్‌లవద్ద ప్రమాదాలను తగ్గించడానికి తోడ్పడాలని ఆయన అధికారులకు చెప్పారు.

కాపలా ఉన్న, కాపలాలేని లెవెల్ క్రాసింగ్‌వద్ద కొత్తరకం భద్రతా చర్యలను ప్రయోగాత్మకంగా అమలుజరుపవలసిన అవసరం ఎంతో ఉన్నదని ఆయన అన్నారు.

ఇందుకు నాందిగా లెవెల్‌క్రాసింగ్ గేట్ల వద్ద "సిగ్నల్ ఇంటర్‌లాకింగ్" పద్ధతిని ప్రవేశపెట్టడానికి భద్రతాశాఖ నిశ్చయించినదని, ఈ పద్ధతిక్రింద గేట్లు మూయబడేసరికి సిగ్నల్సు ఇవ్వడానికి వీలు ఉండదని [illegible] క్రాసింగ్‌లకు, పరిమితంగా, హెచ్చరిక గంటలను ఏర్పాటుచేయటం జరిగిందని ఆయన చెప్పారు.

మూడురోజులపాటు జరగనున్న భారతీయ రైల్వే భద్రతా గోష్ఠికి ఇక్కడ రైల్వే రిక్రియేషన్ గ్రౌండ్సులో శ్రీ ఖోస్లా ప్రారంభోత్సవంచేస్తూ, భద్రతా విభాగం చర్యల ఫలితంగా ప్రమాదాల సంఖ్య క్రమేపీ తగ్గినదని అన్నారు.

1962—63 సంవత్సరంలో లెవెల్ క్రాసింగ్‌లవద్ద 168 ప్రమాదాలు సంభవించగా, 1964—65లో 146 ప్రమాదాలు మాత్రమే జరిగాయని, 1963—64లో మొత్తం 1818 ప్రమాదాలు జరుగగా 1964—65లో 1350 మాత్రమే సంభవించాయని ఆయన వివరించారు.

రైలు ప్రమాదాలవల్ల ప్రతి ఏడాది కోటి రూపాయల నష్టం వాటిల్లుతున్నదని ఆయన అన్నారు.

కేంద్ర రైల్వే రవాణా విభాగం సూపరింటెండెంట్ శ్రీ పింటో నేడు వందన సమర్పణ చేశారు.

నేషనల్ ట్రాన్సిస్టర్
రూ. 68 లకు మాత్రమే.

అన్ని ట్రాన్సిస్టర్లు జపాన్‌లో తయారైనవి. పెద్ద రేడియోవలె ధ్వనించును. శక్తివంతమైన రిసెప్షన్. మీరు వడుస్తూ సంగీతము వినేందుకు వీలుగా హ్యాండ్ స్ట్రాప్‌లో సంధబడును. 2 డయోడ్లు వూచి. 2 ట్రాన్సిస్టర్లతో పనిచేయును. వినుటకు పూర్తి స్థితిలో సంధబడును. వి. పి. చార్జీలు రు. 4– అదనం. మీఆర్డరు: నేడే పంపండి.
VERMA & CO.,(A P.) PostBox No.1222, Delhi-6

P. R. R & P. V. M
ప్రభుత్వ కళాశాల, విడవలూరు
ఈ క్రింది విషయములలో బోధన జరుగును.
P.U.C: 1. లెక్కలు, ఫిజికల్ సైన్సు.
2. ఫిజికల్ సైన్సు, నేచురల్ సైన్సు.
3. వరల్డ్ హిస్టరీ, ఎకనమిక్సు.
4. వరల్డ్ హిస్టరీ, అర్థశాస్త్రము తెలుగు.
దరఖాస్తులు చేరుటకు గడువు 10-8 65
ఇతర విషయములకు ప్రిన్సిపల్‌గారిని సంప్రదించవలెను.
ప్రిన్సిపాల్,

మద్రాసు హ్యాండ్ కాజీ కోర్టు
దావా నెం. 788 / 1965
వాది: ఎస్. రాయప్ప సోల్ ప్రొప్రయిటర్ ఆర్. టి. పిక్చర్స్.
ప్రతివాది: ఏ. రామచంద్రయ్య, ఆపరేటర్, మహీపోల్‌టాకీస్, తిరుపతి (ఎ. పి.)
రు. 150 బాకీని భర్చులతో వసూలు చేసి కొనుటకు దాఖలైన పైదావా, 19-8-65 తేదీన 4-వజడ్డి కోర్టులో విచారించబడును.
ఎస్. సి. రంగస్వామి,
వాదితరపు అడ్వకేటు, మద్రాసు

ఇవి చదివేరా?
విద్యాదర్శిని:- మీ పిల్లల బాగుకి పనికొచ్చే కొన్ని వందల ఉపయోగ విద్యా వివరాలు రూ.5-00
చేతిపనులు- ధనసంపాదనకు మరికొన్నే అనేక వందల మంచి సరుకులు చేసే సులభ మార్గాలు రూ.3-50
మంత్రశక్తి- మీకోర్కెలు సిద్ధింపజేసే అనేక మంత్రాలు వాటి గాఢ రహస్యాలు, సాధన మార్గాలు. రూ.3-50
జీవిత రహస్యాలు: మీ భావాంతర్ముఖ సుఖానికి వెంటనే తెలుసుకోదగ్గ అనేక కామ సూత్రాలు రూ.3-50
యువతీ-స్త్రీలను గురించి తెలుసుకోదగ్గ అనేక మంచి కుతూహల విషయాలు. రూ. 3-50.
సంతానము.- అవసరం లేనపుడు గర్భం రాకుండా తీసుకునే సులభ మార్గాలు. రూ. 3-50
పోస్టుఖర్చులు ఉచితం, దేశనేత ప్రచురణలు, ఏలూరు.
అందరికు వ్రాస్తే వి.పి.పోస్టుఖర్చూ పంపబడును.

విద్యా విషయము
పర్కాన్ పాలిటెక్నిక్, మచిలీపట్నం—2.
ఎల్. సి. ఇ., ఎల్. ఎం. ఇ., ఎల్. ఇ. ఇ. గవర్నమెంట్ డిప్లొమాలు. ఆం. ప్ర. గవర్నమెంట్ సివిల్, మెకానికల్ ఇంజనీరింగు పరీక్షలు పాస్ అయినవారు ఎల్. సి. ఇ., ఎల్. ఎం. ఇ. లలో సమానముగా డ్రాఫ్ట్‌మన్, సర్వేయర్, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్, టెక్నికల్ అసిస్టెంట్, వర్క్స్ ఇన్‌స్పెక్టర్ మొదలైన ఉద్యోగములు వెలకు రు. 125 జీతములపై సంపాదించగలరు. ఎల్. సి. ఇ., ఎల్. ఎం. ఇ. పరీక్షలకు ప్రైవేటుగా వెళ్ళవచ్చును. కోర్సు 2 సం. కనిష్టార్హత ఎస్. ఎస్. ఎల్. సి. పాస్ (కంపార్ట్ లేక జనరల్ మాథ్స్) లేక 7వ ఫారం పాయిన్లు. వది సం. లుగా వందలకొలది ఓవర్సియర్లను తయారుచేయుచున్న సుప్రసిద్ధ సంస్థలో చేరి మీ ఉద్యోగ సమస్య నపలం చేసుకోండి. ప్రాస్పెక్టస్, అప్లికేషన్ ఫారం రూపాయి.
వి. ఎస్. జ్ఞానప్రకాశం, ఎం.ఇ., ఎ. ఎం.టి. ఇ.
ప్రిన్సిపాల్, [రి. నూ. ఇంజనీరు]

రామచంద్రపురం డిస్ట్రిక్టు
మునసబుకోర్టు
O. S. 97/1964 I. A. 34/1965
వాది—పిటిషనరు: వేగుళ్ల సూర్యారావు.
ప్రతివాది—రెస్పాండెంటు: ఆళవు వీరభద్రరావు. పై వెంబరు దావాలో ది 11—6—1964 తేదిని ప్రతివాదిపై వాదిపొందినతనపా ప్రిలిమినరి డిక్రీనిబట్టి వాది ఫయినలు డిక్రీ Pass చేయుంచవలిగినదిగా కోరుతూ పిటీషను దాఖలుచేసి యున్నాడు. సదరు పిటీషను పై ప్రతివాదికి ఎన్నివోటీసులు చేయుంచినను అవులు జరుగలేదు. సదరుపిటీషనుది 5—8—1965 తేదీకి వాయిదా వేయబడియున్నది. కాబట్టి ప్రతివాదికి ఏమైనా ఆక్షేపణ వున్నయెడల సదరు తేదిని 11 గంటలకు హాజరు అయి సదరు కోర్టువారితో మనవి చేసుకొనవలెను. లేనిచో Expartee ని అర్డర్సు Pass కాబడునని యిందుమూలముగా ప్రతివాదికి తెలియజేయడమైనది.
గాడేపల్లి సత్యనారాయణగారు,
రామచంద్రపురం } బి. ఏ. బి. యల్.
14—7—1965 } వాది తరపు ప్లీడరు.

ప్రభుత్వంలో శాసన సభకు ప్రత్యేకశాఖ

—గవర్నరు ప్రసంగం

(1 వ పేజీ తరువాయి)

మైన అంశాలన్నిటినీ పరిశీలించి, ఆ స్థలాలన్నిటిలోకి అన్నివిధాలా విశాఖపట్టణమే తగినదనే నిర్ణయానికి వచ్చారు. విశాఖపట్టణమే ఉక్కుకర్మాగారానికి తగినస్థలమని సుస్పష్టంగా వారు ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. విశాఖపట్టణమే తగినదని వారు నిర్ణయించటానికిగల కారణాలు అత్యంత సహేతుకమైనవి. అవి పత్రికలలో కూడా ప్రకటితమైనవి. ఈ నిపుణుల సంఘం చేసిన సుస్పష్టమైన సిఫార్సును ఆమోదించడంలో కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం సంకోచించబోదని నేను పూర్తిగా ఆశిస్తున్నాను."

కొత్త రైల్వే మండలం

సికిందరాబాద్‌లో కేంద్ర కార్యస్థానంలో మధ్య—దక్షిణ మండలమనే కొత్త రైల్వే మండలం ఏర్పాటుకు కేంద్రప్రభుత్వం అంగీకరించిన విషయం గౌరవనీయ సభ్యులకు తెలిసినదే.

కొందిరోజులక్రితమే కేంద్ర రైల్వేలశాఖ మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ కొత్త రైల్వే మండలం కార్యాలయ భవనాలకు శంకుస్థాపనోత్సవం జరిపారని చెప్పడానికి సంతసిస్తున్నాను. నూతన రైల్వేమండలం ఏర్పడి, త్వరలో పని ప్రారంభించడానికై రాష్ట్ర ప్రభుత్వం పూర్తిసహాయంతో యత్నాలు జరుగుతున్నవి.

ఆంధ్రప్రదేశ్‌కు సరిపడినంతగా రైల్వేల సదుపాయం లేదనే విషయంద్రష్టవ్యం, కొత్త రైలుమార్గాల నిర్మాణానికి ఇప్పుడున్నవాటిలో కొన్ని విద్యుదీకరణకుగాను కేంద్రప్రభుత్వానికి పెక్కుప్రతిపాదనలను సమర్పించడం జరిగింది. ఇటీవల కొన్నిరోజులక్రితం శ్రీ యస్. కె. పాటిల్ హైదరాబాద్ వచ్చినప్పుడు ఆ అవకాశాన్ని వినియోగించుకొని, ఒంగోలు నుంచి హైదరాబాద్‌కు బ్రాడ్‌గేజిమార్గాన్ని నాగార్జునసాగర్‌మీదుగా నిర్మించడం, తదుపరి దానిని సిర్పూర్ కాగజ్‌నగర్‌వరకు పొడిగించడం, కొత్తగూడెం నుంచి కొవ్వూరుకు బ్రాడ్‌గేజిమార్గం నిర్మించి, ఆ ప్రాంతంలో వనరులను పూర్తిగా అభివృద్ధిచేయడంవంటి ప్రధానమైన పథకాల అవశ్యకతను రాష్ట్ర ముఖ్యమంత్రి ఆయనకు వివరించారు. ఈ కొత్తమార్గాల సర్వేను రైల్వే అధికారులు త్వరలో చేపట్టగలరని నేను ప్రగాఢంగా ఆశిస్తున్నాను. నాలుగవ ప్రణాళికకు తుదిరూపం కల్పించే సందర్భంలో కూడా ఈ ప్రతిపాదనలపై రాష్ట్రప్రభుత్వం గట్టిగా ఒత్తిడి చేస్తుంది. ఈ సందర్భంలోనే మద్రాసు—హైదరాబాద్, ఢిల్లీ—హైదరాబాద్ మధ్య నేరుగా వయనించే రైలుమార్గము ప్రవేశపెట్టవలసిన ఆవశ్యకతను కూడా కేంద్రమంత్రికి రాష్ట్ర ముఖ్యమంత్రి వివరించారు. గౌరవనీయ సభ్యుల ఆసక్తి యిలాగే కొనసాగటం వల్ల మన యత్నాలు ఫలప్రదం కాగలవని నా నమ్మకం.

గోదావరిపై రైలు-రోడ్డు బ్రిడ్జి

రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి దోహదం చేయడంలో గోదావరినదిపై రాజమండ్రివద్ద రైలు—రోడ్డు వంతెన ప్రాధాన్యం గురించి నే నిక్కడ వివరీకరించవలసిన అవసరంలేదు. 1962 నుంచి జరిగిన నిర్విరామకృషి ఫలితంగా, 2 కోట్ల 15 లక్షల రూపాయల ఖర్చుతోకూడిన ఈ బ్రిడ్జి నిర్మాణానికి, అందులో కోటి రూపాయలు గ్రాంటుగా ఇవ్వడానికి కేంద్రప్రభుత్వం అంగీకరించింది. ఈ బ్రిడ్జివల్ల రాష్ట్రానికి, పరిసరాలకు కలిగే ఆపారమైన ప్రయోజనాలదృష్ట్యా, దీని ఖర్చులో మిగిలినభాగాన్ని భరించడానికి రాష్ట్రప్రభుత్వం అంగీకరించింది. ఈ బ్రిడ్జి ఫలితంగా ఉత్తరప్రాంతంలో గల కరకట్టాలోని ప్రధాన పారిశ్రామిక కేంద్రాలకు, దక్షిణప్రాంతంలోని మద్రాసు మధ్య సంబంధాలలో ప్రధానమైన మార్గం ఏర్పడి, రవాణా పద్ధతిలో మహత్తరమైనమార్పు కలుగుతుంది.

గోదావరినదిపై భద్రాచలాన్ని, బూర్గంపాడును కలిపే బ్రిడ్జికై చిరకాలంగాఉన్న వాంఛితం ఈడేరినది. మన ప్రేమపాత్రుడైన రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఈనెలలో దానికి ప్రారంభోత్సవం జరిపారు. విషాదకర సంఘటనల అనంతరం ఏర్పడినట్లు పర్యవసించ తగిన ఈ వంతెన, చిరకాలంగా గోదావరి నది వల్ల వేరుగా వుండిపోయిన వారిని తిరిగి సన్నిహితం చేయగలదు. ఆ ప్రాంతంలో అపారంగా ఉన్న పరిజ సంపదను సంపూర్ణంగా వినియోగించుకొనడానికి కూడా అది మార్గాన్ని సుగమం చేయగలదు.

ప్రణాళికాబద్ధ పురోగతి

అందుబాటులోని సాధనసంపత్తికి అనుగుణంగా ప్రాధాన్యాల నిర్ణయం ప్రతి పదికనాకల విధానంగా ప్రణాళికాపద్ధతి స్థిరపడినది. ఆయేటి కాయేడు లభిస్తున్న అనుభవపరంపరతో గతంలోకన్నా మేలైన నరీతిలో ప్రణాళికల అమలు, ఖర్చులో సర్దుబాట్లూ సాధ్యపడుతున్నవి. ప్రణాళికలరూపంలో ఖర్చు త్వరితంగా పెంపొందుతున్నదనీ, 1961—62 లో 49 కోట్ల 69 లక్షల నుంచి వర్తమాన సంవత్సరంలో 100 కోట్ల 33 లక్షలకు పెరిగిందనే విషయం గౌరవనీయ సభ్యులకు హర్షదాయకం కాగలదు. ఈ ప్రణాళిక పూర్తిగా అమలు జరిగేసరికి మొత్తంఖర్చు 350 కోట్ల రూపాయల మేరకు ఉండగలదు. తొలుత నిర్ణయించిన ఖర్చు 305 కోట్ల రూపాయలు. ఆహారోత్పత్తి విషయంలో గమనార్హమైన ఫలితాలను సాధించడం జరిగింది. ప్రణాళికారంభంలో 63 లక్షల 19 వేల టన్నులు మాత్రమేఉన్న ఆహారధాన్యాల ఉత్పత్తి, ప్రణాళికాంతానికి 85 లక్షల టన్నులకు పెరుగనున్నది.

విద్యుచ్ఛక్తి ఉత్పాదన

ప్రణాళికారంభంలో 213 మెగావాట్లు మాత్రమేఉన్న విద్యుచ్ఛక్తి ఉత్పాదన ప్రణాళికాంతానికి 411 మెగావాట్లకు పెంపొందనున్నది. ప్రాథమిక పాటశాలల్లో ప్రణాళికాంతానికి అదనంగా 7 లక్షల 25 వేలమంది బాలలను చేర్చుకోవడం జరుగుతుంది. సాంకేతికవిద్యారంగంలోని ఇంజనీరింగ్ కళాశాలల్లో సీట్ల సంఖ్యను 810 కి, డిప్లమా తరగతులలో సీట్లసంఖ్యను 1030 కి పెంచడం జరుగుతుంది. ఆసుపత్రులలో పడకల సంఖ్య ద్వితీయ ప్రణాళికాంతంలో 18,600 కాగా, వర్తమాన సంవత్సరాంతానికి దానిని 20,700కు పెంచడం జరుగుతున్నది.

నాలుగవ ప్రణాళిక

నాలుగవ ప్రణాళికను ప్రస్తావిస్తూ గవర్నర్ యిలా అన్నారు :— రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి ప్రాతిపదికను నిర్మిస్తూ, వ్యవసాయోత్పత్తి పెంపుదలక్రమేణి కొనసాగించడమనేదే నాలుగవ ప్రణాళికలో మనలిక విధానంగా ఉంటుంది. అధిక మొత్తాలు కేటాయింపుద్వారా రాష్ట్ర పారిశ్రామిక వృద్ధికి బలవత్తరమైన ప్రాతిపదికను నిర్మించే నిమిత్తం విద్యుచ్ఛక్తి, పరిశ్రమల రంగాలకు ప్రాధాన్యతను స్వల్పంగా పెంచించడం జరిగింది. అయితే ఆహారోత్పత్తికి ప్రాధాన్యం తగ్గించినట్లు భావించరాదు. లోగడ ప్రణాళికలో ప్రారంభించిన పెక్కుప్రాజెక్టులు త్వరలోనే వాడుకలోకివచ్చి, ఫలితాలను ఇస్తున్నవి. తత్ఫలితంగా ఆహారోత్పత్తి పెరగనున్నది. రవాణా, సాంఘికసేవారంగాలలోను, సాంకేతిక, సాధారణవిద్య, విద్యుదుత్పాదన రంగాలలో నిర్వహించిన లోటులను భర్తీచేయాలని కూడా నాలుగవ ప్రణాళిక ఉద్దేశిస్తున్నది.

ముఖ్యమంత్రి కృషి

కేంద్రం నెలకొల్పిన భారీపరిశ్రమలు, లఘుపరిశ్రమలవ్యాప్తి విషయంలో సాధించిన అభివృద్ధిరీత్యా స్పష్టంగా కనిపించే వ్యత్యాసాల నివారణావశ్యకతను ప్రణాళికాసంఘానికి సవరచెప్పడానికి ముఖ్యమంత్రి ప్రతిపందర్భంలోను యత్నించారు. దేశంలో ఇతరప్రాంతాలతో పోలిస్తే, ఈ రాష్ట్రంలో తలసరి సగటు ఆదాయం ఎంతో తక్కువగాఉన్న విషయం కూడా ముఖ్యమంత్రి స్పష్టంగా పేర్కొని, రాష్ట్రసత్వం పారిశ్రామికాభివృద్ధికి పటిష్టమైన చర్యలను గైకొనేదుద్వారా, రాష్ట్రాల మధ్యగల వ్యత్యాసాలను తొలగించవలసిందిగా ప్రణాళికాసంఘాన్ని, ఆయన కోరారు. ఆయన విజ్ఞప్తిని తగు రీతిలో కేంద్రం పాటించగలదని ఆశిస్తున్నాను.

వేతనసంఘం ఏర్పాటు

వేతనసంఘ నియామకాన్ని, ప్రభుత్వోద్యోగులకు కరువుభత్యం పెచ్చింపు విషయం ప్రస్తావిస్తూ ఆయన యిలా అన్నారు :— వారికి ఇంకా ఎక్కువగా సహాయం చేయాలని ఎంతగా ప్రభుత్వం కాంక్షించినా, ప్రణాళిక వ్యయానికి అందుబాటులోఉన్న నిధులు పరిమితం కావడంవల్లా, వాటిని ఇకపమాత్రం మరలించినా, ప్రణాళికా పథకాలు కుంటుపడతాయిగనుక, అంతకుమించి ఎక్కువగా తోడ్పడలేకపోయింది. పొరుగు రాష్ట్రాలలో కొన్నిటివలెనే, మన రాష్ట్రంలో కూడా ప్రావిడెంట్‌ఫండ్‌కు ఉద్యోగులు చెల్లించవలసిన చందాను పెచ్చించడంద్వారా వారి ఆదాయంలో కొంతశాతం పొదుపు అయ్యేలా చేయాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది.

భారీఇరిగేషన్ ప్రాజెక్టులు

"నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం మరుమరుగా సాగుతున్నది. డామునపనీలో దాదాపు 80శాతంకాల్వలత్రవ్వకంవిషయంలో45శాతం మేరకు పని పూర్తయినది. దీనికి 87 కోట్ల 60 లక్షలు ఖర్చు అయినది. వచ్చే జూన్ నాటికి 5 లక్షల 79 వేల ఎకరాల భూమికి నీటిని సరఫరా చేయాలనే ఉద్దేశ్యంతో ప్రాజెక్టు నిర్మాణాన్ని మరింత వేగంగా సాగిస్తున్నారు. దానితోపాటే ఆయకట్టు అభివృద్ధిని కూడా మరుమరుగా కొనసాగిస్తున్నారు. రాష్ట్ర వ్యవసాయ, ఆర్థికాభివృద్ధిలో 1966 జూన్ ప్రముఖఘట్టం కాగలదు. ఎండి మోడిపోయిన ప్రాంతానికి, కాటకాలబలోనైన ప్రజలకు జీవితంలోసంపన్నతాయుతమైనజీవనకావిష్కరణకు గౌరవనీయ సభ్యులు ఆశించవచ్చు.

తుంగభద్ర హైలెవెల్ కాలువ

తృతీయ ప్రణాళికాకాలంలో సుమారు లక్ష ఎకరాల భూమికి నీటిని సరఫరాచేయడానికి ఉద్దేశించబడిన తుంగభద్ర హైలెవెల్ కాలువ నిర్మాణం క్రమంగా పురోగమిస్తున్నది. గతసంవత్సరం కేంద్ర ప్రభుత్వం ఆ పథకానికి 125 లక్షల రూపాయలు కేటాయించింది. ఈ సంవత్సరం 198 లక్షల కేటాయింపుకై మనం ఒత్తిడి చేయడం జరుగుతున్నది. లక్ష ఎకరాలమేరకు నీటిపదుపాయం కల్పించేందుకై 1966 జూన్‌లోగా ఈ పథకాన్ని పూర్తిచేయాలని సర్వవిధాలా యత్నించడం జరుగుతున్నది.

ఆహారోత్పత్తిని పెంచవలసిన తక్షణావశ్యకతదృష్ట్యా లిఫ్ట్‌ఇరిగేషన్ పద్ధతులకు ఇతోధిక ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది. 109 పథకాలకై గ్రాంటును కోరడం జరిగింది. అందులో 79 పథకాలకుగాను 101 లక్షల గ్రాంటు లభించింది. తత్ఫలితంగా అదనంగా 40 వేల ఎకరాల భూమికి నీటిపారుదల సదుపాయం లభిస్తుంది. ఆ పథకాలను అమలు పరిచేందుకు సత్వరచర్యలు గైకొనడం జరిగింది.

విద్యుదుత్పాదన

ఈ పారిశ్రామికయుగంలో విద్యుచ్ఛక్తి అనేది అత్యంత ప్రధాన సాధనం. అయితే స్వయంసమృద్ధి విషయంలో మనం చాలా వెనుకబడి ఉన్నాము. ఈ లోటును భర్తీ చేయడానికై ప్రణాళికతో ప్రభుత్వం సర్వవిధాలా యత్నిస్తున్నది. ఈ ప్రణాళికారంభంలో 213 మెగావాట్లుగావున్న విద్యుదుత్పాదనా పాటవాన్ని 291.8 మెగావాట్లకు పెంచడం జరిగింది. తుంగభద్ర అనకట్టవద్ద రెండు యంత్రాలను, పాంపివద్ద రెండు యంత్రాలను, హైదరాబాద్‌లో రెండు టర్బైన్ సెట్లను, వెల్గూరు థర్మల్ కేంద్రాన్ని నెలకొల్పడంద్వారా ఈ అభివృద్ధిని సాధించడం జరిగింది. 36 వేల వ్యవధిలో 17 కోట్ల రూపాయల ఖర్చుతో 200 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేసే కేంద్రాన్ని నెలకొల్పడానికై రాష్ట్ర విద్యుచ్ఛక్తిబోర్డుతో డాక్టర్ ధర్మతేజ ఇటీవల ఒప్పందం కుదుర్చుకోవడంతో పరిస్థితి బాగా మెరుగుపడినదని చెప్పడానికి సంతసిస్తున్నాను. డాక్టర్ ధర్మతేజ ప్రతిపాదించిన షరతులు మనకు అత్యంత లాభదాయకమైనవనీ, రాష్ట్రంలో సమృద్ధిగా విద్యుచ్ఛక్తి ఉత్పాదన జరిగేందుకు తోడ్పడదానికై ఆయన ఔదార్యంతో అలా చేశారని మీరు అంగీకరిస్తారనే నా నమ్మకం. కొత్తగూడెంవద్ద, ఎగువసీలేరువద్ద ఈ ప్రణాళికాంతంలోగా 60 మెగావాట్ల ఉత్పాదనా పాటవంకల మరో రెండు యంత్రాలను నెలకొల్పడానికి యత్నించడం జరుగుతున్నది. ఈ పథకాలన్నిటిని పూర్తిచేయడంతో, ఇతోధికంగా పారిశ్రామికసంస్థలు నెలకొనడం, ఆర్థికాభివృద్ధి ఉధృతం కావడం జరగగలదనీ మనం ఆశించవచ్చు. ఏ సంక్షోభరాజ్యానికైనా ప్రాతిపదిక ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడం. అట్టి సౌకర్యాలను మన సమాజంలోని బడుగువర్గాలకు లభింపచేయడానికి ప్రభుత్వం దీక్షబూనింది. ఈ లక్ష్యంతోనే హరిజనవాడలకు విద్యుచ్ఛక్తి సౌకర్యాన్ని, వ్యవసాయదారులకు విద్యుచ్ఛక్తి సరఫరాను కల్పించడానికి 40 లక్షల రూపాయలను ఖర్చుచేయాలని ప్రభుత్వం సంకల్పించింది. విద్యుచ్ఛక్తి సదుపాయంకల గ్రామాలలో హరిజనవాడలకుసైతం వీధి దీపాల సదుపాయాలని విస్తరించవలసిరావని పంచాయతీలకు ప్రభుత్వం ఆదేశించింది.

గ్రామాలకు మంచినీటి సరఫరా

'గ్రామ సీమలలో మంచినీటి సరఫరా సదుపాయాలు కల్పించేందుకు మూడవ ప్రణాళిక మెట్టె నాలుగు సంవత్సరాలలో ప్రభుత్వం దాదాపు రు 375.5 లక్షలు ఖర్చు చేసింది. ఇందునిమిత్తం ఈ సంవత్సరం రు 235.3 లక్షలు ప్రత్యేకించటం జరిగింది. గ్రామసీమలకు ఎలాగైనా సరే మంచి నీరు లభింపజెయ్యాలన్న భావంతో ప్రజల విశాల విషయంలో ప్రభుత్వం పట్టు బట్టడం మానుకున్నది. విశాలప్రజానూలు, ప్రత్యేకించి నిమ్నజాతుల వారు, తెగలవారు ఇత్యాది వర్గాలు నివసిస్తున్న ప్రాంతాలలో ఇబ్బంది కలిగిస్తూండడమే ఇందుకు కారణం. పంచాయతీలు చేపట్టే మంచినీటి పథకాలకు అయ్యే ఖర్చుని యావత్తు విశాలాలు, ఋణాలు ఇచ్చి తానేభరించాలని ప్రభుత్వం ఇప్పుడు నిశ్చయించింది. ఇందుకు ప్రత్యేక ఇంజనీరింగ్ సిబ్బందిని కూడా నియమించటం జరిగింది.

విశ్వవిద్యాలయాల చట్టాల సవరణ

"విద్యకు సంబంధించి నంతవరకు రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాయాల చట్టాలను సవరించాలని తలపెట్టి ప్రభుత్వం ఒక ముఖ్యమైన చర్య తీసుకుంటోంది. ఇందునిమిత్తం మూడుముసాయిదా సవరణ బిల్లులను ఈ సమావేశంలో గౌరవ సభ్యుల ముందు ఉంచటం జరుగుతోంది. విశ్వవిద్యాలయాలలో ముఖ్యమైన అధికార సంస్థలుగా పేర్కొనదగు సెనేట్, సిండికేట్, అకడమిక్ కవున్సిల్ వంటి వాటి ఏర్పాటుకు, ఉపాధ్యక్షులను నియమించే పద్ధతికి, వారి పదవీ కాలానికి తదితర విషయాలకు ఇవి సంబంధించి ఉన్నాయి. జిల్లా బ్లాకు స్థాయిలలో విద్యాశాఖను పునర్వ్యవస్థీకరించేందుకు ఒక పథకం తయారు అయింది. దీనినమసరించి కేవలం సెకండరీ పాఠశాలల తనిఖీనిమిత్తం ప్రత్యేక యంత్రాంగం ఉంటుంది. పరిపాలనా కార్యకలాపాల భారం ఎక్కువగాఉన్నందువల్ల జిల్లా విద్యాశాఖాధికారులు విద్యాసంస్థల తనిఖీ విషయంలో తగినంత శ్రద్ధ చూపలేక పోవున్నందువల్లనే ఈ పథకం అవశ్యకత ఏర్పడింది. ఇలాంటి పథకాన్ని ఈ నెలలో ప్రవేశపెట్టిన మొట్ట మొదటి రాష్ట్రం ఇదే. పాఠశాలలలో బోధన ప్రమాణాలను బాగుపరచడానికి ఇది ఉపయోగ పడుతుందని ఆశిస్తున్నాను.

ఆహార సమస్య

"ఆహార సమస్యకు సంబంధించినంతవరకూ ప్రజలకు ఆహారధాన్యాలు సంతృప్తికరంగా సంపిణీ అయ్యేలా చేయడానికి వివిధ చర్యలు తీసుకొనటం జరిగింది. దక్షిణ ఆహారమండలంలోని తరుగు రాష్ట్రాల కోసం 7 వేల లక్షల టన్నులు అవాంతర విల్వలకోసం 2 వేల లక్షల టన్నులు బియ్యం సేకరించడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. అప్పుడే సుమారు 5 లక్షల టన్నుల బియ్యం సేకరించి ఇతర రాష్ట్రాలకు సంపటం,అవాంతర విల్వల కోసం సుమారు 97 వేల టన్నులు సేకరించటం జరిగింది. ధాన్య వ్యాపారస్థుడి పది జిల్లాలలో బియ్యం సేకరణ ప్రారంభించింది. రాష్ట్రం వెలుపట ప్రాంతాలకు బియ్యం తదితర ఆహారధాన్యాలు దొంగతనంగా రవాణా కావడాన్ని నిరోధించేందుకు 65 తనిఖీకేంద్రాలను,14సంచార తనిఖీ బృందాలను ఏర్పాటుచేయటంజరిగింది.ఈకేంద్రాల సిబ్బంది కార్యకలాపాల పై అజ్మాయిషీ జరిపేందుకు ప్రత్యేక గూడచారి దళం సహాయంతో ప్రత్యేక పోలీసుదళం కృషి చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం చక్కెర నెలసరి కోటాను 8 వేల టన్నులనుంచి 10 వేల టన్నులకు పెంచింది.

రాష్ట్రంలో ఆహారోత్పత్తిని మెరుగుపరచడానికి జరుగుతున్న కృషిని గవర్నర్ సమీక్షించారు. ధాన్యం ఉత్పత్తిని పెంచడానికి ఉద్దేశించిన కొత్త పథకాలు విజయవంతంగా అమలుజరిగినవని ఆయన చెప్పారు. రెండవ పంటనారును డిసెంబరు రెండవవారంలోనే పోయడానికి, జనవరి ప్రథమార్థంలో నాట్లు వేయడానికి వీలున్నట్లు కనుగొనబడినదని ఆయన అన్నారు.

1963—64 సంవత్సరంలో 500 ఎకరాలలోను, గత ఏడాది 30,000 ఎకరాలలోను, కొత్త పద్ధతులద్వారా ప్రయోగాత్మకంగా సాగుచేయడంతో, ఎకరానికి అదనంగా మూడు, నాలుగుబస్తాలు పండించవచ్చునని తేలినదని ఆయన చెప్పారు.

గవర్నర్ తమ ప్రసంగంలో ఇంకా ఇలా తెలిపారు : "వ్యవసాయంలో జపాన్ పద్ధతులను బహుళప్రచారం చేయడంకోసం జపాన్ ప్రభుత్వ సహకారంతో ఈ ఏడాది మే నెలలో బాపట్లలో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. భూసార పరిరక్షణ కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేబట్టేందుకు రైతులను ప్రోత్సహించడంకోసం, ఆ కార్యక్రమాల అమలుకు అయ్యే ఖర్చులో నూటికి 25 వంతుల మేరకు సబ్సిడీరూపంలో మంజూరుచేయడానికి నిర్వహణ వ్యయం భారాన్ని రైతులకు తగ్గించడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

"పాతాళ సొగుకోసం సుమారు 37,400 బావుల త్రవ్వకానికి, ప్రభుత్వం ఋణాల రూపంలోగాని, గ్రాంటుల రూపంలోగాని రు. 458 లక్షలను రైతులకు పంపిణీ చేసింది. ఈ ఏడాది అదనంగా అందజేయనున్న 25 లక్షల రూపాయలవల్ల మరొక 2,500 బావుల త్రవ్వకం జంగగలదు. వీటిద్వారా మరికొంత భూమిసాగు అవుతుంది. ఆయిల్ ఇంజన్లు, ఎలక్ట్రిక్ మోటార్లు కొనుగోలు చేసుకొనడానికి గత ఏడాది రైతులకు 97 లక్షల రూపాయలను పంపిణీచేశారు. ఈ ఏడాది 6,334 ఎలక్ట్రిక్ మోటార్లు, 1,000 ఆయిల్ ఇంజన్ పంపుసెట్లు కొనుగోలుకు 125 లక్షల రూపాయలను మంజూరుచేయడం జరిగింది".

గీతపనివారల సహకార సంఘాలు

గీత పనివారల సహకార సంఘాలను గురించి ప్రస్తావిస్తూ గవర్నర్ ఇలా అన్నారు :

"అనేక రకాలయిన సౌకర్యాలను కల్పించడం ద్వారా ఆ సంఘాలపట్ల చక్కటి ఆదరణను చూపడం జరుగుతున్నది. తాటిచెట్ల విషయంలో గత ఏడాది రేట్లపై మూడు శాతం మాత్రమే పెంచి వారికి కౌలుకు ఇస్తున్నారు. గతంలో అయితే ($\frac{1}{4}$ శాతం ఎక్కువ ఉండేది. పదిలక్షల రూపాయలవరకు ఋణ సౌకర్యాలను కల్పిస్తున్నారు. డిపాజిట్లు చెల్లింపు పద్ధతిని క్రమబద్ధం చేశారు.

"గ్రామీణ ప్రాంతాలలో కల్లుతుకాణాలను కూడా గీత పనివారల సహకార సంఘాలకు కవులుకు ఇవ్వడానికి సంకల్పించబడింది. దీని వల్ల ప్రస్తుతపు అబ్కారీ సంవత్సరంలో కొత్తగా 400 దుకాణాలు సహకారరంగం అజమాయిషీలోనికి రాగలవు. రు. 20,000 పైగా అద్దెగల ఏడు దుకాణాల్ని ఏ సంఘానికి కేటాయించరాదన్న ప్రస్తుతపు నిబంధనను సడలిస్తున్నారు. ఈ చర్యవల్ల గీత పనివారల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందనడంలో ఎట్టి సందేహంలేదు."

పారిశ్రామికీకరణ

"రాష్ట్రంలో పారిశ్రామికీకరణను సాధించడానికి జరుగుతున్న కృషినికూడా గవర్నర్ సమీక్షించారు . 30 కోట్ల రూపాయల పెట్టుబడితో విశాఖపట్నంవద్ద తుత్తునాగం తుద్ది కర్మాగారాన్ని ఏర్పాటుచేయడానికి నిర్ణయమైనది. ప్రధానమంత్రి త్వరలోనే భారత్ భారీ విద్యుత్ పరికరాల కర్మాగారానికి ప్రారంభోత్సవం చేయనున్నారు. హిందూస్థాన్ యంత్రపరికరాల కర్మాగారంలో గణనీయంగా యంత్రాలను నెలకొల్పడం జరిగింది. ఈ సంవత్సరాంతానికి అందులో నూటికి 80 వంతులు ఉత్పత్తిచేయగల స్థితిలో ఉండగలదు."

వైద్య సౌకర్యాలు

"వైద్య సౌకర్యాలను కల్పించడంలో ప్రభుత్వం హెచ్చు శ్రద్ధను తీసుకుంటున్నది. రాష్ట్ర రాజధాని నగరంలో ప్రతాప్‌గిరిజీకోటి వద్ది 200 పడకలతో సమగ్రమైన అనుపత్రిని ప్రారంభించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. కొత్తగా 136 మాతాశిశుపోషణ ఆలయాలు ఏర్పాటుచేయబడ్డాయి. రాష్ట్రంలో ప్రస్తుతం 160 వైద్య కేంద్రాలు పనిచేస్తున్నాయి.

పురపాలక సంఘాల ఎన్నికలు

"1965 ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల చట్టంక్రింద మొత్తం 80 పురపాలక సంఘాలకు ఎన్నికలు జరపడానికి ప్రభుత్వం నిశ్చయించింది. తెలంగాణాప్రాంతంలోని 18 పురపాలక సంఘాలకు, ఆంధ్రప్రాంతంలోని 46 పురపాలక సంఘాలకు 1965 సెప్టెంబరు నెలాఖరులోగా ఎన్నికలు పూర్తి అవుతాయి. కొత్త పురపాలక సంఘాలు 1965 అక్టోబర్ అయిదవ తేదీనుంచి అధికారంలోకి వస్తాయి. మిగిలిన పురపాలక సంఘాల ఎన్నికలుకూడా ఈ సంవత్సరాంతంలోగా ముగుస్తాయి. కొత్త సమగ్ర చట్టం క్రింద పురపాలక సంఘాలకు ఎన్నికలు జరగడం ఇదే మొదటిసారి.

"మొత్తంమీద మనం సాధించినది సంతృప్తికరంగా ఉందని నేను చెప్పగలను. రాష్ట్ర పురోగతి గాడిలో పడినప్పటికి మన ల

ఆర్థికాభివృద్ధితో పాటు కార్మికశ్రేయస్సుకు శ్రద్ధ

—శ్రీ సంజీవయ్య ఉద్బోధ

మద్రాసు, జూలై 26 :

స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండి కార్మికవర్గం న్యాయాన్ని కోరుతున్నదని, మంచిన్న సాధనసంపత్తినిబట్టి కార్మికులకు ఆరోగ్యం, రక్షణ, సంక్షేమ విషయాలలో అభివృద్ధిని సమకూర్చాలని కేంద్ర కార్మికమంత్రి శ్రీ డి సంజీవయ్య నేడిక్కడి చెప్పారు.

శ్రీ సంజీవయ్య ఇక్కడ ప్రాంతీయ కార్మిక సంస్థకు నేడు ప్రారంభోత్సవం జరిపారు. మన దేశంలో ఇప్పుడిప్పుడేపరిశ్రమలు అభివృద్ధి చెందుతున్నాయి. పశ్చిమ దేశాలలో పారిశ్రామికీకరణ ప్రారంభమైనప్పుడు లోటుపాట్లు ఎదురయ్యాయి. మనం ఇప్పుడా పరిస్థితిలో ఉన్నాం. కనుక ఎటువంటి లోటుపాట్లు రాకుండా జాగ్రత్తగా నడుచుకోవాలి. ఆర్థికాభ్యుదయానికి ప్రయత్నించేటప్పుడు మానవ ప్రయత్నంలో నైపుణ్యం అవసరం.

వాస్తవ ప్రణాళికాకాలంలో దేశంలోని పారిశ్రామిక ప్రాంతాలలో సరాసరి నాలుగు ప్రాంతీయ కార్మిక సంస్థలను నెలకొల్పాలని ప్రతిపాదించడం జరిగింది. (ప్రస్తుతం మద్రాసు, కలకత్తా, కాన్పూరులలో మూడు ప్రాంతీయ కార్మిక సంస్థలున్నాయి.)

పరిశ్రమలలో పని చేసే కార్మికులకు సంబంధించి,పారిశ్రామికాభివృద్ధిలో శాస్త్రీయ పరిశోధన పాకర్యాలను కల్పించే ఏజన్సీ ఒకటి కావాలన్న భావం పెరిగి పోతున్నది. దీనికోసం కార్మిక సంస్థలను నెలకొల్పాలి.

దేశంలో వేగంగా పారిశ్రామికీకరణ జరిగిపోతున్న కొద్దీ వేగంగా పూర్వులు వస్తున్నాయి. దీనివల్ల చిన్న పెద్ద పరిశ్రమలు—వివిధ రకాలవి—వివిధరకాలయిన యంత్రాలను ప్రవేశ పెట్టడం జరుగుతోంది. వీటివల్ల కొత్త సమస్యలు ఉత్పన్నమయ్యాయి. ఈ సమస్యల పరిశీలనకు, పరిష్కారానికి శాస్త్రీయ పరిశోధన కావాలి. పారిశ్రామికంగా అభివృద్ధి అయిన దేశాలలో ప్రభుత్వ సంస్థలు, ట్రేడ్‌యూనియన్‌లు, పరిశోధనా సంస్థలు, వ్యాపార సంఘాలు, విశ్వవిద్యాలయాలు, తదితర సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు పరిశ్రమలలోని మానవ ప్రమేయానికి సంబంధించిన సమస్యలపట్ల అభివృద్ధికర దృక్పథాన్ని అభివృద్ధి చేయడానికి ప్రయత్నిస్తున్నాయి. అయితే భారత దేశంలో కొన్ని స్వచ్ఛంద సంస్థలు, ఇతర సంస్థలు మాత్రమే ఈ సమస్యలను పరిశీలిస్తున్నాయి. అయితే వాటికి వున్న సాధన సంపత్తి తక్కువ కావడంవల్ల అవి అంత ప్రతిభావంతంగా పని చేయలేక పోతున్నాయి అని శ్రీ సంజీవయ్య చెప్పారు.

బొంబాయిలోని కేంద్ర సంస్థ సమూహాలో ఈ ప్రాంతీయ కార్మిక సంస్థలు ఏర్పాటవుతున్నాయి.

ఈ సంస్థలలో శిక్షణ కార్యక్రమాన్ని నిపుణులైన సిబ్బంది నిర్వహిస్తారు. వీరు బాగా ప్రాముఖ్యంగల సమస్యలను (ఆ ప్రాంతానికి చెందినవి) గూర్చి దస్త్రాలు, పరిశోధనలు జరుపుతారు.

ప్రాంతీయ కార్మిక సంస్థ భవనానికి 14 ఎకరాల భూమిని ఇచ్చినందుకు ఆయన మద్రాసు ప్రభుత్వానికి కృతజ్ఞత తెలిపారు. ఈ సంస్థకు సహాయపడినందుకు సమితి స్పెషల్ ప్రాజెక్టు ఫండ్‌కు, బి. ఎల్. ఒ. కు ప్రభుత్వం యొక్క కృతజ్ఞతను శ్రీ సంజీవయ్య వెల్లడించారు. కొంబోవుపథకం క్రింద ఈ సంస్థకు సహాయం చేసినందుకు ఆయన బ్రిటన్‌కు కూడా కృతజ్ఞతలు తెలిపారు.

త్రిభాషా సూత్రంపై ప్రభుత్వ నిర్ణయం

ఇంతవరకు జరగలేదని చాగ్లా ప్రకటన

కలకత్తా, జూలై 25 : విశ్వవిద్యాలయం స్థాయివరకు త్రిభాషా సూత్రాన్ని పరిశీలించే విషయంలో కేంద్రప్రభుత్వం ఇంకా ఎట్టి నిర్ణయం తీసుకోనలేదని, కేంద్ర విద్యామంత్రి శ్రీ చాగ్లా అన్నారు.

పత్రికా విలేకరుల సమావేశములో అడిగిన ప్రశ్నలకు శ్రీ చాగ్లా సమాధానంచెబుతూ విశ్వవిద్యాలయం స్థాయివరకు హిందీని, ఇంగ్లీషును అప్పనిసరిగా అభ్యసించవలసిన భాషలుగా చేయాలని కాంగ్రెసు కార్యవర్గం నిర్ణయించిందనీ, అయితే ఈ విషయంలో ప్రభుత్వం ఇంతవరకూ ఎటువంటి నిర్ణయం తీసుకోనలేదనీ, అనులుపరచే తేదీని నిర్ణయించలేదనీ శ్రీ చాగ్లా అన్నారు.

ప్రెస్ సౌవన్ ఫౌవా

రాష్ట్రపతి, ప్రధానులతో సంప్రదింపులు

న్యూఢిల్లీ, జూలై 26 : లావోస్ ప్రధాని ప్రిన్స్ సౌవన్ ఫౌవా నేటి సాయంకాలం ఇక్కడ ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రితో 90 నిముషాలకుపైగా సంభాషణలు జరిపారు. శ్రీ శాస్త్రి నివాసంవద్ద ఈ చర్చలు జరిగాయి.

అంతకుముందు రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌తో 45 నిముషాలపాటు సౌవన్ ఫౌవా సంప్రదించారు.

విదేశ వ్యవహారమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, ఈ శాఖ సహమంత్రి శ్రీ దినేష్‌సింగ్ వేరు వేరుగా సౌవన్ ఫౌవాను కలుసుకున్నారు.

శాసనసభకు ఎన్. జి. ఓ. ల మహాజరు

భవిష్యత్కార్యక్రమంపై 29 న నిర్ణయం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 26 : జూలై 29వ తేదీనాడు 30 వేలమంది ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వపు నాన్ గెజెటెడ్ ప్రభుత్వోద్యోగులు బ్రహ్మాండమైన పూరేగింపు జరిపి, తమ కరువుభత్యాన్ని మద్రాసు, హైదరాబాదు ప్రభుత్వోద్యోగులకివ్వడానికి సమానంగా పెంచాలని కోరుతూ తయారుచేసిన ఒక పెద్ద మహజరును శాసనసభకు సమర్పించబోతున్నారు.

ఈ పూరేగింపు ఆ రోజు సాయంత్రం 5.30 గం. లకు గాంధిభవన్‌వద్ద మొదలవుతుంది. దీనిలో రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన ఉద్యోగులు, నగరంలో పనిచేస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొంటారు.

తమ మహజరును స్వీకరించి దానిని శాసనసభకు సమర్పించవలసినదిగా వీరు శాసన సభ నాయకుడు శ్రీ బ్రహ్మానందరెడ్డిని కోరారు.

ఆ రాత్రి గాంధిభవనంలో ఉద్యోగుల సంయుక్త సమావేశం ఒకటి జరుగుతుంది. దానిలో ఈ పూరేగింపులో పాల్గొనే అన్ని వర్గాల ఉద్యోగులూ, జిల్లా, తాలూకా బ్లాకుల ప్రతినిధులు పాల్గొంటారు. తదుపరి తాము తీసుకొనవలసిన చర్య గురించి వీరు ఒక నిర్ణయం తీసుకుంటారు.

ఉభయ శాసనసభల సంయుక్త సమావేశంలో గవర్నర్ చేసిన ప్రసంగం నిరుత్సాహం కలుగచేస్తున్నదనీ, కష్టంపుగా ఉన్నదనీ ఎన్.జి.ఒ.ల అధ్యక్షుడు శ్రీ ఎ. శ్రీరాములు వ్యాఖ్యానించారు. మద్రాసు ఉద్యోగుల కరువుభత్యంతో సమానం చేయటానికై మైసూరుప్రభుత్వం తిరిగి తమ ఉద్యోగుల కరువుభత్యాన్ని పెంచింది. అయితే మన ప్రభుత్వంపుటుకు ఏవేవో సాకులుచెబుతూ ఈ విషయాన్ని దాటవేస్తోంది.

రాష్ట్రం ఆర్థికస్థితి సరిగా లేనందు చేత ఉద్యోగులకు కరువుభత్యం పెంచజాలదని ప్రభుత్వం చెబుతున్న కారణాన్ని ఆయన తిరస్కరిస్తూ, సిబ్బందికి పెట్టే ఖర్చు బడ్జెటులో కేవలము 16, 17 శాతంకంటే ఎక్కువకాదనీ, ఇదేమంత పెద్ద మొత్తం కాదనీ అన్నారు. ఇంతకంటే తక్కువ ఆదాయం వస్తున్న మైసూరు, మద్రాసు ప్రభుత్వాలు తమ సిబ్బందికి ఇచ్చే భత్యాలు కేంద్ర ప్రభుత్వ సిబ్బందికి సమానంగా చేసినప్పుడు, మన ప్రభుత్వం తాత్సారం చేయటంలో అర్థం లేదు. ఉద్యోగస్తులు కట్టవలసిన ప్రావిడెంటుఫండు వాటాను అధికం చేయటాన్ని గూడ శ్రీ శ్రీరాములు విమర్శించారు.

డయ్యూ, డామన్‌ల విలీనీకరణ సమస్య

శాస్త్రికి, గుజరాత్ ప్రజా సోషలిస్టు పార్టీ కార్యదర్శి లేఖ

బరోడా, జూలై 24—డయ్యూ, డామన్. దాద్రా నగర్ హవేలీలను గుజరాత్‌లో వెంటనే విలీనం చెయ్యాలని కోరుతూ గుజరాత్ ప్రజా సోషలిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సనత్ మెహతా, ప్రస్తుతం బెంగుళూరులో ఎ. ఐ. సి. సి. సమావేశానికి హాజరవుతున్న ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రికి ఒక లేఖ వ్రాశారు.

"గోవా విలీనీకరణ సమస్యపై ప్రజల తీర్పును తెలుసుకునేందుకు గోవాలో ఎన్నికలు నిర్వహించాలన్న ప్రతిపాదనపై తుది నిర్ణయానికి వచ్చే ముందు మైసూరు, మహారాష్ట్ర ముఖ్యమంత్రులను సంప్రదించటం జరుగుతుందని తెలియవచ్చింది. అయితే గత కొన్ని రోజులలో కలిగిన పరిణామాలలో డయ్యూ, డామన్, నగర్ హవేలీల ప్రజల భావాలను, గుజరాత్ ప్రజల భావాలను పరిశీలించటం గాని, పేర్కొనటంగాని జరుగనేలేదు" అని శ్రీ సనత్ మెహతా తమ లేఖలో పేర్కొన్నారు.

కృష్ణానదికి వరదలు

బీజపూరు, జూలై 25 : కృష్ణా నదిలో వరదల మూలంగా బీజపూరు—జాంఖండి, షోలాపూరు—హుబ్లీ రహదార్లపై రాకపోకలు నిలిపివేయ బడినవని బీజపూరు ఎగ్జిక్యూటివ్ యింజనీరు తెలియజేస్తున్నారు. బీజపూరు—జాంఖండి మధ్య కనూనిక్షేమన్న తెగిపోయినది.

పరిశోధక వ్యాసాల ప్రచురణకు సాయం

తిరుపతి సాహిత్య సమితికి డా॥ గోపాలరెడ్డి హామీ

తిరుపతి, జూలై 23 : స్థానిక సాహిత్య సమితి సభ్యులు వ్రాసిన పరిశోధక వ్యాసాలను పుస్తకరూపంలో ప్రచురించుటకు వలసిన ఆర్థిక సహాయం సాహిత్య అకాడమీ చేస్తుందని డా. బెజవాడ గోపాలరెడ్డి చెప్పారు.

ఈనెల 17 వ తేదీన శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ కాలేజి భవనంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ, అసేక సాహిత్య సంస్థలున్నా, ఇక్కడివలె వాటిలో భాషలకు చెందిన విద్వాంసులు ఒక సంస్థగానేరి భాషా విషయకమైన పరిశ్రమ చేయడం ఎక్కడా లేదన్నారు. తిరుపతి సాహిత్యసమితి కృషిని అభినందిస్తూ, సమితి సమావేశాలకు ఎం. ఎ. చదువుతున్న వివిధ భాషా విద్యార్థులను అప్పుడప్పుడు పంపితే బాగుంటుందన్నారు. సమితి సభ్యుల పరిశోధక వ్యాసాల ముద్రణకు కాగల వ్యయమంతో తెలుసుకొని, అన్ని వివరాలతో సాహిత్య అకాడమీ కార్యదర్శికి దరఖాస్తు పెట్టుకుంటే తాము తప్పక సహాయము చేయగలమన్నారు.

అంతకుముందు సమావేశకర్త శ్రీ తిమ్మావజ్ఝల కోదండరామయ్య వివరికను సమర్పిస్తూ, 5 గురు తెలుగుశాఖకు చెందినవారు, ముగ్గురు ఇంగ్లీషుశాఖకు చెందినవారు, హిందీశాఖీయులు ఇద్దరు, సంస్కృతమువారు ఒకరు తిరుపతి సాహిత్యసమితిలో సభ్యులుగా ఉన్నారని, ఉత్తమస్థాయికి చెందిన పరిశోధన, విమర్శనము ఈ సంస్థ అశక్యమాలని, వివిధ భాషలలో జరుగుతున్న సాహిత్య ప్రగతిని ఆకళింపు చేసుకొని భాషాపరిశోధనను పుష్టిపరుచుచుంటూ పురోగమించడానికి ఇది ఎంతో దోహదకారి అవుతుందని అన్నారు. సాహిత్యసమితి సమావేశానికి అధ్యక్షత వహించడం ముదావహ మన్నారు.

సమితిసభ్యుడు డా. కోరాడ మహాదేవశాస్త్రి "తెనుగు జాతీయుముల కల్పనములోని రీతులు" సూర్తి తాము రచించిన పరిశోధక వ్యాసం చదివారు. భావకీర్తనలనుబట్టి పదునులేదిన భాషాప్రయోగమే జాతీయం అన్నారు. ఏకపదం, సమాసం, శబ్దవల్లరం, పదబంధం ఒక్కొక్కప్పుడు వాక్యం కూడా జాతీయము అవుతవని సోదాహరణముగ నిరూపించారు. ఆంధ్రభాషకు సహజమయిన జాతీయ కల్పనం ఎలాంటిదో యింకా పరిశోధించవలసి ఉన్నదన్నారు.

సభాప్రారంభంలో జరిగిన తేనీటివిందు సందర్భంలో ఇష్టాగోష్ఠి జరుపుతూ, అకాడమీ బహుమతికై షేక్స్పియర్ వాటికాను వాదం సమితి సభ్యులు చేపట్టాలని డా. గోపాలరెడ్డి సూచించారు. తదనుగుణంగా రాష్ట్రం [illegible]

ఉత్తర వియత్నాంలో ఆయుధోత్పత్తి కర్మాగారం ప్రేల్చివేత

సైగాన్, జూలై 25 : అమెరికా ఫైటర్ బాంబర్ విమానాలు నిన్న హనోయికు 55 మైళ్ళ దూరంలోవున్న ఆయుధోత్పత్తి కర్మాగారాన్ని ప్రేల్చివేశాయి. ఉత్తరవియత్నాంలో ఆయుధోత్పత్తి కర్మాగారాలపై దెబ్బతీయడం ఇదే మొదటిసారి.

అమెరికా విమానాలు ఆ కర్మాగారంపై 33 టన్నుల బాంబులు వేశాయి.

జెనీవా నిరాయుధీకరణసభ

అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పందం కుదరని ధోరణి

జెనీవా, జూలై 26 : రేపు ఇక్కడ పునఃప్రారంభం కానున్న 17 రాజ్యాల నిరాయుధీకరణ సభలో అణ్వస్త్ర వ్యాప్తి నిరోధానికి త్వరలో ఒప్పందం కుదిరే అవకాశాలు బహు స్వల్పమని దౌత్య పరిశీలక వర్గాల వారు అన్నారు.

సోవియట్ ప్రతినిధివర్గ [illegible] సెమ్యాన్ సిరాస్కిన్ నిన్న ఇక్కడికి వచ్చిన సందర్భంలో పత్రికా విలేకరులు ప్రశ్నలకు చెప్పిన సమాధానాలనుబట్టి వారు పైవిధంగా అంచనా వేశారు. నాటో రక్షణ వ్యవస్థ సమష్టి యాజమాన్యాన అమెరికా తలపెట్టిన అణ్వస్త్ర రహిత నౌకాబలంగానికి కాని, బ్రిటన్ సూచిస్తున్న అట్లాంటిక్ అణ్వస్త్రబలంగానికి కాని ఆస్కారం ఉండే పక్షంలో అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పందానికి రష్యా అంగీకరించబోదని శ్రీ సిరాస్కిన్ స్పష్టంగా ప్రకటించారు.

పశ్చిమ రాజ్యాల రక్షణ వ్యవస్థలో సభ్య దేశాలు సమష్టిగా అణ్వస్త్రబలాన్ని ఏర్పాటు చేసే సంకల్పాన్ని విడనాడబోనని పశ్చిమదేశాలవారు కూడా [illegible]

భారత యుగోస్లావియాల సాంస్కృతిక వినిమయ కార్యక్రమంపై ఈ నెల మొదటివారంలో ఒడంబడిక కుదిరింది. విదేశాలతో సాంస్కృతిక సంబంధాల కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ ఆర్. ఎస్. మణి, (ఎడమనుంచి రెండవవారు) యుగోస్లావ్ ప్రభుత్వ ప్రతినిధి శ్రీ డూషన్ వెజ్నోవిక్ సంతకాలు చేశారు. ఎడమచివర ఉన్నవారు విద్యాశాఖామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా.

విద్యాశాఖ డైరెక్టరేట్ విభజన అనర్థదాయకం

రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ రాజన్న విమర్శ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, జూలై 26 :

ప్రస్తుతం వున్న విద్యాశాఖ డైరెక్టరేట్‌ను విభజించి, ఉన్నత విద్యకై ప్రత్యేక డైరెక్టరేట్‌ను ఏర్పాటు చేయటం, విద్యావ్యవస్థ లక్ష్యానికి పూర్తిగా విరుద్ధమని రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ డి. రాజన్న నేడు విమర్శించారు.

ప్రత్యేక డైరెక్టరేట్ ప్రతిపాదనను కనీసం ఇటీవల జరిగిన పునర్వ్యవస్థీకరణ వలితాలు తెలిసేవరకైనా విరమించవలసిందని ఆయన ముఖ్యమంత్రికి విజ్ఞప్తిచేశారు. కార్యాలయానికి పరింత మంచి పేరూ కలిగించేందుకు, డి.పి.ఐ. పేరును డైరెక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్‌గా మార్చవలసిందని ఆయన సూచించారు.

విభజనవల్ల కలిగే తీవ్ర పరిణామాలను గురించి ప్రభుత్వం ఆలోచించలేదనిపిస్తుందని శ్రీ రాజన్న అన్నారు. ఈ విద్య వేదికపైన చర్చలు జరుపకుండా ప్రభుత్వంచేసిన ఈ అకస్మాత్ నిర్ణయానికి తమ సంఘం నిర్ఘాంతపోయినదన్నారు. గత సంవత్సరం సెప్టెంబరు నెలలో ముఖ్యమంత్రి ఏర్పాటుచేసిన విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుల, విద్యావేత్తల శాసనసభ్యుల, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధుల సమావేశాన్ని, అందులో చేయబడిన అభ్యుదయకరమైన సిఫార్సులను ఆయన ఈ సందర్భంలో గుర్తుకు తెచ్చారు.

ఆ సమావేశములో విద్యాశాఖ విభజన విషయం ప్రస్తావించనుకూడా లేదని శ్రీ రాజన్న అన్నారు. ఈ నెల ప్రారంభంలో రాష్ట్రం సందర్శించిన విద్యాసంఘం చర్చలలో సందర్భవశాత్తూగా, వివిధ స్థాయిలలో విద్యకు ప్రత్యేక డైరెక్టరేట్‌ల ఏర్పాటు విషయం ప్రస్తావించబడినదన్నారు. రాష్ట్రంలోని విద్యావిషయక కార్యకలాపాలన్నింటిని చూసేందుకు ఒక డైరెక్టరేట్ ఉండాలని కళాశాల, సెకెండరీ, ప్రాథమిక, ఉపాధ్యాయ విద్యా విషయం చూసేందుకు బాగా సీనియర్ అధికారులు ఉండాలని ఉపాధ్యాయ సంఘం ప్రకటించిన అభిప్రాయాలతో విద్యా సంఘం పూర్తిగా ఏకీభవించిన దన్నారు.

"విద్యాసమన్వయక పరిపాలనా పద్ధతిలోనూ, ఖర్చుస్థిరీకరణ చేయటంలోనూ, అభ్యుదయకరమైన పునర్వ్యవస్థీకరణ అమలు జరుపుతున్న సమయంలో, ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను మా సంఘం పూర్తిగా వ్యతిరేకిస్తున్నది. ఉపాధ్యాయులు, పంచాయితీ సమితులు, జిల్లాపరిషత్తుల అధికారులు, ప్రతిచిన్న విషయానికీ హైదరాబాద్ రావలసిన అగత్యాన్ని తప్పించి పరిపాలన అధికారాలను వికేంద్రీకరించేందుకు వినియోగపడే ఈ పునర్వ్యవస్థీకరణను మా సంఘం హృదయపూర్వకంగా హర్షించింది" అన్నారాయన.

ప్రభుత్వ కళాశాలలు, అనుబంధ కళాశాలలు, ఉన్నత పాఠశాలకు సంబంధించిన విద్యా పరిశోధనకు సంబంధించిన పరిపాలనా వ్యవహారాల పరిమాణాన్నిబట్టి విద్యాశాఖ డైరెక్టర్ అధికారాలకు లోబడి, సంయుక్త డైరెక్టర్ రాంకులో ఒక సీనియర్ అధికారిని నియమించవలసిన అగత్యం ఉన్నదని శ్రీ రాజన్న అన్నారు. వివిధ స్థాయిలలో విద్య అభివృద్ధిలోని ఎగుడుదిగుళ్లను నిర్మూలించి మొత్తం విద్యావిషయక కార్యకలాపాలలో సమన్వితప్రగతి సాధనకు ఇదొక్కటే మార్గమన్నారు.

డి.పి.ఐ.తో సంబంధం లేకుండా ప్రత్యేక ఉన్నత విద్యా డైరెక్టరేట్‌ను ఏర్పాటు చేయటం వలన ప్రాథమిక స్థాయినుంచీ, కళాశాలల స్థాయివరకూ సమగ్రమైన విద్యాభివృద్ధి జరిగే పద్ధతి దెబ్బతింటుందని శ్రీ రాజన్న చెప్పారు.

"విద్యాశాఖ ఏకీకృత వ్యవస్థను విభజిస్తే వివిధ స్థాయిలలో విద్య ప్రత్యేకాధికారుల నిర్వహణలోకి వెళ్లటంవల్ల సమన్వయం కుదరక గందరగోళ పరిస్థితి ఏర్పడుతుంది" అని శ్రీ రాజన్న అన్నారు. విద్యావిషయకంగా చూసినా, పరిపాలనా విషయకంగా చూసినా ప్రభుత్వ పరీక్షలను నూతనంగా నియమించిన ఉన్నత విద్యా డైరెక్టర్ అధికారం క్రింద ఉంచాలన్న ప్రతిపాదన విచక్షణారహితంగా కనిపిస్తుందన్నారు. అంతకన్నా పరీక్షల విషయం ప్రత్యేక పరీక్షలబోర్డుకు అప్పగించవచ్చునని ఆయన సూచించారు.

శిక్షణా కళాశాలల విషయంలో తమ భయాలను వెలిబుచ్చుతూ, "ద్వివిధ బాధ్యతలవలన అడ్మిషన్లు, దస్త్రాలు, పరిపాలనా, అదుపు మొదలైన విషయాలలో అసంగతమైన పరిస్థితులు ఏర్పడుతాయని శ్రీరాజన్న అన్నారు.

ఆవసరమైన అర్హతలను సంపాదించుకున్న స్కూలు ఉపాధ్యాయులు, కళాశాల ఉపాధ్యాయులుగా ప్రమోషన్ సంపాదించుకునే అవకాశాలు,విద్యాశాఖనువిడగొట్టటంవల్ల పోయినారు చాల కష్టనష్టాలకు గురి అవుతారనీ, ఉపాధ్యాయులకున్న ఈ కనీసపు అవకాశం కూడా పోతుందనీ శ్రీ రాజన్న అన్నారు.

నేడు విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో శ్రీ రాజన్న పై విషయాలు వెల్లడించారు.

హనోయ్ వద్దగల రష్యన్ రాకెట్లపై దాడి?

సైగాన్, జూలై 26 : ఉత్తర వియత్నాంలోని స్థావరాలపై దాడులు జరుపుతున్న అమెరికా విమానాలను కూల్చడానికి ఏర్పాటు చేయబడిన సోవియట్ రాకెట్‌ల విషయంలో తాము ఖచ్చితమైన వైఖరి అవలంబించగలమని అమెరికా అధికారులు అన్నారు.

ఇంతవరకు వాషింగ్‌టన్ నుండి అందుతున్న ఉత్తర్వుల ననుసరించి హనోయ్ చుట్టుపట్ల ఉన్న ఈ రాకెట్ స్థావరాలపై దాడి చేయటం జరుగలేదనీ, ఇకపై ఈ విషయంలో చర్య తీసుకొన గలరనీ ఇక్కడ అధికార వర్గాలలో తెలుస్తున్నది.

గత శనివారం నాడు హనోయికు వాయవ్య దిశలో అమెరికన్ విమానం ఒక రాకెట్‌చే కూల్చబడినప్పటి నుండి ఆ వైపు విమాన దాడులు చేయకుండా అమెరికా దళాలు జాగ్రత్త వహిస్తున్నవి. ఆదివారం నాడు అమెరికన్ విమానాలు కేవలం మూడు దాడులు మటుకే చేశాయనీ, అవి కూడ దక్షిణ ప్రాంతంలోనే చేశామనీ తెలుస్తున్నది.

న్యూఢిల్లీ, జూలై 26: లావోస్ ప్రధాని సౌవన్ ఫౌవా నేటి ఉదయం యిక్కడకు వచ్చారు. ఆయన యిక్కడ రెండురోజులపాటు ఉంటారు.

అమెరికానుండి భారత్‌కు 10 లక్షల టన్నుల గోధుమ

ఢిల్లీలో ఒప్పందంపై సంతకాలు

న్యూఢిల్లీ, జూలై 26: నేడు ఇక్కడి సంతకాలు జరిగిన ఒక ఒప్పందం ప్రకారం 10 లక్షల టన్నుల గోధుమలు భారత్‌కు అమెరికా సరఫరాచేస్తుంది.

ఈ గోధుమ విలువ 28 కోట్ల రూపాయలు. ఈ మొత్తాన్ని భారతదేశం రూపాయలలోనే చెల్లిస్తుంది. అమెరికా ప్రభుత్వం కొత్త పి. ఎల్. 480 ఒడంబడికను గురించి ఆలోచించేలోగా గోధుమ దిగుమతికి ఆటంకం కలుగకుండా ఉండేందుకు ఈ ఒప్పందం పనికి వస్తుంది.

గత సెప్టెంబరు 30వ తేదీన జరిగిన ఒప్పందం ప్రకారం నలభై లక్షల టన్నుల గోధుమను, ఇతర సరకులను అమెరికా భారత్‌కు సరఫరా చేసింది. దాని తరువాత ఒప్పందం ఇది.

ఈ ఒప్పందంపై భారత ప్రభుత్వం తరఫున శ్రీ జె. నాయర్, అమెరికా తరఫున శ్రీ జోసెఫ్ ఎస్. గ్రీనీ సంతకాలు చేశారు.

శాంటియాగో, జూలై 26 : గత 48 గంటలలో చిలీ మధ్య దక్షిణ ప్రాంతాలలో వీచిన తుపానుల ఫలితంగా 8 మంది మరణించారు. వరదలు కూడా రావడం వల్ల బహుమంది [illegible]

సౌండ్ ఇంజనీర్ శ్రీ కె.పి. ప్రసాద్ మృతి

విజయవాడ, జూలై 26 : ఆంధ్రప్రదేశ్‌లో ప్రముఖ సౌండ్ ఇంజనీర్‌గా పేరు పొందిన శ్రీ కె. పి. ప్రసాద్ (కాశీనాథుని పార్వతీశ్వర ప్రసాద్) నేటి సాయంకాలం ఏలూరు జనరల్ ఆసుపత్రిలో హృద్రోగంతో కాలధర్మం చెందారు.

శ్రీ ప్రసాద్ చికిత్స కోసం నేటి ఉదయమే ఇక్కడ నుంచి తన భార్యతో కలసి ఏలూరులోని తమ అల్లుని ఇంటికి వెళ్లారు. నేటి మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో ఆయనను గుండెపోటు వచ్చింది. ఆంబులెన్స్ సహాయంతో ఆయనను జనరల్ ఆసుపత్రిలో చేర్చారు. అక్కడే ఆయన ప్రాణాలు కోల్పోయారు.

1913 ఆగస్టులో జన్మించిన శ్రీ ప్రసాద్ మొదట మద్రాసు సుందరం స్టుడియోలో అసిస్టెంట్ సౌండ్ ఇంజనీర్‌గా పని చేశారు. ఆ తర్వాత 1942లో ఈ ప్రాంతానికి వచ్చి స్థిర పడిపోయారు. ఆయనకు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

శ్రీ ప్రసాద్ భౌతికకాయాన్ని నేటి రాత్రి [illegible]

కాంగ్రెస్ సంఘాలకు స్వేచ్ఛగా ఎన్నికలు

—అధ్యక్షుడు కామరాజ్ హామీ

బెంగుళూరు, జూలై 26: కాంగ్రెస్ సంఘాలకు సంబంధించిన ఎన్నికలు స్వేచ్ఛగా న్యాయంగా జరుగ గలవని, ఎన్నికలు ఈ విధంగా జరగడానికి నియమ నిబంధనలలో కావలసినంత అవకాశం ఉందని అధ్యక్షుడు శ్రీ కామరాజ్ హామీ ఇచ్చారు.

ఇవాళ ఉదయం ఇక్కడ జరిగిన ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శుల సమావేశానికి శ్రీ కామరాజ్ అధ్యక్షత వహించారు. సంస్థకు సంబంధించిన విషయాలను, ముఖ్యంగా ప్రాథమిక సభ్యులకు, క్రియాశీలురైన సభ్యులను చేర్చుకోవడం విషయం చర్చించడానికి ఈ సమావేశం ఏర్పాటైంది.తన ఆదాయం ఎంతో తెలుపకుండానూ, ఎ. ఐ. సి. సి. కి విరాళం చెల్లించ వలసి చెల్లించ కుండానూ ఉన్న క్రియాశీలక సభ్యులకు మరికొంత గడువు ఇవ్వాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

క్రియాశీలక సభ్యుడు ఆరు నెలకు పైబడిన ఆదాయంకలిగిఉన్నట్లయితే నూటికి ఒక్క రూపాయి విరాళం చెల్లించ వలసి ఉంది. ఈ రకంగా కాంగ్రెస్ నిధికి తగినంత సొమ్ము లభించ గలదని ఎ. ఐ. సి. సి. అభిప్రాయపడ్డారు.

క్రియాశీలక సభ్యులలో చాలా మంది తమ ఆదాయం ఎంతో ఇంత వరకూ తెలుపనే లేదని కాంగ్రెస్ కార్యదర్శి మానెస్ చెప్పారు.

ఈ సమావేశంలో అస్సాం, త్రిపుర పాండిచ్చేరి ప్రదేశ్ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు మినహా 28 ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

కాశ్మీర్‌లో 6 లక్షల మందిని కాంగ్రెస్ సభ్యులుగా చేర్పించినట్లు కాశ్మీర్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు మీర్ కాశిం చెప్పారు. ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు కమలాపతి త్రిపాఠి 50 లక్షలమంది ప్రాథమిక సభ్యులను లక్ష మంది కార్య కర్తలను చేర్పించ గలమను కొంటున్నట్లు చెప్పారు.

ఈ అంచనా సరైన దైతే ఎ. ఐ. సి. సి.కి 835 వేలు ఉత్తర ప్రదేశ్ నుంచి తనవాటాగా లభిస్తుందని కాంగ్రెస్ కార్యదర్శి మానెస్ అన్నారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజ్ ప్రసంగిస్తూ, ప్రతి విషయాన్ని అనుమానంతో చూడవద్దని, అందరూ ఆత్మ విశ్వాసంతో కలసికట్టుగావ్యవహరించాలని,ఏవైనాలభిప్రాయ భేదాలుంటే ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాలకు లేదా ఎ. ఐ. సి. సి. కి తెలపాలని, క్రమశిక్షణ అమలు జరపాలన్నదే ఎ. ఐ. సి. సి లక్ష్యమని అన్నారు.

గవర్నర్ ప్రసంగంపై వావిలాల విమర్శ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 26 : రాష్ట్ర ఉభయ శాసన సభల సంయుక్త సమావేశాలను ప్రారంభిస్తూ గవర్నర్ శ్రీ పట్టం తానుపిళ్ళై చేసిన ప్రసంగం పట్ల ప్రతిపక్ష సభ్యులు అసంతృప్తి వెల్లడించారు.

"ఇది కేవలం అందరినీ ముట్టు పెట్టే ప్రసంగం" అని స్వతంత్ర సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అన్నారు.

రాష్ట్రాలకి చెందిన సత్యాలను ఇది మరుగు పరిచింది. ఆహారం వంటి ఇతర అత్యవసర వస్తువుల విషయం అసలే ప్రస్తావించలేదు. విద్యాశాఖలో తేదల్చుకున్న మార్పులు గందరగోళానికే దారితీస్తాయి" అని శ్రీ వావిలాల అన్నారు.

ప్రభుత్వోద్యోగులకు చేసిన పోయిం కేవలం కన్నీళ్ళు తుడవటానికేనని స్వతంత్

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసునామ సం. ఆషాఢ బ॥ చతుర్దశి : 1965 సం. జూలై 27 మంగళవారం సంగి॥ చతుర్దశి : రా. 8—12; ఆ ర్ద్ర : ఉ. 5—52; పునర్వసు : రా: 3—57; వర్జ్యం: సా.5—0 మొదలు 6—29 వరకు.

1965 సం. జూలై 28 బుధవారం బుధి॥ అమావాస్య : సా. 5—34; పుష్యమి : రా. 2—13; వర్జ్యం : ప. 11—30 మొదలు 12—59 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
సరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మవథములెల్లన్.
(మహాభారతము)

శ్రీవిశ్వావసునామ సం. ఆషాఢ బ॥ చతుర్దశి మంగళవారం

బెంగుళూరు సమావేశాలు

—:o:—

బెంగుళూరులో రెండు రోజులపాటు జరిగిన ఎ.ఐ.సి.సి సమావేశాలలో చరిత్రాత్మక మనుకునే నిర్ణయాలేమీ జరగక పోయినప్పటికీ కాంగ్రెస్ చరిత్రలో ఈ సమావేశాలు ఒక ప్రధానమైన మలుపువంటివని చెప్పవచ్చు. స్థానికంగా ప్రతికూల వాతావరణంలో సమావేశాలు జరగడం, ఎ. ఐ. సి. సి. లోనే గాక, కార్యవర్గంలో కూడా అడుగడుగునా తీవ్ర అభిప్రాయ భేదాలు వ్యక్తమవడం, ఫలితంగా కార్యవర్గం కొన్ని ముఖ్య విషయాలపై ఇతి ముద్ధమైన నిర్ణయాలకు రాలేక సంక్షేపించుకోవడం కాంగ్రెస్ చరిత్రలో ఎన్నడూ లేదు. అధిష్టాన వర్గం అనుసరించే విధానాలపైగాని, రూపొందించిన తీర్మానాలపైగాని ఎ.ఐ.సి.సి లో సామాన్య కాంగ్రెస్ సభ్యులు విమర్శించడం మామూలు. కార్యవర్గ స్థాయి సమాలోచనలలో ఏవైనా విమర్శలు వస్తే అవి బయటికి పొక్కేవి కావు. ఈ సారి అలా జరగలేదు. కార్యవర్గంలో వచ్చిన విమర్శలు కూడ రచ్చకెక్కాయి; అంటే అగ్ర నాయకుల మధ్య పరస్పర వైరుధ్యం వర్గతత్వం పూర్తిగా బయటపడి పోయింది. కనుకనే, ఎ. ఐ. సి. సి. చర్చలలో పలువురు సభ్యులు నాయకత్వ తీర్మానాలను విధానాలను మాత్రమె గాక అసలు నాయకత్వాన్నే దుయ్యబట్టడం, వర్గ కలహ తత్వాన్ని ఆరోపించి మాట్లాడడం జరిగింది. ఇలా జరగడం కూడా ఇదే ప్రథమం. ఇంతక్రితం నెహ్రూ దివంగతులైన అనంతరం జరిగిన మొదటి ఎ ఐ. సి.సి. సమావేశాలలో నాయకత్వంపై కొంత విమర్శ వచ్చినప్పటికి, అది ఒక్క కామరాజ్ పథకాన్ని గురించిందే కాని ఇంత బాహాటంగా నాయకత్వాన్ని తేగనాడటం జరగలేదు.

ఒక వైపు సమిష్టి నాయకత్వాన్ని గురించి పదే పదే ఉద్బోధలు చేస్తున్న నాయకులే మరో వైపు పదవీ వ్యామోహంతో వ్యష్టి తత్వాన్ని వర్గ దృక్పథాన్ని పెంచుకునివ్యవహరిస్తుంటే, క్రింది స్థాయి కాంగ్రెస్ వారిలో ఐకమత్యం ఉంటుందని, సంస్థ బలపడగలదని ఎవరనుకోగలరు. ప్రభుదాస్ పట్వారి, రాంసేవక్ మిశ్రా, వీరేంద్రవర్మ బాబు భాయ్ జెఎటేలి ప్రభృతులు మీలో అనైక్యతవల్ల, ముఠా కలహాలవల్ల సంస్థ దెబ్బలిని పోతుంది గాబట్టి ముందు మీ సంగతి చూచుకొని తరువాత మాకు చెప్పండి అన్నారంటే అర్థంచేసుకోవాల్సిన దేమున్నది.

నాయకులలో అనైక్యత వల్లనే బెంగుళూరు సమావేశాలు అర్థంలేకుండా తయారయ్యాయి. ఆ సమావేశంలో కిచ్ ఒప్పందం చర్చకు రాలేదంటే ఎవరికైనా ఆశ్చర్యం కలుగుతుంది. భారత ప్రభుత్వం పాకిస్తాన్‌తో ఒప్పందం కుదుర్చుకున్న తరువాతి, ఆ ఒప్పందంపై దేశంలో విమర్శ ప్రతి విమర్శలు జరగటం చేత, అధికారంలోఉన్న పార్టీచే ఒప్పందాన్ని ఆమోదింప చేయడానికే ఎ ఐ సి సి. జరుగుతున్న దనుకోవడం సహజం. కాని ఒప్పందానికి సంబంధించిన తీర్మానంపై అడుగులోనే హంసపాదు పడింది. మొరార్జీ, కృష్ణమీనన్, హనుకుంసింగ్, ఇందిరా ప్రభృతి ప్రముఖులు వ్యతిరేకించారు. కాబట్టి ముసాయిదా తీర్మానాన్ని విరమించుకోవడం జరిగింది. విమర్శకులలో ఇద్దరు కేంద్రమంత్రులున్నారు. అంటే మంత్రివర్గంలోకూడా ఈఒప్పందం ఏకగ్రీవంగా ఆమోదింపబడలేదనే అర్థం. అది అట్లా ఉంచి కార్యవర్గం తీర్మానాన్ని రూపొందించక పోవడానికి చెప్పే కారణం మరీ వింతగా వుంది. ఈ తీర్మానం ఎ ఐ సి.సి. లో వచ్చేట్లయితే తీవ్ర విమర్శకు గురియౌతుంది గాబట్టి, ఆవిధంగా పాకిస్తాన్ దుష్టప్రచారానికి అవకాశ మిచ్చినట్లవుతుంది గనుక తీర్మానం పెట్టలేదట; మరి యివ్వడు ప్రధాన మంత్రి శాస్త్రి కచ్ ఒప్పందంపై తన సహోదరులనే ఒప్పించలేక పోయారు, కాంగ్రెస్ పార్టి ఆమోదించలేదు, ఒప్పందం మనస్ఫూర్తిగా కుదుర్చుకున్నట్టిదికాదు అని పాకిస్తాన్ ప్రచారం చేయడానికి అవకాశ మిచ్చినట్లు కాలేదా?

ప్రతిఘటనకు వెఱచి ఇంత ముఖ్యమైన విషయంపై తీర్మానం లేకుండా విరమించుకుంటే, ఎందునా ఇంత ముఖ్యం కాని విషయంపై ఇంతకన్నా ఎక్కువ ప్రతిఘటన వచ్చినా లెఖ్ఖచేయకుండా కాంగ్రెస్ అధ్యక్షు, కార్యదర్శి పదవులకు గడువు తొలగించడానికి కార్యవర్గం తీర్మానాన్ని ప్రతిపాదించడం జరిగింది. ఒకసారి అన్ని విషయాలు కూలంకషంగా చర్చించి ఒక నిర్ణయాన్ని తీసుకున్నప్పుడు, కేవలం కొందరు వ్యక్తుల కోసం చెనుకటి నిర్ణయాన్ని మార్చడం సిద్ధాంత రీత్యా తప్పు అని మొరార్జీ వాదించడంలో తప్పు లేదు. అసలు ఆనాడు అటువంటి నిర్ణయం చేయడమే తప్పు. యువకులను, కొత్తవారిని సంస్థలో బాధ్యత గల పదవులలో పెట్టడానికి రెండేళ్ళ గడువు నిర్ణయించామని అప్పుడు చెప్పారు. అనుభవజ్ఞులైన పెద్దల వల్ల సంస్థ పటిష్టమయ్యేట్లుంటే, కేవలం యువకుల కోసమని గడువు పెట్టి వారిని తొలగించవలసిన అవసరమేముంది. ఇదే గడువు ప్రధానమంత్రికి, రాష్ట్ర ముఖ్యమంత్రులకు వర్తింపచేస్తున్నారా? పదేళ్ళకన్నా ఎక్కువ పదవులలో వుండరాదని శ్రీ నంజీవరెడ్డి చేసిన సూచనను అలో చించారా? అటువంటప్పుడు ఒక్క కాంగ్రెస్ అధికార పదవులకే ఎందుకు ఆ గడువు? అవసరమని తోచిన సందర్భాలలో మినహాయింపులకు, అధికారమిస్తూ నాయకుల ఇష్టానిష్టాలకు వదలి వేయడం కన్నా కాంగ్రెస్ నియమావళి సవరించి, సభ్యుల అభిమానాన్ని చూరగొంటూ సంస్థనుబలపరచే వారు ఎంతకాలమైనా ఎదివిలో ఉండగల అవకాశంకల్పించడమే మేలు.

నవసమాజంలో న్యాయవాదులు

(26 వ తేదీ ఎంచిక తరువాయి)

న్యాయపాలన ప్రభుత్వబాధ్యత అనే విషయంలో సందేహంలేదు. ప్రసిద్ధ న్యాయవాదులు,న్యాయమూర్తులు ఎందరో చెప్పినట్లు శాంతిభద్రతల రక్షణకోసం పోలీసు శాఖకు, వ్యాధిచికిత్సకొరకు వైద్యాలయాలకు ఖర్చుచేసినట్లు ప్రభుత్వం తన ధనాగారంనుండి ఈ ఉచితసేవకోసం ఖర్చు చెయ్యాలి. వ్యాజ్యాలవలన ప్రభుత్వం పెద్ద మొత్తం సంపాదిస్తూనే ఉన్నది. ప్రభుత్వం పన్నులమూలంగా ధనసేకరణ చేస్తున్నట్లే కోర్టుఫీజుకూడ వస్తువచ్చే వనరుగా భావిస్తున్నది. బ్రిటిషు పరిపాలనకు పూర్వం న్యాయవివారణకోసం కోర్టుఫీజు వసూలు చేసేవారుకాదు. బెంగాలు రెవ్యులేషను భూమి కలో పేర్కొనబడినట్లు అనవసర వ్యాజ్యాల నివారించటానికి మాత్రమే బ్రిటిషువారు కోర్టుఫీజు విధించారు. మెకాలే దీన్నిగురించి చెబుతూ, 'అత్యంత హాస్యాస్పదమైన భూమిక' అని అన్నాడు. ఇంతటి మహావ్యక్తి వెలువర్చిన అభిప్రాయం దృష్టిలో పెట్టుకొనికాబోలు తరువాత వచ్చిన 1870 సంవత్సరపు కోర్టుఫీజు చట్టంలో భూమిక చేర్చబడలేదు. వసూలు చెయ్యబడుతున్న కోర్టుఫీజు ఎంత ఎక్కువగా ఉన్నదంటే పౌరుడు తనహక్కుల అమలుకోసం చెల్లించే కోర్టుఫీజు సివిలు న్యాయపాలనకు అయ్యే ఖర్చుకేగాక, నేరస్తులను విచారించి దండించటానికి అయ్యే ఖర్చుకుకూడ సరిపోతున్నదని లా కమిషను పేర్కొన్నది.

సివిలు న్యాయపాలనకు అయ్యే ఖర్చుపోగా మిగిలే కోర్టుఫీజు, ప్రభుత్వబాధ్యత అయిన దండపాలనకు అయ్యేఖర్చు మొత్తం చేర్చి జానియుర్లకు స్వశక్తి ఏర్పడేవరకు కొన్నేళ్లు ఇవ్వటానికి ప్రత్యేకింపవచ్చును. జానియర్లలో ఈ సమయంలో పేదబ్రాహ్మణులు, పేదక్షత్రియులు ఉపకారం పనిచేయించవచ్చును. ఉదాహరణకు నిరుపేద దాదాలో, వారి విరుపేద అని రూఢిఅయి, అతడు కోర్టుఫీజు చెల్లించకుండ కేసు దాఖలు చేసుకోవాలని పెట్టుకున్న దరఖాస్తు మంజూరు కావటంతోనే ఆ పని జానియరు లాయరుకు అప్పగించవచ్చును.

న్యాయవాదులు ఉమ్మడి ప్రాక్టీసు చెయ్యాలనే సూచన మంచిదే. అటువంటి ఉమ్మడి ప్రాక్టీసు జానియర్ల పరిస్థితులు మెరుగుపరచటానికి ఎంతవరకు ఉపయోగిస్తుందనేది న్యాయవాదులే యోచించగలరు. న్యాయవాదవృత్తి ఒక కళ అని, మిగిలిన కళలవలెనే వ్యక్తిప్రతిభకు సంబంధించిన దని చెప్పే దృక్పథం పరిశీలిద్దాము. ప్రతి న్యాయవాది పేరుప్రతిష్ఠలు, సంపాదన అతని ఈ కళాభ్యసంమీద ఆధారపడి ఉంటాయి. ఉమ్మడి ప్రాక్టీసులోని భాగస్థులందరు తమ సాధన సంపత్తులలో ఒకే మాదిరిగా ఉండరు కనుక బేధాభిప్రాయాలు, మనఃక్లేశాలు వచ్చే అవకాశం ఉంటుంది. ముందుకు సాగిపోయే వ్యక్తి ఎప్పుడూ తాను ఇతరులను తనతోపాటు ముందుకు లాక్కుపోతున్నట్లు భావిస్తాడు. ఉమ్మడి కుటుంబంలో అర్జనపరుడు మిగిలిన కుటుంబ సభ్యులందరు తనమీద ఆధారపడి ఉన్నారని తలుస్తూనే ఉంటాడు. ఉమ్మడి ప్రాక్టీసులో ఆఫీసువని పూర్తిగా జూనియరుకు అప్పజెప్పి, సీనియరు కోర్టులో వాదిస్తూ, ఎవరి పని, అనుభవాన్నిబట్టి వారికి రాబడి వచ్చేటట్లు చూస్తుంటే ఒకవిధంగా సమస్య పరిష్కారం కావచ్చును.

మన ప్రధాన న్యాయమూర్తి ఇదివరకు చెప్పినట్లు, సంక్షేమరాజ్యపు సాంఘికార్థిక విధానాలు అమలుచేసే ఉద్దేశంతోను, తగ్గులు శీఘ్రంగా పరిష్కారం చెయ్యాలనే ఉద్దేశంతోను భూస్వామి, కవులుదార్ల మధ్య తగాదాల పరిష్కారం ప్రభుత్వం మామూలు కోర్టులకున్న అధికారపరిధి నుండి తొలగించివేసింది. న్యాయం చవుకగాను, తొందరగాను లభించాలనే ఉద్దేశంతో న్యాయసంచాయతీలు ఏర్పరచబడ్డాయి. అయితే ఈ ఆశయాలు ఫలించి నట్లేనా? ఫలిస్తే ఎంతవరకు ఫలించాయి?

వివారణ సంస్థలు ((ట్రిబ్యునల్స్) పనిచేసే లోపభూయిష్ట విధానం, ప్రజలు ఆశించి దగిన న్యాయపాలన ప్రమాణాలలో తగ్గుదల చర్చావిషయాలే. రాష్ట్ర బార్‌కవున్సిలు నూతన భవన ప్రారంభోత్సవ సమయంలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి న్యాయ వివారణ సంస్థలకు ((ట్రిబ్యునల్స్) సంక్ర

శ్రీ పి. జగన్మోహన్ రెడ్డి
(ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి)

మింపచేసిన అధికారాలు తిరిగి కోర్టులకు ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తుందంటూ చేసిన ప్రకటన ముదావహమైనది. ప్రాక్టీసుచేసే న్యాయవాదులనుండి వచ్చే ఒయినదంటే వ్యక్తులే లోపాలు లర్థం చేసుకొని, ప్రతం సక్రమైనచర్య తీసుకొనటం ప్రశంసార్హమైనదే. ఈచర్య సివిలు, క్రిమినలు కోర్టులలోని కక్షిదారులో సమానంగా ప్రజాసేవకానికి ప్రాధాన్యమైన న్యాయం చేకూర్చుటమేగాక అందులో ప్రతిదానిలోను మనదేశంలోని హైకోర్టులవంటి ఉన్నత న్యాయస్థానాలున్నాయి. అంతకుక్రిందిస్థాయిలో ప్రాంతీయ న్యాయస్థానాలున్నాయి. అన్నిటికన్నా క్రింది స్థాయిలోని కోర్టు (ప్రజాస్వామ్యస్థానం (పీపుల్స్ కోర్టు) అంటారు. ప్రజాన్యాయస్థానంలో ఒక న్యాయమూర్తి, ఇద్దరు అఫీసర్లు కేసులను విచారించి తీర్పునివ్వుతారు. ప్రాంతీయ, హైకోర్టులకు న్యాయస్థానాలు తీవ్రమైన నేరాలను విచారిస్తాయి. ప్రజాన్యాయస్థానాల తీర్పులపై అప్పీళ్లను కూడా ఈ ప్రాంతీయ న్యాయస్థానాలు విచారిస్తాయి. ఈ కోర్టుల తీర్పులపై అప్పీళ్లను రాష్ట్ర (రివిజన్) సుప్రీంకోర్టు విచారిస్తుంది. ప్రభుత్వంలో ఉన్నత పరిపాలనా, న్యాయాధికారుల తీవ్ర నేరాలపై ప్రాసిక్యూటర్లు దాఖలుచేసే కేసులను కూడా రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాలు విచారిస్తాయి.

ప్రాసిక్యూటర్—జనరల్ అనేపదవి ఉన్నది. శాసనాలు సమగ్రం, సక్రమంగా అమలు జరిగేట్టు చూడటం ప్రాసిక్యూటర్—జనరల్ నిర్వహించవలసినవిధి. ప్రాసిక్యూటర్—జనరల్ కార్యాలయం ప్రజల నేరాలను న్యాయస్థానాలలో విచారణకు కొనివస్తుంది. ఉన్నత న్యాయవిద్యాసంస్థలలో పట్టభద్రులైనవారు అటార్నీ(న్యాయవాది) వృత్తిలో ప్రవేశిస్తారు. జిల్లా కేంద్రాలైన నగరాలలో న్యాయశాఖ కార్యాలయాలలో ఈ అటార్నీలు పనిచేస్తారు. న్యాయవాదుల ప్రాంతీయ సంఘం (బార్ అసోసియేషన్) ఒక అధ్యక్షుడిని నియమిస్తుంది. సభ్యులు ఎన్నుకొన్న కార్యనిర్వాహక వర్గాలు ఈ సంఘాలను నిర్వహిస్తాయి. బార్ అసోసియేషన్లే క్రమశిక్షణను అమలుజరిపే సంస్థలుగా పనిచేస్తూ, ఆ వృత్తిలోకి ప్రవేశంపై అనుమతించే అధికారాన్ని కలిగి ఉంటాయి. వృత్తిలోనుంచి తొలగించడంలో క్రమశిక్షణచర్యలు గైకొనే అధికారం ఈ బార్‌అసోసియేషన్లకు ఉంటుంది. న్యాయమంత్రిత్వశాఖ న్యాయవాదుల ఫీజును నిర్ణయిస్తుంది. ఆ ఫీజును న్యాయవాదుల సంఘానికి చెల్లిస్తారు. ఆ నిధులలోనుంచి న్యాయవాదులకు ఆ సంఘం వేతనాలు ఇస్తుంది. న్యాయవాదుల సంఘం స్థానిక శాఖలు న్యాయవాదులకు కేసులను కేటాయిస్తుంది.

న్యాయశాస్త్రరంగంలో అపూర్వ ప్రతిభకల 25 మంది సభ్యులతోకూడిన న్యాయశాస్త్రవేత్తల మండలి ఉన్నది. ఈ సంస్థ స్థానిక న్యాయస్థానాల కార్యకలాపాలను చూస్తూ ఉంటుంది. క్రిమినల్ కేసులను పరిశోధించి, వాటి నివారణకు శాస్త్రీయమైన పద్ధతులను సూచించే అపరాధ పరిశోధనాసంస్థ ఉన్నది. నేరం అనేది సామాజిక దుర్లక్షణమనీ, శిక్షించడంద్వారాకాక, శాస్త్రీయ పద్ధతులద్వారా దానిని చక్కబరచవచ్చుననేదే ఈ సంస్థ అంతటికీ ప్రాతిపదిక.

రష్యాలోని విశ్వవిద్యాలయాలు, తదితర విద్యాసంస్థలలో భారత ప్రజల భావనా సంస్కృతులపట్ల ఆసక్తి అధికమవుతున్నది. "లుమంబా విశ్వవిద్యాలయం" అనేపేరుగల స్నేహవిశ్వవిద్యాలయంలో వైద్య, ఇంజనీరింగ్, సాంకేతిక శాస్త్రాలలో ఉన్నతవిద్య నభ్యసిస్తున్న భారతీయ విద్యార్థులు పెక్కుమంది ఉన్నారు. 30 వేలమంది విద్యార్థులకు విద్య గరపుతున్న మహత్తరసంస్థ అయిన మాస్కో విశ్వవిద్యాలయాన్ని మేము సందర్శించాము.

ప్రజలకు వినోదాన్ని చేకూర్చే నాటకశాలలు, జలక్రీడలకు సరస్సులు, ఉద్యానవనాలు ఉన్నాయి. 6 వేలమంది ప్రేక్షకులకు సరిపడే మాస్కో బోల్షాయ్ థియేటర్‌ను మేము సందర్శించాము.

బాలలపట్ల చూపుతున్న ప్రత్యేకశ్రద్ధా సక్తులు మమ్ములను ఆకర్షించాయి. బాలలకు ప్రత్యేకంగా పార్కులు, వినోద కేంద్రాలు ఉన్నాయి. వారి ఆరోగ్యంపట్ల అత్యధికంగా శ్రద్ధవహిస్తున్నారు. వారికి క్రమశిక్షణను అలవర్చడానికి సర్వవిధాల కృషి చేస్తున్నారు.

ఆరు సంవత్సరాలకుపైబడిన వయస్సుగల బాలలు గ్రామప్రక్క పయనీర్ యువజనోద్యమ ఆఫీసులో ఉండగా మేము చూచాము. వారు మాకు అభిమాన పూర్వకంగా స్వాగతం చెప్పారు. మన ప్రధాన న్యాయమూర్తి వారికి భారత బాలలతరపున అభినందనలను తెలిపారు. వారు తమ స్థానాలలో నిలచి కొన్ని నిముషాల సేపు హర్షధ్వనులు చేశారు.

పెక్కు విద్యా, సాంస్కృతిక కేంద్రాలను అక్కడ సందర్శించాము. మేము వెళ్లిన ప్రతిచోటా మమ్ములను ప్రేమాభిమానాలతో ఆదరించారు.

సోవియట్ రష్యాలో నా యాత్రానుభవాలు

సర్వశ్రేష్ఠం,సార్వకాలిక న్యాయమైన ధర్మం లో భారతీయుల విశ్వాసం యుగయుగాలనూ ఎప్పుడూ చదల లేదు. వ్యక్తుల మధ్య వివాదాలలో న్యాయ నిర్ణయం చేయటం ప్రభుత్వ ప్రాథమిక విధులలో ఒకటని ప్రాచీన కాలం నుంచీ మన దేశంలో పరిగణించడం జరిగింది. విభిన్న యుగాలలో న్యాయ పాలనా యంత్రాంగ సంస్థలు వేర్వేరుగా ఉన్నాయి. అయితే వైద్య సంబంధితమైన మన చరిత్రలో శతాబ్దాలతరబడిగా న్యాయనిర్ణయ వ్యవస్థ, న్యాయపాలనే ప్రధాన వ్యాపకంగా కొనసాగుతూనే వచ్చాయి. ప్రపంచంలో ప్రప్రథమం నుంచి కూడా నాగరిక సామాజిక వ్యవస్థలకు ఏదో ఒక రూపంలో న్యాయపాలన అనేది ప్రధానమైన లక్షణంగానే ఉంటూవచ్చింది.

అయితే ఏ న్యాయవిధానమైనా, ఎంత ఉత్తమమైనదైనా, పరిపూర్ణంగా ఉండజాలదనే విషయం గుర్తించకతప్పదు. అందుచేత, వివిధ న్యాయవ్యవస్థలను సరిపోల్చుకొని పరిశీలిస్తూ దేనిలో ఉన్న మంచి అంశాలనైనా సమకూర్చుకోవటం మనది జరుగుతూ ఉండాలి.

శ్రీ పి. సత్యనారాయణరాజు
(ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి)

సోవియట్ యూనియన్ ప్రధాన న్యాయమూర్తి అభ్యాసంపై, గౌరవనీయులైన భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. బి. గజేంద్రగడ్కర్ నాయకత్వాన భారతీయ న్యాయవేత్తల ప్రతినిధివర్గం ఆ దేశాన్ని సందర్శించింది. ఈ ప్రతినిధివర్గంవారు రష్యా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని, అయనతోటి న్యాయమూర్తులను, మాస్కో నగరంలోని న్యాయవాదులను, న్యాయశాస్త్రవేత్తలను, లెనిన్‌గ్రాడ్ నగరంలోను, జార్జియారాష్ట్ర రాజధానినగరంలోను న్యాయమూర్తులు, న్యాయవాదులు మొదలైనవారిని కలుసుకొన్నారు. ఈ సమావేశాలన్నిటిలో సోవియట్ న్యాయవేత్తలు తమ దేశంలోని న్యాయపాలనావ్యవస్థను స్థూలంగా వివరించడం, దానిపై చర్చ జరిగాయి. సోవియట్ రష్యాలోని న్యాయపాలనావ్యవస్థను గూర్చి రెండు వారాలకాలంలో సమగ్రంగా మేము తెలుసుకొన్నామని చెప్పడం కష్టసాధ్యం. సోవియట్ న్యాయవ్యవస్థలో ఇతోధిక పరిశీలనార్హమని తాను భావించిన కొన్ని అంశాలను సమగ్రంగా వివరించే సాహిత్యం అందజేయవలసిందని సోవియట్ అధ్యక్షుడు శ్రీ మిక్యోయాన్‌ను భారత ప్రధాన న్యాయమూర్తి అభ్యర్థించారు. త్వరలోనే దానిని పంపడానికి శ్రీ మికోయాన్ అంగీకరించారు.

సోవియట్ యూనియన్‌లోకెల్లా అత్యున్నతాధికార న్యాయస్థానమైన సుప్రీంకోర్టును సోవియట్ పార్లమెంటు ఐదేళ్ళ కాలపరిమితికి ఎన్నుకొంటుంది. సోవియట్ సుప్రీంకోర్టు ఈ దిగువవిధంగా పనిచేస్తుంది:— సివిల్, క్రిమినల్, 'సైనిక' కేసులను వివారించేందుకు మూడు విభాగాలున్నాయి. ఇవి కాక, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, రాష్ట్ర రిపబ్లిక్‌ల ఉన్నత న్యాయస్థానాల ప్రధాన న్యాయమూర్తులతోకూడిన సమగ్ర న్యాయసభకూడా ఉన్నది. సోవియట్ యూనియన్‌లో ఈ సమగ్ర న్యాయసభ అనేది అత్యున్నత న్యాయాధికారసంస్థ. సోవియట్ సమాఖ్య సుప్రీంకోర్టుకు, సభ్యరిపబ్లిక్కులు ఉన్నత న్యాయస్థానాలు శాసన ప్రతిపాదనాధికారం ఉన్నది. సోవియట్ సోషలిస్టు రిపబ్లిక్కుల సమాఖ్యలో సుప్రీం సోవియట్ లనే పేరు నెలకొన్న పార్లమెంటు అధ్యక్షమండలికి, సభ్యరిపబ్లిక్కుల శాసనసభల అధ్యక్షమండలులకు ఈ న్యాయస్థానాలు శాసనాలరద్దుకు, వాటి సవరణలను సూచించవచ్చును.

సోవియట్ సమాఖ్య సుప్రీంకోర్టు ఒక అధ్యక్షుడు, ఇద్దరు ఉపాధ్యక్షులు, తొమ్మిది మంది సాధారణ న్యాయమూర్తులతోకూడి ఉంటుంది. క్రిందికోర్టుల తీర్పులపై వచ్చే అప్పీళ్ళ విచారణ, శాసనాలకు అన్వయం చెప్పడం అనేవి ఈ న్యాయస్థానం ప్రధానవిధి. సుప్రీంకోర్టు శాసనాలు చెప్పిన అన్వయాన్నే దిగువ న్యాయస్థానాలు అనుసరించవలసి ఉంటుంది. క్రిందికోర్టు లన్నిటి కార్యకలాపాలపై సుప్రీంకోర్టు పర్యవేక్షణ జరుపుతుంది.

సోవియట్ యూనియన్ స్వయంపాలన పరిపత్తికల 15 రిపబ్లిక్కులు ఉన్నవి. అందులో ప్రతిదానిలోను మనదేశంలోని హైకోర్టులవంటి ఉన్నత న్యాయస్థానాలున్నాయి. అంతకుక్రిందిస్థాయిలో ప్రాంతీయ న్యాయస్థానాలున్నాయి. అన్నిటికన్నా క్రింది స్థాయిలోని కోర్టు ప్రజాస్వామ్యస్థానం (పీపుల్స్ కోర్టు) అంటారు. ప్రజాన్యాయస్థానంలో ఒక న్యాయమూర్తి, ఇద్దరు అఫీసర్లు కేసులను విచారించి తీర్పునివ్వుతారు. ప్రాంతీయ, హైకోర్టులకు న్యాయస్థానాలు తీవ్రమైన నేరాలను విచారిస్తాయి. ప్రజాన్యాయస్థానాల తీర్పులపై అప్పీళ్లను కూడా ఈ ప్రాంతీయ న్యాయస్థానాలు విచారిస్తాయి. ఈ కోర్టుల తీర్పులపై అప్పీళ్లను రాష్ట్ర (రివిజన్) సుప్రీంకోర్టు విచారిస్తుంది. ప్రభుత్వంలో ఉన్నత పరిపాలనా, న్యాయాధికారుల తీవ్ర నేరాలపై ప్రాసిక్యూటర్లు దాఖలుచేసే కేసులను కూడా రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాలు విచారిస్తాయి.

ప్రాసిక్యూటర్—జనరల్ అనేపదవి ఉన్నది. శాసనాలు సమగ్రం, సక్రమంగా అమలు జరిగేట్టు చూడటం ప్రాసిక్యూటర్—జనరల్ నిర్వహించవలసినవిధి. ప్రాసిక్యూటర్—జనరల్ కార్యాలయం ప్రజల నేరాలను న్యాయస్థానాలలో విచారణకు కొనివస్తుంది. ఉన్నత న్యాయవిద్యాసంస్థలలో పట్టభద్రులైనవారు అటార్నీ(న్యాయవాది) వృత్తిలో ప్రవేశిస్తారు. జిల్లా కేంద్రాలైన నగరాలలో న్యాయశాఖ కార్యాలయాలలో ఈ అటార్నీలు పనిచేస్తారు. న్యాయవాదుల ప్రాంతీయ సంఘం (బార్ అసోసియేషన్) ఒక అధ్యక్షుడిని నియమిస్తుంది. సభ్యులు ఎన్నుకొన్న కార్యనిర్వాహక వర్గాలు ఈ సంఘాలను నిర్వహిస్తాయి. బార్ అసోసియేషన్లే క్రమశిక్షణను అమలుజరిపే సంస్థలుగా పనిచేస్తూ, ఆ వృత్తిలోకి ప్రవేశంపై అనుమతించే అధికారాన్ని కలిగి ఉంటాయి. వృత్తిలోనుంచి తొలగించడంలో క్రమశిక్షణచర్యలు గైకొనే అధికారం ఈ బార్‌అసోసియేషన్లకు ఉంటుంది. న్యాయమంత్రిత్వశాఖ న్యాయవాదుల ఫీజును నిర్ణయిస్తుంది. ఆ ఫీజును న్యాయవాదుల సంఘానికి చెల్లిస్తారు. ఆ నిధులలోనుంచి న్యాయవాదులకు ఆ సంఘం వేతనాలు ఇస్తుంది. న్యాయవాదుల సంఘం స్థానిక శాఖలు న్యాయవాదులకు కేసులను కేటాయిస్తుంది.

న్యాయశాస్త్రరంగంలో అపూర్వ ప్రతిభకల 25 మంది సభ్యులతోకూడిన న్యాయశాస్త్రవేత్తల మండలి ఉన్నది. ఈ సంస్థ స్థానిక న్యాయస్థానాల కార్యకలాపాలను చూస్తూ ఉంటుంది. క్రిమినల్ కేసులను పరిశోధించి, వాటి నివారణకు శాస్త్రీయమైన పద్ధతులను సూచించే అపరాధ పరిశోధనాసంస్థ ఉన్నది. నేరం అనేది సామాజిక దుర్లక్షణమనీ, శిక్షించడంద్వారాకాక, శాస్త్రీయ పద్ధతులద్వారా దానిని చక్కబరచవచ్చుననేదే ఈ వ్యవస్థ అంతటికీ ప్రాతిపదిక.

రష్యాలోని విశ్వవిద్యాలయాలు, తదితర విద్యాసంస్థలలో భారత ప్రజల భావనా సంస్కృతులపట్ల ఆసక్తి అధికమవుతున్నది. "లుమంబా విశ్వవిద్యాలయం" అనేపేరుగల స్నేహవిశ్వవిద్యాలయంలో వైద్య, ఇంజనీరింగ్, సాంకేతిక శాస్త్రాలలో ఉన్నతవిద్య నభ్యసిస్తున్న భారతీయ విద్యార్థులు పెక్కుమంది ఉన్నారు. 30 వేలమంది విద్యార్థులకు విద్య గరపుతున్న మహత్తరసంస్థ అయిన మాస్కో విశ్వవిద్యాలయాన్ని మేము సందర్శించాము.

ప్రజలకు వినోదాన్ని చేకూర్చే నాటకశాలలు, జలక్రీడలకు సరస్సులు, ఉద్యానవనాలు ఉన్నాయి. 6 వేలమంది ప్రేక్షకులకు సరిపడే మాస్కో బోల్షాయ్ థియేటర్‌ను మేము సందర్శించాము.

బాలలపట్ల చూపుతున్న ప్రత్యేకశ్రద్ధా సక్తులు మమ్ములను ఆకర్షించాయి. బాలలకు ప్రత్యేకంగా పార్కులు, వినోద కేంద్రాలు ఉన్నాయి. వారి ఆరోగ్యంపట్ల అత్యధికంగా శ్రద్ధవహిస్తున్నారు. వారికి క్రమశిక్షణను అలవర్చడానికి సర్వవిధాల కృషి చేస్తున్నారు.

ఆరు సంవత్సరాలకుపైబడిన వయస్సుగల బాలలు గ్రామప్రక్క పయనీర్ యువజనోద్యమ ఆఫీసులో ఉండగా మేము చూచాము. వారు మాకు అభిమాన పూర్వకంగా స్వాగతం చెప్పారు. మన ప్రధాన న్యాయమూర్తి వారికి భారత బాలలతరపున అభినందనలను తెలిపారు. వారు తమ స్థానాలలో నిలచి కొన్ని నిముషాల సేపు హర్షధ్వనులు చేశారు.

పెక్కు విద్యా, సాంస్కృతిక కేంద్రాలను అక్కడ సందర్శించాము. మేము వెళ్లిన ప్రతిచోటా మమ్ములను ప్రేమాభిమానాలతో ఆదరించారు.

ఫైనాన్సు కమిషన్ నివేదిక

ఆగస్టు 15 న సమర్పణ

మద్రాసు, జూలై 26 : ఈ ఏడాది ఆగస్టు 15 నాటికల్లా ఫైనాన్సు కమిషన్ నివేదికను రాష్ట్రపతికి సమర్పించగలమని ఆ కమిషన్ అధ్యక్షుడు డాక్టర్ పి. రాజమన్నార్ నేడిక్కడ వెల్లడించారు.

ఈవరకే తయారైవున్న ఈ నివేదికకు తుదిరూపాలను ఇవ్వడానికిగాను కమిషన్ రేపటి నుంచి ఢిల్లీలో సమావేశమవుతుందని డాక్టర్ రాజమన్నార్ విమానాశ్రయంలో పత్రికా విలేకరులకు చెప్పారు.

శ్రీ శంభుప్రసాద్

విజయవాడ జూలై 26 : ఆంధ్రపత్రిక సంపాదకులు శ్రీ శివలెంక శంభుప్రసాద్ గారు నిన్న ఉదయం మద్రాసునుంచి రైలులో ఇక్కడకు వచ్చారు. చేటి మధ్యాహ్నం ఇక్కడ నుంచి కారులో బయలుదేరి హైదరాబాద్ వెళ్లారు.

లేఖలు

పంచాయతీ నాయకత్వం

ఆర్యా !

కేంద్ర సమాజాభివృద్ధి శాఖామాత్యులు శ్రీ యస్. కె. డే. గారు హైద్రాబాద్‌లో జిల్లా కలెక్టర్లు, జిల్లా పరిషత్, పంచాయతీ సమితి అధ్యక్షుల సమావేశంలో ప్రసంగిస్తూ, జిల్లా అధికారులను జిల్లా పరిషత్ చైర్మన్‌ల పర్యవేక్షణలో ఉంచాలని సూచించేరు. ఇది అతి, విడ్డూరమే గాక, అంతంతగా ఉ

దశలవారీగా భూమి శిస్తుల అభివృద్ధి

—అశోక మెహతా సూచన

శ్రీనగర్, జూలై 24: భూములపై శిస్తుల విధింపును, భూపరిమితిని బట్టి పెంచాలని, అందువల్ల భూమికులైన వ్యవసాయదారుల నుంచి పేద గ్రామీణులకు పంపుల బదిలీయింపు జరుగవచ్చునని, ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షులు శ్రీ అశోక్ మెహతా, నేడిక్కడ జరిగిన సమాజాభివృద్ధి, పంచాయితీరాజ్ సమావేశంలో చెప్పారు.

ధనికుడైన వ్యవసాయదారుడు, తన గ్రామ ప్రజల మిగులు లేదా ధాన్యాలను నిల్వచేసి, అమ్ముకో గలుగుతున్నాడని ఆయన అన్నారు.

సమాజం యొక్క, సంస్థల యొక్క జీవితానికి సంబంధించిన మూల సమస్యలను గురించి ఆయన ప్రస్తావించారు. ప్రస్తుతం ఉన్న పరిమాణంలోని గ్రామాలను ఆర్థికంగా స్వయం సమృద్ధం చేయాలనే వాదనను, గ్రామాలలో విరుద్యోగులుగా వున్నవారికి ఉప వృత్తులను కల్పించటం ద్వారా విరుద్యోగ సమస్య పరిష్కరించాలనే వాదాన్ని ఆయన తిరస్కరించారు.

పంచాయతీరాజ్య సంస్థలు తమ ప్రణాళికలను అమలు జరిపినప్పుడు ప్రతి గ్రామం సమాజ వికాసాన్ని పొందగలదన్న సమాజ వికాసాభివృద్ధి మంత్రిత్వ శాఖ వాదనను శ్రీ మెహతా ఆచరణ సాధ్యంకాదని ఖండించారు.

(పంచాయతీరాజ్య ప్రణాళికను రచించి, వాటిని అమలు పరచడం సమాజాభివృద్ధి ఉద్యమంలో మూడవ దశ అని, అది వాస్తవ ప్రణాళికలో ప్రవేశించనున్నదని ఈ మంత్రిత్వ శాఖ భావిస్తోంది.)

ఈ అమలు జరిపే తతంగం ఆలోచన అంత బాగానే వుంది కాని, ఇది నిజంగా ఆచరణ సాధ్యమవుతుందా ? అని ఆయన ప్రశ్నించారు. 500 మంది కన్నా తక్కువ వుండే గ్రామాలలో (దేశంలోని 5,67,000 గ్రామాలలో ఇలాంటి గ్రామాలు 3,50,000 కి పైగా వున్నాయి) ప్రతి ఒక్కదానికి విద్యుచ్ఛక్తి, రోడ్డు, విద్య, ఆరోగ్య సౌకర్యాలను ఏర్పాటు చేయడం సాధ్యమా ? ఈ గ్రామాలలోని ప్రజల వృత్తులలో మార్పు కల్గించేందుకు కొన్ని వ్యవసాయ పరిశ్రమలను ఈ గ్రామాలలో ఏర్పాటు చేయడం సాధ్యమా ? అని శ్రీ మెహతా ప్రశ్నించారు.

మనం ఈ గ్రామాలలో పరిణామాన్ని పెంచడానికి ప్రయత్నించ వద్దా ? కనీసం రెండువేల మంద్రెయినా వున్న గ్రామాలున్నట్లయితే ఇప్పటికన్నా మరింత పొదుపుగా జీవిత సౌకర్యాలను ఆ గ్రామాలకు అందించవచ్చని, వివిధ వృత్తులకు ఆ గ్రామాలలో అవకాశాలను కలిగించవచ్చని ఆయన అన్నారు.

కొన్ని సీజన్‌లలో వృత్తి కలుగచేసే గ్రామీణ అనుబంధ పనులు గ్రామాలలో అంత ప్రభావాన్ని కల్గించలేదు. కాబట్టి ఇది గ్రామాలలో వున్న నిరుద్యోగ సమస్యకు పరిష్కారం కాదు అని ఆయన చెప్పారు.

వ్యవసాయ రంగంలో వున్న వారిలో చాలా మంది (కొన్ని చిక్కులలో కొన్ని వృత్తులను చేసుకునేవారు), నీటి పారుదల సౌకర్యాలు విస్తృతం కావడంతో అరంగానికి ఎక్కువైపోతారన్న భయాన్ని శ్రీ మెహతా వ్యక్తం చేశారు. గ్రామాలలోని అదనపు మానవ సంపదలో వికాస్ ఫౌజ్ లాంటి జాతీయ సంస్థను ఏర్పాటు చేసే విషయాన్ని గూర్చి శ్రీ మెహతా ప్రస్తావించారు.

షెడ్యూలు కులాలు, తరగతుల వారి ఆర్థికాభివృద్ధి, విద్య సౌకర్యాలను కలిగించే ఒక కార్యక్రమంతోపాటుగా శ్రీ మెహతా పై చెప్పిన జాతీయ సంస్థ ఏర్పాటు గురించి కూడా చెప్పారు.

దేశంలో ఆర్థిక పరిస్థితిని అభివృద్ధిచేసి, అభివృద్ధి ఫలితాలను ప్రజల కందరికీ పంచిపెట్టేందుకుగాను దేశంలో సామ్యవాద సమాజాన్ని సృష్టించే విషయంలో శ్రీ మెహతా తన నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

ప్రభుత్వ రంగాన్ని విస్తృతం చేసినందువల్ల కాని, సాంఘిక సంక్షేమ కార్యక్రమాలపై పెద్ద మొత్తాలను ఖర్చు చేసినందువల్లకాని, ఇలాంటి సమాజం ఏర్పడదు. దీనికి కొత్త రకం ఆశయాలు కొత్త రకం జీవన విధానం, కొత్త రకం కార్యాచరణ అవసరం.

—:o:—

గాంధీ శతజయంతి నిర్వాహక సంఘం

ఆగస్టు 28 న ప్రథమ సమావేశం ఏర్పాటు

న్యూఢిల్లీ, జూలై 25 : గాంధీ శతజయంతి ఉత్సవాల నిర్వాహక జాతీయసంఘం ఆగస్టు 28 న తొలిసారిగా సమావేశమవుతుంది.

1969 లో గాంధీజీ శతజయంతి ఉత్సవాలు జరుగుతాయి. 51 మంది సభ్యులతో ఏర్పాటైన జాతీయసంఘానికి రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ అధ్యక్షులు.

ఈ సంఘంలో ఉపరాష్ట్రపతి, ప్రధాన మంత్రి, కేంద్ర మంత్రులు, రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులు.

—:o:—

రావల్పిండి, జూలై 25: కరాచీలోని ఓడరేవు పట్టణంలోని దిరన్ ఖిరాలోపలికి జపాన్ బల్కు చేసిన యత్నాలు రెండుసార్లు విఫలమైనవి.

ఈ ఓడలో ఎక్కి 24,700 అమెరికన్లు. జపాన్‌లోనికి వెళ్లిపోవాలని యత్నం చేసిన మందుకోసం రిపబ్లిక్‌కి తరలిస్తున్నారు.



న్యూజిలాండ్‌లోని ఆక్‌లాండ్ నగరంలో ఉన్న కారాగారానికి ఖైదీలు ఈ నెల 20 వ తేదీన నిప్పుపెట్టారు. ఒక బ్యాంకు దోపిడి నందర్భంగా నిరాకరణలోవున్న ఇద్దరు ఖైదీలు ఒక వార్డరులో కలియబడడంవల్ల అల్లరి జరిగింది. ఖైదీలు తప్పించుకోవిపోవడానికి యత్నించారు. కాని, వారి ప్రయత్నం ఫలించలేదు. నిప్పు పెట్టారు. కారాగారం పూర్తిగా బుగ్గయింది.

రాష్ట్రాలలో వరద నివారణ చర్యలు

పరిస్థితి నిరుటికంటె మెరుగు

న్యూఢిల్లీ, జూలై 25:

గత సంవత్సరంలో సంభవించిన వరదల అనుభవం దృష్ట్యా ఈ ఏడు వరదల నివారణకు కేంద్ర నీటిపనరులు, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి సూచించిన చర్యలను రాష్ట్ర ప్రభుత్వాలు అమలు జరిపాయి. మరికొన్ని సందర్భాలలో ఈ నివారణ చర్యలు ప్రారంభమైనవని అధికార ప్రకటన పేర్కొంటున్నది.

1964 లో వరదలవల్ల 48 కోట్ల రూపాయలమేరకు నష్టం వాటిల్లినది. 40 కొట్ల 75 లక్షల రూపాయల మేరకు పంటలు ధ్వంసమైనవి. 639 మంది మరణించారు. 126 లక్షలమంది ప్రజలు నిర్వాసితులైనారు.

ఈ సంవత్సరం ఇంతవరకు అస్సాం, బీహార్, రాజస్థాన్‌లో వరదలు సంభవించాయి. మొత్తంమీద గతసంవత్సరంకంటే నేడు పరిస్థితి చాలా మెరుగు.

తృతీయప్రణాళికాంతానికి వరదల సమస్యలు 25 శాతంమేరకు పరిష్కారం కాగలవు. తదుపరి ప్రణాళికలో ఆ సమస్యను పూర్తిగా పరిష్కరించవలసి ఉన్నది.

శాశ్వతంగా వరదలనివారణకై కొన్ని ప్రాంతాలలో ఈ సమస్యను పరిశీలించడం జరుగుతున్నది. అందుకై నిపుణుల బృందాలను ఏర్పాటుచేయడం జరిగింది. ఢిల్లీ పరిసర ప్రాంతాలలో మురుగునీటి పారుదల సమస్యపై ఒక బృందం నివేదిక సమర్పించింది. ఇప్పుడా నివేదిక కేంద్రప్రభుత్వ పరిశీలనలో ఉన్నది.

ఆంధ్రప్రదేశ్‌లోని ఉప్పుటేరు, కృష్ణా, గోదావరి డెల్టాప్రాంతం, బ్రహ్మపుత్రానదీ లోయలు, బీహార్, రాజస్థాన్, పంజాబ్, ఉత్తరప్రదేశ్‌లోని వివిధ నదుల సమస్యలను నిపుణులబృందాలు పరిశీలిస్తున్నాయి.

—:o:—

రుమేనియా కమ్యూనిస్టు పార్టీలో మార్పులు

అధ్యక్ష వర్గంనుంచి ఇద్దరు ప్రముఖుల తొలగింపు

బుఖారెస్ట్, జూలై 25 : రుమేనియా కమ్యూనిస్టుపార్టీ ఉన్నత విధాన నిర్ణాయక సంస్థనుంచి ఇద్దరు ప్రముఖ నాయకులను తొలగించి, అధికారాన్నియాచరిస్తూ, పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ నికోలే సీసెస్కూను మరి ఆరుగురికి అప్పగించారు.

పార్టీ లధ్యక్షవర్గం నుంచి తొలగించబడిన శ్రీ పీటర్ బోరిలా, శ్రీ అల్కాండ్రూ మిఫిఆరోవిచ్‌లను కొత్త కార్యవర్గం సభ్యులుగా ఎన్నుకున్నారు. కొత్త కార్యవర్గం రుమేనియా మధ్యన్ని రుమేనియా కమ్యూనిస్టుపార్టీ మహాసభ మొన్న ఆమోదించింది. 15 మంది సభ్యులుగల కొత్త కార్యవర్గం విధులను గురించి అధికారయుతంగా వివరించడం జరుగలేదు. అయితే అందులో ప్రముఖవ్యక్తులుండడం చేత, రుమేనియా ఆర్థిక ప్రణాళిక లమలు బాధ్యతను కార్యవర్గానికి అప్పగించి వుండవచ్చునని భావిస్తున్నారు.

కమ్యూనిస్టు ఉద్యమంలో సమైక్యం అవశ్యకత

నిన్నటిదో బుఖారెస్ట్‌లో ముగిసిన రుమేనియా కమ్యూనిస్టుపార్టీ మహాసభలో, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం సమైక్యాన్ని పరిరక్షించవలసిన అవశ్యకత, ప్రధాన చర్చనీయాంశమైనదని పరిశీలకులు అంటున్నారు. అయితే చైనా—రష్యాల మధ్య సామరస్యాన్ని సాధించడానికి మహాసభ ఏదైనా మార్గాన్ని కనుగొన్నదీ లేదీ ఇప్పుడప్పుడే చెప్పడం కష్టమని వారు అంటున్నారు.

చైనా ప్రతినిధివర్గం నాయకుడు పెంగ్ సియావోపింగ్ స్వదేశానికి తిరిగివెడుతూ మాస్కోలో కొంతకాలం ఆగగలరని, సోవియట్ నాయకులతో చర్చలు జరపగలరని ఈ వర్గాలవారు తెలిపారు.

కచ్ యుద్ధవిరమణ ఒప్పందం

సవాలుచేస్తూ రిట్ వేయడానికి గుజరాత్ జనసంఘం నిర్ణయం

అహమ్మదాబాద్, జూలై 25 : కచ్ యుద్ధ విరమణపై పాకిస్తాన్‌తో భారత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాన్ని సవాలు చేయడానికి గుజరాత్ హైకోర్టులో రిట్ వేయడానికి గుజరాత్ జనసంఘం కార్యవర్గ సమావేశములో నేడు నిర్ణయించారు. రిట్ ఎప్పుడు దాఖలుచేసేదీ పేర్కొనలేదు.

కచ్ సరిహద్దులను పరిరక్షించడంలో రాష్ట్రప్రభుత్వం విఫలమయినందుకు శాసన సభలో ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించడానికి నిర్ణయించారు. ఈ సందర్భంలో ప్రతిపక్షాల సహాయాన్ని కోరారు.

బడుగు దేశాలకు ఇతోధికంగా ఋణాలు

సహాయక రాజ్యాల అంగీకారం

పారిస్, జూలై 25: ఆసియా, ఆఫ్రికా, దక్షిణ అమెరికాలలోని వర్ధమాన దేశాలకు సులభ పద్ధతిని ఇతోధికంగా ఋణసహాయం చేయడానికి పారిశ్రామికంగా సంపన్నమైన ఇచ్చే రాజ్యాలు అంగీకరించాయి.

ఆర్థిక సహకారం అభివృద్ధి వ్యవహారాల సంస్థకు చెందిన అభివృద్ధి కార్యకలాపాల సహాయక సంఘం గత రెండు రోజులుగా జరిపిన సమావేశానంతరము నిన్న ఇక్కడ వెలువడిన అధికార ప్రకటనలో ఈ విషయం పేర్కొన్నారు.

వచ్చే మూడు సంవత్సరాల కాలంలో ఈ సహాయకసంస్థ సభ్యదేశాలు ఋణ సహాయంలో సులభ పద్ధతులను ప్రవేశపెడతాయి. 25 సంవత్సరాల గడువు, ఆపైన ఏడేండ్ల అదనపు వ్యవధి, 3 శాతం లేక అంతకు తక్కువ వడ్డీరేటుపై ఋణ సహాయం అనే లక్ష్యంతో వారు కృషిచేస్తారు.

అధికారపూర్వకంగా చేసే సహాయంలో 70 శాతం మేరకు గ్రాంటుల రూపంలో మంజూరుచేయకుండా ఉన్న సభ్యదేశాలు ఇకపై 80 శాతంమేరకు సులభపద్ధతులపై ఋణాలుగా ఇవ్వాలని ఈ సమావేశం సిఫార్సు చేసింది.

ఈ అదనపు సహాయాన్ని విరాళాలు లేక తక్కువ వడ్డీ, దీర్ఘకాల వ్యవధికల ఋణాల రూపంలో చేయాలని సమావేశం సూచించింది.

వర్ధమాన దేశాల ఋణ భారం విపరీతంగా పెరిగినదని సమావేశము గుర్తించినట్లు అధికార ప్రకటన పేర్కొంటున్నది. ఈ సరళిని మార్చివేయని పక్షంలో వర్ధమాన దేశాలలో పేదవాటికి లభించే సహాయం క్రమేణా క్షీణించగలదని ప్రకటన పేర్కొన్నది.

—:o:—

యుగోస్లావియాలో శాస్త్రికి శాకాహారం ఏర్పాట్లు

బెల్‌గ్రేడ్, జూలై 25 : భారత ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి జూలై 28 వ తేదీనుంచి నాలుగురోజులపాటు యుగోస్లావియాలో అధికారపూర్వకంగా పర్యటించనున్నారు. ఈ పర్యటన సందర్భంగా శ్రీ శాస్త్రి శాకాహారభోజనపుటలవాట్లకు ఎలాంటి భంగం కలుగకుండా వుండడానికి యుగోస్లావ్ అతిథ్యమర్యాదలశాఖవారు అసాధారణమైన శ్రద్ధను తీసుకొంటున్నట్లు పి. టి. ఐ. విలేఖరి వ్రాస్తున్నారు.

కనీసం గుడ్లు, మత్స్యాహారాన్ని కూడా తీసుకోని శ్రీ శాస్త్రి, ఆయన సతీమణి శ్రీమతి లలితాదేవిగార్ల ఆహారపుటలవాట్లను గురించి యుగోస్లావ్ అధికారులు ఇక్కడి భారత రాయబార కార్యాలయంద్వారా విస్తృతంగా వాకబుచేసి తెలుసుకొంటున్నారు.

ప్రధానంగా మాంసాహారులైన యుగోస్లావ్ ప్రజలు గుడ్లను, మత్స్యాలను తమ శాకాహార భోజనంలో ఒక భాగంగా పరిగణిస్తారు. శ్రీ శాస్త్రి, 19 మంది సభ్యులుగల ఆయన బృందంలోని మరి తొమ్మిది మంది కేవలం కాయగూరలను మాత్రమే భుజించేవారు కావడంతో, యుగోస్లావియన్లకు పెద్ద సమస్య ఎదురయింది. అయినప్పటికీ అతిథులకు సంతృప్తికలిగించేవిధంగా ఏర్పాట్లను చేయడానికి అతిథ్యమర్యాదలశాఖ తీవ్రంగా కృషిచేసింది.

విబంధరాజ్యాల అధినాయకసభ సందర్భంగా కయిరోలో జరిగిన లోటుపాట్లను ఆ శాఖ గుర్తించింది. అలాంటి లోపాలు పునరావృతం కాకుండా చూడడానికి వారు ఆతృతచెందుతున్నారు.

ప్రధాని శాస్త్రికోసం తయారుచేయదగు వంటకాలను గురించి అతిథ్యమర్యాదల శాఖకు చెందిన ఒక వనిత ఇక్కడివుంటున్న ఒక భారతీయ గృహిణిని అడిగి తెలుసుకొంటున్నది.

శ్రీ శాస్త్రి విదేశపర్యటనల సమయంలో ఆయన సతీమణి శ్రీమతి లలితాదేవికి తన భర్త భోజనవసరాలను గురించి స్వయంగా శ్రద్ధతీసుకొనే అలవాటున్నందువల్ల యుగోస్లావ్ వంటపనివాళ్ళకు అంత కష్టం వుండబోదు.

ఇక్కడ దొరకని మసాలా దినుసులను తెచ్చుకోవలసిందిగా భారతీయ బృందం వారిని ప్రత్యేకంగా కోరడం జరిగింది.

ధాన్య సేకరణలో గుత్తాధికారాలు

—టి. టి. కె. సూచన

బెంగుళూరు, జూలై 25: "భవిష్యత్తులో కష్టసమయంలో ధాన్యాల ధరలను అదుపులో పెట్టాలంటే ధాన్య సేకరణలో ప్రభుత్వం గుత్తాధికారం చేపట్టక తప్పదని అనుభవంవలన గ్రహించాము. ఈ సేకరణ పెద్ద ఎత్తున జరగాలి." అని ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ఎ. ఐ. సి. సి. ఏఖ్యులకు అందజేసిన వివేదికలో చెప్పారు.

ఆహార పరిస్థితి గురించి ఆర్థిక మంత్రి తయారు చేసిన నివేదికలో దేశంలో ఆహార ధాన్యాల సేకరణ, ఎగుమతులు ఈ సంవత్సరం ఎక్కువైనవని తెలియజేయబడింది. ఈ విషయంలో ఉదాసీనత తగదు. కొన్నిచోట్ల బియ్యం ధరలు పెరుగుతున్నట్లు వార్తలు అందుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించిన గరిష్ట ధరలకు మించి కొన్ని రాష్ట్రాలలో ధాన్యం అమ్మబడుతున్నట్లు వార్తలు అందుతున్నాయి. గత కొద్ది వారాలుగా పంజాబులోని ఆ చుట్టుపట్ల ప్రాంతాలలోనూ గోధుమ ధరలు పెరిగిపోతున్నాయి.

ధాన్యం లోటు తప్పదు

మన ప్రణాళికలలో వ్యవసాయానికి ఎంతటి ప్రాముఖ్యత యిచ్చినా ఎప్పటికప్పుడు ధాన్యంలో లోటు తప్పదేమానని ఆర్థిక మంత్రి నివేదికలో అనుమానం వ్యక్తం చేశారు. అందుచేత ఆహార విధానంలో సమగ్రమైన దీర్ఘకాలిక ప్రణాళికను తయారుచేసి అమలు జరపాలని ఆయన సూచించారు.

జాతీయఆహారవిధానం ఒకదానిని ఏర్పాటుచేసి అమలు చేయటం ఎంతో ముఖ్యం. అధికోత్పత్తికి అధిక ప్రాధాన్యం యివ్వాలి. ప్రస్తుతం దేశంలో ఎరువుల ఉత్పత్తి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. కొన్నింటిని విదేశాలనుండి దిగుమతి చేసుకొంటున్నాం. అయితే ఆహార ధాన్యాల పంపిణీ విధానం బహు జాగ్రత్తగా ఆలోచించి నిర్ణయించవలసివున్నది. తప్పని సరిగా వుంటున్న ఈ లోటువలన ఆహార పందలాలను రద్దు చేయటం కుదరదు. కొందరి దురాశ కారణంగా పెరిగే ధరలను అరికట్టడానికి ఇవి ఎంతో అవసరం.

మార్కెట్‌లో ఆహార ధాన్యాలపై ప్రభుత్వానికి తగినంత ఆధిపత్యం లేకపోతే భవిష్యత్తులో ధరలను అదుపు చేయడం కుదరదు.

ద్రవ్యోల్బణ విధానాలు

ప్రభుత్వం బడ్జెట్, పరపతి విధానాలను గురించి శ్రీ కృష్ణమాచారి తన వివేదికలో ప్రస్తావిస్తూ ఇక ద్రవ్యోల్బణ విధానాలకు ఎంతమాత్రం అవకాశం లేదన్నారు. సహేతుకమైన స్థాయిలో ధరల స్థిరీకరణను సాధించడానికిగాను నాల్గవ పంచవర్ష ప్రణాళికలో కూడా ద్రవ్యోల్బణ విధానానికి చోటివ్వకుండా వ్యవహరించడం మంచిదన్నారు.

అందువల్లనే, నాల్గవ పంచవర్ష ప్రణాళిక ఎంతగా ఉండాలనేది నిర్ణయించేటప్పుడు, మనకు అందుబాటులో ఉన్న వనరులను వాస్తవిక దృష్టితో అంచనావేసుకోవాలని, కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు కలసి సమిష్టిగా సమకూర్చగల అదనపు నిధులనుకూడా అంచనా వేయాలన్నారు.

ఇంతవరకు ప్రభుత్వం ఆర్థికంగా తీసుకున్న చర్యలను పర్యాలోకనచేస్తూ, ఈ ఏడాది మార్కెట్‌లో పరపతి తగ్గుదల అనేదిగల ఏడాదికంటే (38కోట్ల రూ.) ఈఏడాది (40 కోట్ల రూ.) ఎక్కువగా ఉందని వివరించారు. పరపతి మార్కెట్ కటువుగా ఉందనే ఫిర్యాదును గురించి ప్రస్తావిస్తూ, గత ఏడాదివలె ఇప్పుడు బోగస్ హుండీలు, ఖాతాలకు ఎక్కని మొత్తాలు ఈ ఏడాది అందుబాటు కాకుండా తీవ్ర చర్యలు తీసుకున్నందున ఈ ఫిర్యాదులు వినవస్తున్నట్లు చెప్పారు. ఖాతాలకు ఎక్కని మొత్తాలు అనేవి వ్యాపార రంగాన్ని నైతికంగా దెబ్బతీయడం సంగతి అలా ఉంచి, ఆర్థిక వ్యవస్థను అది అస్వస్థతకు గురిచేస్తుంది గనుక, ఈ మొత్తాలను బయటకు లాగడానికి పట్టుదలతో ఇంకా కృషిచేయవలసి ఉందన్నారు. అయితే బ్యాంకులకు బయట లభించే పరపతి వనరులు తగ్గుతున్న కొలదీ నిర్ణీతమైన పద్ధతిలో పరపతి విధానంపై విధించిన ఆంక్షలను తగ్గిస్తూ రావలసిన అవసరము కలదన్నారు.

ఆదాయాల విధానాన్ని గురించి ప్రస్తావిస్తూ జీవితావసర వస్తువులకు వెంటనే గిరాకీ తగలని విధంగా వేతనాలు—ఆదాయాలు పెంచవలసిన అవసరముకలదన్న అభిప్రాయం ప్రకటించారు. ఇందుకు సంబంధించిన వనరులు, సాధ్యమైనంతవరకు రిజిస్టర్ అయిన తర్వాత ఇచ్చే సదుపాయాలు, సేవింగ్స్ సర్టిఫికేట్ వగైరాల రూపంలో, కొంతకాలము మీద కుటుంబ అభ్యున్నతిని సమకూర్చగల ఏర్పాట్ల రూపంలో ఉండలేకనా, మార్కెట్‌లో వెంటనే జీవితావసర వస్తువులు గిరాకీని పెంచి, పరిస్థితిని క్లిష్టం ఉంచి, చేసేదిగా ఉండకూడదన్నారు.

దేశంలో పారిశ్రామిక వేతనాలనేవి ఆదాయాలలో స్వల్ప విస్తృతిగా ఉన్నమాట నిజమేనని శ్రీ కృష్ణమాచారి అంగీకరిస్తూ ఇందులో ఉత్పత్తి వ్యయాన్ని పెంచే రకానికి చెందిన ద్రవ్యోల్బణ ప్రమాదంకూడా కలదని, ప్రపంచ మార్కెట్లలో భారత్ సరుకులు పోటీకి నిలవగలగడమనేది దృష్టిలో ఉంచుకుని ఈ పరిణామ నివారణకు కృషి చేయాలని అన్నారు.

వ్యవసాయపు పంటలకు మద్దతు ధరలు ఇవ్వడాన్ని గురించి ప్రస్తావిస్తూ ప్రధానమైన ఆహార ధాన్యాలకు, చెరుకు వగైరాలకు మద్దతు ధరలను హెచ్చుగా [illegible] సాధ్యపడదని, వీనిని బట్టి ధరలు వేతనాలు కూడా పెరిగిపోవడము తప్పనిసరి అన్నారు. ప్రతి—జనుపనారకు ధర నిర్ణయంలో ప్రపంచ మార్కెట్లలోని ధరవరులనుకూడా గమనించి, భారత సరుకుల ధరలు హెచ్చుగా లేకుండా పోటీకి నిలిచేటట్టు చూడాలన్నారు.

ధరల కంట్రోలు విధానాన్ని గురించి ఆర్థికమంత్రి వివేదికలో ప్రస్తావిస్తూ అత్యవసర వస్తువులు, కొరతగా ఉన్న సరుకుల పంపిణీకి కేవలము మార్కెట్ వ్యవస్థ మీదనే ఆధారపడి ఉండలేమన్నారు. ధరలకు ప్రోత్సాహం— అపరోధం అనే విధానాలను సమన్వయంగా అమలు జరుపవుతూ 'కంట్రోల్సు'మీద ఆధారపడవలసిన స్థితిని తగ్గించుకుంటూ రావాలన్నారు.

క్లిష్టంగా ఉన్న విదేశమారక ద్రవ్యం పరిస్థితిని గురించి ఆర్థికమంత్రి ప్రస్తావిస్తూ, ఒక జాతిగా ఉన్న అవసరాలు—అందుబాటులో ఉన్న వనరుల వాడకంలో సందర్భాన్నిబట్టి విదేశద్రవ్య నిధులను వినియోగించడంతప్పనిసరి అయినప్పటికీ, ఆ విధానం చిరకాలం కొనసాగడానికి, పీలువడదని అన్నారు. కనుక విదేశమారకద్రవ్య సమస్య ఆనేదానికి, అందుబాటులో ఉన్న వనరులకు అనుగుణ పథకాలు వగైరాల కుదింపుచేసుకొనడం ఒక్కటే మార్గమన్నారు. ఇక ముందుపెట్టే పెట్టుబడులన్నీ దిగుమతులను తగ్గించి, ఎగుమతులను పెంచగల పరిశ్రమలకు వినియోగించడం అవసరమని స్పష్టంచేశారు.

"గతంలో అనుభవాలు స్పష్టంగా ఉన్నాయి. ఈ అనుభవాల దృష్ట్యా భవిష్యత్తును స్పష్టంగా రూపొందించుకోవాలి" అంటూ ఆర్థికమంత్రి తన వివేదికను పూర్తిచేశారు.

రాష్ట్ర ప్రభుత్వాలచే ఋణాల సేకరణ

కేంద్ర ఆర్థికమంత్రి సూచన

బొంబాయి, జూలై 25: వనరులను సమీకరించగలిగిన మేరకు మాత్రమే బహిరంగ ఋణాలు జారీ చేయవలసిందని తాను రాష్ట్ర ప్రభుత్వాలకు సలహా ఇచ్చినట్లు కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడిక్కడ పేర్కొన్నారు. తాము సేకరించిన ఋణాలలో పూర్తికాని భాగం రిజర్వుబ్యాంకు చెల్లించగలదనే భావనతో చేయవద్దని తెలియజేసినట్లు కూడా ఆయన తెల్పారు.

రిజర్వు బ్యాంకు ఇష్టాగోష్ఠి సమావేశంలో శ్రీ కృష్ణమాచారి ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలు అధ్యయన భావిలో చేసే బహిరంగ ఋణాలకు రిజర్వు బ్యాంకు పెట్టుబడి పెట్టదని కేంద్ర ప్రభుత్వం కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేసిందన్నారు.

రిజర్వ్ బ్యాంకునుంచి ఋణాల పెట్టుబడు అను ఆశించవలదని తాను రాష్ట్ర ప్రభుత్వాలకు ఒక సర్క్యులర్ పంపినట్లు ఆర్థిక మంత్రి చెప్పారు.

ఋణాలు సేకరించవలదని తాను రాష్ట్రాలకు సలహా యివ్వలేదని శ్రీ కృష్ణమాచారి అన్నారు. తమకు లభ్యమయిన పద్ధతులలో మాత్రమే వాటిని సేకరించవలసిందని రాష్ట్రాలను తాను కోరాని శ్రీ కృష్ణమాచారి తెల్పారు. ఋణాల సేకరణకు ఆగస్టు ఆఖరు లేదా సెప్టెంబర్ ప్రారంభంలో మార్కెట్‌లోకి రాగలరని తాను భావిస్తున్నట్లు ఆయన చెప్పారు.

మరి కొన్ని ప్రశ్నలకు ఆర్థిక మంత్రి సమాధానమిస్తూ తమ రాష్ట్ర ప్రణాళికలకు పెట్టుబడులు సమకూర్చుకొనగల శక్తి ముఖ్యమంత్రులకు గలదని ఆర్థికమంత్రి వివరించారు.

లైంగిక నేరాలు మత్తు పదార్థాలు

—కిన్సే కొత్త నివేదిక

న్యూయార్క్, జూలై 26 : లైంగిక నేరాలకు మత్తు పదార్థాలు, అశ్లీల సాహిత్యం ప్రేరణలు కావడమనేది చాలా అరుదు అని త్వరలో వెలువడనున్న కిన్సే పరిశోధన కొత్త నివేదిక పేర్కొంటున్నది.

"మత్తు పదార్థాలకు అలవాటు పడిన లైంగిక నేరస్థుడు" లేక "లైంగికోన్మత్తుడై మత్తు పదార్థాలకు అలవడిన వ్యక్తి" అనేవి కేవలం కట్టుకథలేనని 923 పేజీలతో కూడిన ఈ పరిశోధనా నివేదిక స్పష్టం చేస్తున్నది. వివిధ నేరాలపై కారాగార శిక్ష అనుభవిస్తున్న 1366 మంది నేరస్థుల మనస్తత్వ పరిశీలన ఈ వివేదికకు ప్రాతిపదిక.

1941 నుంచి 1955 వరకు డాక్టర్ అల్ఫ్రెడ్ కిన్సే, ఆయన సిబ్బంది ఈ పరిశోధనలు జరిపారు. డాక్టర్ కిన్సే 1956లో మరణించారు.

ఈ నెల 28న ఈ వివేదిక వెలువడనున్నది. "హార్పర్ అండ్ రో" అనే సంస్థ ఈ గ్రంథాన్ని ప్రచురిస్తున్నది.

లైంగిక నేరాలలో మద్యం ప్రముఖ పాత్ర వహిస్తున్నట్లు ఈ వివేదిక తెలుపుతున్నది. అందులో ఇంకా ఈ క్రింది విశేషాలు కూడా ఉన్నాయి :

బాలికలను బలప్రయోగంతో మానభంగం చేసిన, అందుకు యత్నించిన వారిలో నూటికి72మంది ఆనేరాలు చేసిన సమయంలో మద్య ప్రభావంలో ఉన్నామని అన్నారు. వారిలో 10సంవత్సరాలకు పైబడిన బాలికలను మానభంగం చేసిన వారు 54 శాతం వరకు ఉన్నారు.

లైంగిక నేరాలు చేసిన వారిలో ఎత్యేకించి చిన్న పిల్లల మానభంగం చేసిన వారిలో అధిక సంఖ్యాకులు, తామా నేరాలు చేసినప్పుడు నిషా లో ఉన్నట్లు పేర్కొన్నప్పటికీ, అంతకు పూర్వం వారికి గల విపరీత వాంఛలను ప్రకోపించ చేయడం మినహా మద్య ప్రభావం అధికంగాలేదు.

లైంగిక ప్రవర్తనకు సంబంధించిన చట్టాలను దిగువ పేర్కొన్న రెండు తరహాలనేరాలకు పరిమితం చేయడం ద్వారా ఈ సమస్యను చాలా వరకు పరిష్కరించవచ్చు.

వయస్కులైన వారు చిన్న పిల్లలను బెదిరించి, బల ప్రయోగంతో తమ లైంగిక వాంఛను తీర్చుకోవడానికి యత్నించడం, బహిరంగంగా లైంగిక కార్యకలాపాల వల్ల అసభ్యంగా ప్రవర్తించడం అనేవి రెండు రకాలుగా నివేదిక పేర్కొన్నది.

—:o:—

గూఢచారి విమానాలపై రష్యా, చైనా తగాదా

బెర్లిన్, జూలై 23 : "గూఢచారి విమానాల" రాకపోకల గురించి రష్యా చైనాలు మధ్య మరో కొత్త వివాదం తలెత్తుతున్నది.

దవుత్యమార్గాల తదితర పద్ధతులద్వారా చైనాను గురించిన సమాచారం సేకరించే అవకాశం లేకుండా పోవడముతో చోదకుడు లేకుండా ఎయిరించే విమానాలద్వారా చైనాలో సైనిక స్థావరాల పారిశ్రామిక కేంద్రాలు, సైనిక దళాల సంచలనం గురించి రష్యా ఫొటోలను సేకరిస్తున్నదని కమ్యూనిస్టువర్గాలద్వారా తెలుస్తున్నది.

పెకింగ్‌కు రష్యా చర్యలవల్ల తీవ్ర ఆగ్రహం కలిగిందికాని, సోవియెట్ విమానాలు గంటకు రెండువేల మైళ్ల వేగంతో ఎయిరించే రకానికి చెందినవి కావడంతో ఏమి చేయలేకపోయింది.

ప్రపంచ బ్యాంకు ఋణ వినియోగంలో వైఫల్యం

న్యూఢిల్లీ, జూలై 25:

ప్రయివేట్ రంగంలో బొగ్గు పరిశ్రమ అభివృద్ధికి ప్రపంచ బ్యాంకు యిచ్చిన ఋణంలో కోటి రూపాయలను తిరిగి బ్యాంకుకు యిచ్చివేయడానికి భారతప్రభుత్వం నిశ్చయించింది

1965—సెప్టెంబర్‌తో ముగియనున్న నాలుగు సంవత్సరాల కాలంలో ఋణంలో దాదాపు సగం మొత్తాన్ని వినియోగించడంలో బొగ్గు పరిశ్రమ విఫలమైనందువల్ల ప్రభుత్వం ఈ నిర్ణయానికి వచ్చింది.

ప్రపంచ బ్యాంకు, దేశంలో బొగ్గు పరిశ్రమ అభివృద్ధికోసం 1961 అగస్టులో 16.67 కోట్ల రూపాయలను మంజూరు చేసింది.

విలేఖరి బహిష్కరణ

సైగోన్, జూలై 24 : సైగోన్‌లోని చైనీస్ ఎత్రికా వి

20 లక్షల ఎకరాల్లో కొత్తరకం వరి

ఎకరానికి దాదాపు 8 వేల పౌనుల దిగుబడి రాగలదని నిపుణుల అంచనా

న్యూఢిల్లీ, జూలై 26 :

1966వ సంవత్సరం ఖరీఫ్ సీజన్ నుంచి దాదాపు 20 లక్షల ఎకరాలలో 'తైచుంగ్ నేటివ్-1' అనే కొత్త రకం వరిని పండించాలని ప్రతిపాదించడం జరిగింది.

ఈ కొత్త రకం వరి విత్తనాలను ఫిలిప్పీన్స్ నుంచి దిగుమతి చేసుకొనడం జరిగింది. ఈ కొత్తరకం వరి ఎకరానికి సరాసరి ఏడువేల పౌన్ల వంట పండుతుంది. దేశంలో ఇతర మేలు రకం వరి వంటకన్నా ఇది 90 శాతం పైనే అదనపు వంటను యిస్తుంది.

ఫిలిప్పీన్స్‌నుంచి దిగుమతి చేసుకొన్న ఈ కొత్తరకం వరి విత్తనాలను ప్రస్తుత సీజన్‌లో దేశంలో అభివృద్ధి చేయడానికి వ్యవసాయ మంత్రిత్వశాఖ ఒక ఉద్యమాన్ని ప్రారంభించింది. ఇక్కడి రాక్‌ఫెల్లర్ సంస్థ సహకారం వల్ల మనిలానుంచి ఒక టన్ను కొత్తరకం విత్తనాలు దిగుమతి అయ్యాయి.

వివిధ ఏజన్సీలకు దిగుమతిఅయిన కొత్తరకం వరి విత్తనాలను పంపిణీ చేయడం జరిగింది.

వరి పండించే రాష్ట్రాలకన్నింటికీ (దాదాపుగా) ఈ కొత్త రకం వరి విత్తనాలను పంపిణీ చేశారు. ఈ రాష్ట్రాలలో 165 ఎకరాలలో పండే పంటలో (కొత్తరకం వరి) వచ్చే నాట్ల సీజన్‌నాటికి ఈ కొత్తరకంవరిని 40,000 ఎకరాలకు వ్యాపింపచేయవచ్చని భావిస్తున్నారు.

"తైచుంగ్‌నేటివ్—1" రకం వరి దేశంలోని వరి పంటలో ఒక కొత్త మార్పును తీసుకురాగలదని ఈ కొత్త రకం వరిపంటను దేశానికి ఎన్నిక చేసిన వ్యవసాయ మంత్రిత్వశాఖలోని డిప్యూటీ కమిషనర్ డాక్టర్ జి. వి. చలం, పి. టి. ఐ. విలేఖరికి తెలియజేశారు.

అంతర్జాతీయ ధాన్యపరిశోధన సంస్థ ఈ కొత్తరకం వరివల్ల ఎకరానికి 8 వేల పౌన్లు దిగుబడి కాగలదని తాను చేసిన ప్రయోగాలు ఋజువు చేశాయని చెప్పడం జరిగింది.

ఆంధ్ర, ఒరిస్సా రాష్ట్రాలలో ఈ ప్రయోగాలు గత సీజన్‌లో జరిగాయి. ఆంధ్రలోని రాజేంద్రనగర్, మారుటేరు లలో జరిగిన ప్రయోగాలవల్ల ఎకరానికి 7,600, 7400 పౌన్లు దిగుబడి అయాయి. ఒరిస్సా రాష్ట్రంలో కటక్‌లో జరిగిన ప్రయోగంలో దగ్గరదగ్గర 8 వేల పౌన్ల దిగుబడి అయింది.

చాలా తక్కువగా ఎరువులు వేయగా ఒరిస్సాలోని సుభిగోపాల్ ఫారంలో ఎకరానికి 5 వేల పౌన్ల దిగుబడి వచ్చింది.

—:o:—

గోవాభవితవ్యం సమస్య

నిర్ణయించేందుకు సంఘాన్ని నియమించాలని భండారీ సూచన

అంబాలా, జూలై 25 : గోవా భవితవ్యం నిర్ణయించేందుకు, రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘంవంటి ఒక సంఘాన్ని నియమించాలని భారతీయ జనసంఘం కార్యదర్శి శ్రీ మదనసింగ్‌భండారీ నేడు ఇక్కడ సూచించారు.

శ్రీ భండారీ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ గోవాలో కొత్తగా ఎన్నికలు జరపాలని కాంగ్రెసుపార్టీ చేసిన నిర్ణయాన్ని విమర్శించారు. గోవా విలీనీకరణ సమస్య ఆంతరంగికమైనదని ఆయన పేర్కొన్నారు.

కచ్‌బాడవ ఒప్పందం గురించి శ్రీ భండారీ ప్రస్తావించి పాకిస్తాన్ కంజార్‌కోట ఖాళీ చేసినప్పటికీ డింగ్—కంజార్‌కోట సెరాయ్ రోడ్డులో భారత భూభాగంలో మైలు ప్రాంతాన్ని గస్తీ కాసే హక్కును పాకిస్తాన్‌పొందడం ఆశ్చర్యంగా ఉందన్నారు.

—:o:—

ఎ. ఐ. సి. సి. సమావేశంలో సొమ్మసిల్లిన మహిళ

బెంగుళూరు, జూలై 25 : ఎ. ఐ. సి. సి. సమావేశంలో ఇవాళ ఉదయం బెంగాల్ శాసన సభ సభ్యురాలు శ్రీమతి బిరేన్‌మిత్రా సొమ్మసిల్లి పడిపోయిందగా ప్రధాన మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఆ విషయం గమనించి మూడు నిముషాలు తమ ప్రసంగాన్ని నిలిపివేశారు.

ఆమె సొమ్మసిల్లి పడిపోతుండగా శ్రీ శాస్త్రి చూచి తమ ప్రసంగాన్ని ఆపి, ఒక సభ్యురాలు సొమ్మసిల్లి పోతున్నదని చెప్పారు. ఆమెకు ప్రక్కగానున్న సభ్యులు సహాయం చేసేందుకు నిలబడ్డారు. ఈలోగా మైసూర్ ఆరోగ్య మంత్రి, డా. నాగప్ప అల్వా అక్కడకు వచ్చి శ్రీమతి మిత్రాకు తగు ఉపచర్యలు చేశారు. శ్రీమతి మిత్రా కొద్ది నిముషాలలో అస్వస్థత నుంచి తేరుకున్నారు.

—:o:—

ఎవరెస్ట్ విజేతకు నేపాల్ రాజు సత్కారం

ఖట్మాండూ, జూలై 25 : ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన నేపాల్ దేశస్థులతో ప్రథముడైన శ్రీ ఫూదోర్జీని నేపాలీ రాజు శ్రీ మహేంద్ర శుక్రవారం నేపాల్ శ్రీపద్‌తో అలంకరించినట్లు నేపాలీ రేడియో ప్రకటించింది.

14 మంది సభ్యులుగల భారతీయ బృందంతో శ్రీ దోర్జీ గత మే 29వ తేదీన ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించారు.

శ్రీ దోర్జీకి అంతకుముందు యూనెస్కో ఫెల్లోషిప్ యిస్తూ ప్రకటించారు,

తూర్పు సరిహద్దులోని మన సైనికులు ఆయా ప్రాంతాలలో దొరికే వస్తువులతో చేతి తమకు అవసరమైన సామాను తయారు చేసుకుంటున్నారు. ఇక్కడ వెదుళ్లతో సైనికులు మంచాలు అల్లడం చూడవచ్చు.

కాంగ్రెస్‌లో సమైక్యత :

స్వరాష్ట్రంలో ప్రధాని వైఫల్యం

బెంగుళూరు, జూలై 25 : తమ స్వరాష్ట్రంలో ప్రధాని కాంగ్రెసులో సమైక్యత సాధించలేక పోయారనే ఆరోపణను శ్రీ శాస్త్రి నేడు కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో అంగీకరించారు.

కాంగ్రెసు సమావేశంలో శ్రీ శాస్త్రి తమ 60 నిముషాల ప్రసంగంలో తమపై యిటువంటి ఆరోపణ ఒకటి వచ్చిందని, ఈ విషయమై ఇంతవరకు తానేమీ చేయలేక పోయిన మాట నిజమేనని అంగీకరిస్తున్నానని అన్నారు.

ఇతర రాష్ట్రాలలో కాంగ్రెసులోని విభేదాలను సర్దుబాటు చేయటం కష్టతరమనిపించిన పొయినప్పటికీతమరాష్ట్రంలో (ఉత్తరప్రదేశ్) ఈ విభేదాలు పరిష్కరించటం నిజానికి చాలా కష్టంగా ఉన్నదని ఆయన కాంగ్రెసు అధ్యక్షుని పదవీ కాల పరిమితిపై ప్రవేశ పెట్టిన తీర్మానంపై ప్రసంగిస్తూ అన్నారు.

ప్రధానికి విందు

మైసూరు రాష్ట్రంలోని పారిశ్రామిక వేత్తలూ, వాణిజ్యవేత్తల ప్రతినిధులు ప్రధాని శ్రీ శాస్త్రికి నేటి రాత్రి విందుచేశారు.

అతి విరాడంబరంగా జరిగిన ఈ విందులో ప్రసంగాలు వెలువలంగా విలేవు.

ప్రధానమంత్రితో కేరళ ప్రతినిధుల చర్చ

బెంగుళూరు, జూలై 25 : ఎ.ఐ.సి.సి. సమావేశానికి హాజరైన కేరళ మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్, కేరళకు చెందిన ఇతర ప్రతినిధులు నేడిక్కడ ప్రధానమంత్రి శ్రీ శాస్త్రిని కలుసుకుని అరగంటసేపు చర్చలు జరిపారు.

కేరళరాష్ట్ర ఆహార అవసరాలు, పారిశ్రామిక ఎన్నికల నిర్వహణ, రాష్ట్రపతిపాలన రద్దుచేయడం మొదలయిన సమస్యలు గురించి వారు చర్చించారు.

—:o:—

తూర్పు పాకిస్తాన్ సరిహద్దులలో కర్ఫ్యూ

ఢాకా, జూలై 25 : సుమన్‌గంజ్ నుంచి సిల్హెట్ జిల్లాలోని హబీబ్‌గంజ్ వరకు 375 మైళ్ల సరిహద్దు పొడవునా కర్ఫ్యూ విధించారు.

వస్తువుల దొంగ రవాణాను నిరోధించేందుకు ఈ చర్య తీసుకున్నట్లు విన్న ఇక్కడ ప్రకటించిన ఒక వార్త వల్ల తెలుస్తున్నది.

సెకండరీ విద్యా స్థాయిలో సమానత్వం

—శ్రీ చాగ్లా అభ్యర్థన

కలకత్తా, జూలై 26 :

కనీసం హైయర్ సెకెండరీ దశలోనైనా విద్యా ప్రమాణాల స్థాయి దేశమంతటా సమానంగా వుండాల్సిన అవసరం గూర్చి కేంద్ర విద్యాశాఖామంత్రి శ్రీ ఎమ్. సి. చాగ్లా నిన్న నొక్కి చెప్పారు.

సీలబస్ ఆనేది అన్నిచోట్ల ఒకటిగా ఉన్నట్లయితే ఒక రాష్ట్రం విద్యార్థులు మరొక రాష్ట్రం విద్య సంస్థలలో చేరడానికి సహాయకారిగా ఉంటుందని శ్రీ చాగ్లా ఇక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో చెప్పారు.

"విద్యార్థులు ఒకచోట నుంచి మరోచోటికి కదలి వెళ్ళాని నాకోరిక, అందుకే నేను అంతటా స్థాయి సమానంగా ఉండాలంటాను. ఒకరాష్ట్రం మరొక రాష్ట్రం మధ్య కొంత తేడా ఉండటం తప్పనిసరి, అయితే సమాన స్థాయి లేకుండ ఉంటే విద్యార్థుల కదలిక దెబ్బతింటుంది. ఇది మన దేశానికి మంచిదికాదు." అని శ్రీ చాగ్లా అన్నారు.

రాష్ట్రాలు విద్యార్థులకు ఉన్నతవిద్య నభ్యసించడానికి సౌకర్యాలు కలుగచేయాలి.

కళాశాలలో విద్యార్థులను చేర్చుకునే సమయంలో ప్రవేశానికి అర్హతగా కొన్ని కనీస మార్కులను నిర్ణయించినట్లయితే, ఎక్కువ మందిని చేర్చుకున్నప్పటికీ, కళాశాలలో విద్యాస్థాయి దెబ్బతినదు. తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులు కరెస్పాండెన్స్ కోర్సుల ద్వారా ఉన్నత విద్యాభ్యసించడానికి వీలున కలిగించాలి. అని శ్రీ చాగ్లా అన్నారు.

శ్రీ చాగ్లా నిన్న పశ్చిమబెంగాల్ శాసన విశ్వవిద్యాలయ ఉపాధ్యాయుల సంఘం ప్రతినిధివర్గాన్ని కలుసుకున్నారు. ఆ విషయాన్ని ఆయన ప్రస్తావించి తనకు ఉపాధ్యాయులంటే సానుభూతి వుందని చెప్పారు.

(కళాశాల టెచర్లకు ఒకేస్కేలు వుండాలని, ట్యూటర్—డిమాన్‌స్ట్రేటర్ల జీతాలను పెంచాలని కోరికతో ఆ ప్రతినిధివర్గం శ్రీ చాగ్లాకు ఒక వినతిపత్రాన్ని సమర్పించింది.)

ఉపాధ్యాయులకు జీతాలను చెల్లించే నిమిత్తమై రాష్ట్రాలు తమ బడ్జెట్‌లలో విద్య పద్దును విధించాలని ఆయన అన్నారు.

"దురదృష్టవశాత్తూ మనం ఉపాధ్యాయుల కన్నా పౌర ఉద్యోగులకు ప్రాధాన్యతనిస్తున్నాం. పౌర ఉద్యోగులకు జీతాలను చెల్లించడానికి మనకు వనరులు లభ్యమైనప్పుడు, ఉపాధ్యాయులకు జీతాల నివ్వడానికి కూడా వనరులను వెతకడానికి మనం ప్రయత్నించాలి. ఉపాధ్యాయులకిచ్చే జీతాలు, వారి స్థాయి అభివృద్ధి చెందాలి. మనకు మంచి ఉపాధ్యాయులుంటేనే తప్ప, మంచి విద్య వుండదు. జాతి నిర్మాణానికి ఉన్నత విద్య ముఖ్యం" అని శ్రీ చాగ్లా అన్నారు.

'విద్యారంగంలోకి రాజకీయాలను రానివ్వరాదు'

విద్యారంగంలోకి రాజకీయాలను ప్రవేశింపనివ్వరాదని ఆయన గట్టిగా కోరారు. ఈ విషయాన్ని ఆర్థిక్, తదితర విశ్వవిద్యాలయాల వ్యవహారాలు ఋజువు చేశాయి.

ఆర్థిక్ విశ్వవిద్యాలయంపై ఇచ్చిన ఆర్డినెన్సుకు కాలదోషంపట్టి పనేమీలేనట్లుగా చేయడం జరగదు. ఈ విషయంలో వస్తున్న వుకూర్లన్నీ పూర్తిగా అబద్ధం, ఆధార రహితమైనవని శ్రీ చాగ్లా అన్నారు.

ఆర్థిక్ చట్టాన్ని కావలసినంతగా సవరించేందుకు వీలును కలిగించే బిల్లును వచ్చే పార్లమెంటు సమావేశంలో ప్రవేశపెట్టడం జరుగుతుందని ఆయన అన్నారు.

—:o:—

హైదరాబాదుకు అమెరికా శాంతిదళ సభ్యులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 26 : విస్తృత బలవర్ధ కాపార కార్యక్రమం విజయవంతంగా అమలు జరగటంలో సహకరించేందుకు, అమెరికా శాంతి దళానికి చెందిన ఒక మహిళ ఒక పురుషుడు, వచ్చే సెప్టెంబరు మాసములో కల్లూరు పంచాయతీ సమితి ప్రాంతానికి రానున్నారు.

వారక్కడ రెండు సంవత్సరాలపాటు ఉండి కాయగూరల ఉత్పత్తిలోనూ, కోళ్ళ పెంపకంలోను సహాయం చేస్తారు.

ఉత్తర వియత్నాం పోరాటానికి మద్దతు

ఘనాకు హోచిమిన్ కృతజ్ఞత

హాంకాంగ్, జూలై 25: "ఉత్తరవియత్నాం ప్రజలు జరుపుతున్న న్యాయ సమ్మతమైన పోరాటాన్ని" ఘనా ప్రజలు బలపరుస్తున్నందుకు, ఉత్తర వియత్నాం పరిస్థితి పట్ల అధ్యక్షుడు శ్రీ క్వామీఎన్‌క్రూమా ఆందోళన వ్యక్తం చేసినందుకు అధ్యక్షుడు శ్రీ హెూచిమిన్ కృతజ్ఞత వ్యక్తం చేశారని వియత్నాం (ఉత్తర) వార్తా సంస్థ నేడు తెలియజేసింది.

సామ్రాజ్యవాదం, నూతన వలసవాదం వియత్నాంలో రెచ్చగొట్టిన అత్యంత ఉద్రిక్త పరిస్థితివిగూర్చి అధ్యక్షుడు శ్రీ ఎన్‌క్రూమా వ్రాసిన లేఖకు ప్రత్యుత్తరంగా శ్రీ హెూ తమ కృతజ్ఞత వెల్లడించారు.

శ్రీ హెూ లేఖ అందినమీదట, ఉత్తర వియత్నాం వెళ్లి, తమ ప్రత్యుత్తరం ఆయనకు అంద జేయవలసిందిగా అధ్యక్షుడు శ్రీ శ్రీ ఎన్‌క్రూమా తమ విదేశీ వాణిజ్యమంత్రి శ్రీ క్వేసీ ఆర్మాను ఆదేశించారు.

** ఆకాశవాణి **

[తెలుగులో వార్తలు : ఉ॥ 7; మ॥ 1.50: సా॥ 7. రంగంలో వార్తలు: ఉ॥8; మ॥ 1.30 సా॥ 6; రా॥ 9]

బుధవారం, జూలై 28

హైదరాబాద్ -ఎ

(405.4 మీ)

ఉ. 6.30 సుప్రభాతం 6.45 భక్తి రంజని 6.55 సూక్తిముక్తావళి 7.15 సంకీర్తనం 7.30 సి. హెచ్. పీతాంబరరావారి. 7.45 సారంగి 8.15 లలితసంగీతం 8.30 వీణ.

మ. 11.45 ఉన్నతపాఠశాలలకు (ఉర్దూ) 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళాసమాజం 1.30 పద్మావతి గోళవే 2.00 కన్నడ శ్రోతలకు 2.20 సారంగి

సా. 6.00 స్థానిక ప్రకటనలు 6.15 ప్రస్తుతాంశం 6.20 బి వరె 7.15 బి వరె 7.30 చిత్రకదంబం 8.00 నాటిక 8.30 తెలుగు కావ్యం మే 8.45 ఈ మాసపుపాట 9.45 సారంగి 10.00 సదరన్ 10.35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ బి

కడప (265.5 మీ)

విశాఖపట్నం (322.6 మీ)

సా. 6.00 నుండి రా. 9.30 వరకు

(89.42 మీ)

ఉ. 6.30 ఎ వరె 8.00 ఎ వరె.

మ. 11.45 వాద్య సంగీతం 12.30 ఎ వరె 1.30 సిహెచ్ పీతాంబరావారి 1.40 ఎ వరె 2.01 సిహెచ్. పీతాంబరావారి.

సా. 6.00 ఎ వరె 6.20 గ్రామస్థుల కార్యక్రమము 7.15 గ్రామస్థుల కార్యక్రమం 7.30 ఎ వరె 8.30 సంగీత మధ 8.45 ఎ వరె 9.15 చెప్పుకోతగ్గ వార్తలు 9.45 వీణ 10.35 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీ)

ఉ. 6.30 శుభోదయం 6.45 భక్తి రంజని 6.55 సూక్తిముక్తావళి 7.15 చతురంగం 7.30 రంగనాయకి రామన్ 8.15 లలిత సంగీతం 8.30 హైదరాబాద్ వరె.

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళా సమాజం 1.30 లలిత సంగీతం.

సా. 6.00 స్థానిక ప్రకటనలు 6.15 ప్రస్తుతాంశం 6.20 గ్రామస్థుల కార్యక్రమము 7.15 గ్రామస్థుల కార్యక్రమము 7.30 సరసవినోదిని 7.45"యేథీముసీబత్ హై" 8.00 నాటిక 8.30 చిత్రతరంగిణి 8.45 వాద్యబృందం 9.45 లలిత సంగీతం 10.00 రంగనాయకి రామన్ 10.35 ప్రసార సమాప్తి.

మద్రాస్-ఎ

(416.7 మీ)

ఉ. 6.45 మంగళగానం 6.55 అరుల్ వాక్కు 7.15 త. వా. 7.30 కె. శంకరి లమ్మాల్.

మ. 12.30 మాధ్యమిక పాఠశాలలకు 1.00 పెణ్ణులగం (స్త్రీలకు) 1.30 గాన మంజరి 1.50 గీతమంజరి 2.00 త. వా.

సా. 5.30 వీణ 6.05 ప్రాంతీయ సెయిదిగల్ 6.20 గ్రామస్థులకు 7.15 త. వా. 7.30 సెయిది అరంగం 7.45 నాటిక 8.00 ఈ మాసపుపాట 8.05 ఇళై వణ్ణం 8.15 రేడియోవార్తావాహిని 8.30 కె. శంకరి అమ్మాల్ 9.30 పదం జావళి 9.45 ఇళై సూట్సం: 10.15 నాదస్వరం 10.30 ప్రసార సమాప్తి.

మద్రాస్ బి

(211.3 మీ)

ఉ. 6.45 ఎ వరె 7.15 వాద్యగోష్ఠి 7.30 ఎ వరె.

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 12.30 ఎ వరె 1.00 కదంబం 1.40 గీతమంజరి 2.00 మధుర గీతం.

సా. 5.30 పాశ్చాత్య సంగీతం 6.05 ఎ వరె 6.20 వాణిజ్యవార్తలు (ఆంగ్లం) 6.35 వీణ 7.15 చిత్రగానం 7.30 కలక్కాడ్ ఎస్. మహాదేవన్ 7.45"సంఘానికి చీడపురుగులు" 7.55 శ్రోతల పరిచయము 8.00 పుష్పాంజలి 9.45 పాశ్చాత్య సంగీతం 10.35 ప్రసార సమాప్తి.

జాతీయ స్థాయిలో విద్యుత్ వనరుల సమీకరణ

—డాక్టర్ కె. ఎల్. రావు సూచన

బెంగుళూరు, జూలై 26 :

రాబోవు సంవత్సరాలలో దేశంలో విద్యుచ్ఛక్తి రంగంలో ఎంతో అభివృద్ధి సాధించవలసి వున్నదనీ, ఇందుకోసం జాతీయ స్థాయిలో వనరులను, రాంకేజీకి ప్రత్యేకతను ఒకచోట చేర్చాలనీ కేంద్ర నీటి పారుదల విద్యుచ్ఛక్తి శాఖామంత్రి డాక్టర్ కె ఎల్. రావు నిన్న యిక్కడ చెప్పారు.

ఈ సందర్భంగా, దేశంలో బృహత్తర విద్యుదుత్పాదక కేంద్రాలను ఒక కేంద్ర సంస్థచేపట్టాలన్న అభిప్రాయానికి ప్రాముఖ్యత ఏర్పడుతున్నదనీ, ఈ అంశాన్ని తగిన విధంగా పరిశీలించాలనీ ఆయన చెప్పారు.

దక్షిణ ప్రాంతంలో సాధించవలసిన విద్యుచ్ఛక్తి అభివృద్ధికి సంబంధించిన విధి సమస్యలపై చర్చకు విన్న యిక్కడ ఏర్పాటైన సమావేశానికి అధ్యక్షత వహిస్తూ డాక్టర్ కె. ఎల్. రావు, పై విషయాలు చెప్పారు.

నాలుగు దక్షిణ రాష్ట్రాలమధ్య విద్యుచ్ఛక్తి సరఫరా అవకాశాల నిమిత్తం అంతర్రాష్ట్రీయ లింకులను త్వరితంగా పూర్తి చేయాలని సమావేశంలో నొక్కి చెప్పారు. 1966 జూన్ నాటికి మద్రాసు ఆంధ్ర ప్రదేశ్‌లమధ్య, 1965 జూన్ నాటికి మద్రాసు, మైసూరుల మధ్య సరఫరా ఏర్పాట్లు పూర్తి కావస్తుందుకు సమావేశం సంతృప్తి వెలిబుచ్చింది.

వెంకట్రామన్ సంఘం, ప్రపంచ బ్యాంకు సిఫార్సులకనుగుణంగా తగినంత ఆదాయం లభించే విధంగా, విద్యుచ్ఛక్తి రేట్లలో మార్పులు చేయాలని సమావేశం అభిప్రాయపడింది.

రాష్ట్రాలమధ్య ప్రవహించే నదులకు సంబంధించిన ప్రాథమిక దర్యాప్తులతో సహా విద్యుచ్ఛక్తి అభివృద్ధికి సంబంధించిన పథకాలను కేంద్రమే నిర్వహించాలనీ, అయితే వాటిని వివరంగా పరిశీలించటం, అమలు చేయటం రాష్ట్ర అధికారులకు వదిలి వేయాలని సమావేశంలో పేర్కొన్నారు. విద్యుదుత్పాదక కేంద్రాల, ప్రసారలైన్లవంటి వాటి ప్రామాణీకరణ కేంద్రమే చేపట్టి త్వరితంగా పూర్తి చేయాలన్నారు. విదేశీ సహాయాలపై ఆధారపడకుండా ఉండే నిమిత్తం అవసరమైన స్థాయిలో విద్యుదుత్పాదక కేంద్రాల సమానాల తయారీ సంస్థలను సాధ్యమైనంత త్వరలో ఏర్పాటు చేయాలన్నారు.

అభివృద్ధి చెందిన దేశాలలోకంటే, భారత్‌లో విద్యుత్ప్రసార, సంపిణీ ఏర్పాట్లలో కలుగుతున్న నష్టాలు ఎక్కువగా ఉంటున్నాయి. ఈ నష్టాలను బాగా తగ్గించటానికిగాను, రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డులతో ప్రాంతీయ విద్యుచ్ఛక్తి బోర్డు సంప్రదింపులు జరుపుతుంది.

గ్రామీణ విద్యుదీకరణ కార్యక్రమాలను త్వరితంగా అమలు జరిపేందుకుగాను, అవసరమైన ప్రమాణంలో అల్యూమినియం, రాగి, ఉక్కువంటి ముడి పదార్థాల సేకరణావకాశాలను గురించి, ఆయా అధికారులతో సత్వరం సంప్రదింపులు జరపాలన్నారు. దేశంలో ఎక్కడ ప్రదర్శనలు జరిగినా, గ్రామీణ విద్యుదీకరణ కార్యక్రమాల పురోగతి, కార్యక్రమాల త్వరితం వివరించే వ్యూహాలను, సమూనాలను, చార్టులను ప్రదర్శించాలని సమావేశం సూచించింది.

సమావేశానికి హాజరైనవారిలో, మద్రాసు విద్యుచ్ఛక్తి, పరిశ్రమలశాఖామంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్, ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి నీటిపారుదలశాఖా మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, మైసూరు నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ వీరేంద్రపాటిల్, కేరళ ప్రభుత్వ సలహాదారు శ్రీ ప్రసాద్, వాలుగు దక్షిణ రాష్ట్రాల విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షులు కూడా ఉన్నారు.

కలకత్తాలో ట్రాము పని-నిరసన

కలకత్తా, జూలై 26 : ప్రభుత్వ మొదలో ట్రాము చార్జీల పెంచివేయటంతో ట్రాము సర్వీస్‌లలోని పనిచేసేమూడువేలమందివేటిఉదయంనుంచి సమ్మె ప్రారంభించారు. నిరసనసమ్మె ఒక రోజు మాత్రమే జరుగుతుంది.

నామపత్రాల పిలుపునందుకొని జరిగిన సమ్మె ఫలితంగా కలకత్తాలో నేడు ట్రాములు పూర్తిగా నిలిచిపోయినవి.

ఆఫీసులకు వెళ్ళేవారికోసమై అదనపు బస్సులను ప్రవేశపెట్టవలసివచ్చింది.

బాపట్లడివిజన్‌లో దేవుని సొత్తు కైంకర్యం

12 కేసుల్లో రు. 20 లక్షలు మాయం: పోలీసుల దర్యాప్తు ప్రారంభం

లెనాలి, జూలై 26 : గుంటూరుజిల్లా, బాపట్ల డివిజన్‌లోని లెనాలి, రేపల్లె, బాపట్ల, ఒంగోలు తాలూకాలలో దేవాదాయశాఖవారు ట్రస్టులచే రు. 20 లక్షలవరకు దేవునిసొమ్ము కైంకర్యము అయిన 12 కేసులను పట్టుకున్నట్లు విజయవాడలోని దేవాదాయ ధర్మాదాయ (పరిపాలనాశాఖ) డిప్యూటీ కమిషనర్ శ్రీ జి. సుబ్బారెడ్డి పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

కొన్ని సందర్భాలలో ట్రస్టులనుండి డబ్బు తీసివేయబడింది. మిగిలిన కేసులను పోలీసులకు తెలియజేయగా వారు దర్యాప్తు చేస్తున్నారు.

బాపట్ల అసిస్టెంటు కమిషనర్ శ్రీ కె. వి. నరసింహమూర్తి కృషిఫలితంగా వంద దేవాలయాలకు సంబంధించిన భూములను కొత్తగా ఈ సంవత్సరం బహిరంగ వేలంలో కవులుకు ఇచ్చినట్లు శ్రీ సుబ్బారెడ్డి తెలియజేశారు. తత్ఫలితముగా ఇందుకు సంబంధించిన దేవాలయాల ఆదాయం రెండు లక్షల రూపాయల వరకు పెరిగింది.

బాపట్ల డివిజన్ అసిస్టెంటు కమిషనర్ అధినంలోని దేవాలయాలు మొత్తంమీద అహోబిలం దేవాలయం పునరుద్ధరణకు 27 లక్షల రూపాయలు ఇచ్చినట్లు కూడా శ్రీ సుబ్బారెడ్డి తెలియజేశారు. ఇల్లాగే ఈ దేవాలయాలు ఇదివరలో శ్రీశైలం, భద్రాచలం దేవాలయాలు పునరుద్ధరణకు కూడా విరాళం ఇచ్చివున్నాయి.

గాంధీజీ హత్యోదంతం

బొంబాయి హైకోర్టులో శ్రీ కేత్కర్ హెబియస్ కార్పస్ దరఖాస్తు త్రోసివేత

బొంబాయి, జూలై 26 : 1924 నవంబరు 24 వ తేదీన పూనా జిల్లామేజిస్ట్రేట్ దేశరక్షణ నిబంధనలక్రింద తనపై జారీచేసిన నిర్బంధపు టుత్తరువును సవాలుచేస్తూ 'తరుణ భారత' పత్రిక మాజీ సంపాదకులు గజానన విశ్వనాథ కేత్కర్ దాఖలుచేసిన హెబియస్ కార్పస్ దరఖాస్తును బొంబాయి హైకోర్టులో నేడు న్యాయమూర్తులు నాయక్, పాలాకరులు త్రోసివేశారు.

శ్రీ కేత్కర్ లోకమాన్య బాలగంగాధర తిలక్ మనుమడు. మహాత్మాగాంధీహత్యకేసులో యావజ్జీవకారాగారవాసశిక్షలనుభవించి గోపాల్ గాడ్సే, విష్ణుకర్కార్‌లునెలకుపూర్వంజైలునుంచి విడుదల అయ్యారు. ఆ సందర్భంలో గత నవంబరు 12 వ తేదీన పూనాలో కేత్కర్ కృతజ్ఞతా సూచకంగా సత్యనారాయణపూజ చెయ్యడంవల్ల ఆయనమీద పై నిర్బంధపు టుత్తరువు జారీఅయింది.

పూజోత్సవ సందర్భంలో కర్కార్, గోపాల్ గాడ్సేల విడుదలకు కేత్కర్ తమ సంతృప్తిని వెల్లడిస్తూ, మహాత్మాగాంధి హత్యా సంకల్పం నుండి నాథూరామ్‌గాడ్సేను తాము మరలించలేకపోయామనీ, అప్పటి బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ బి. జి. ఖాన్‌కు నాథూరామ్‌గాడ్సే హత్యాసంకల్పం విషయమై ముందుగానే ఒక లేఖద్వారా తెలియజేశామనీ అన్నారు.

ఈ సందర్భంలో గోపాల్‌గాడ్సే, కర్కార్‌లు కూడా ప్రసంగించారు. ఆపైన మూడు రోజుల తరువాత నాథూరామ్‌గాడ్సే శ్రాద్ధ కర్మ జరిపారు. దానికి కేత్కర్ హాజరుకాలేదు.

అక్కడ జరిగిన ఉపన్యాసాల విషయంలో కేత్కర్, గోపాల్‌గాడ్సే, కర్కార్‌లపై జిల్లా మేజిస్ట్రేటు నిర్బంధపు టుత్తరువులు జారీ చేశారు. దానిమీద వారందరు తమ నిర్బంధపు టుత్తరువులు సవాలుచేస్తూ, హెబియస్ కార్పస్ దరఖాస్తులు దాఖలుచేసుకున్నారు.

అప్పీలు దరఖాస్తుదారుల చర్యలు, చట్టాలకు వ్యతిరిక్తాలు కాకపోయినా ప్రజాశాంతికి భంగకరమని న్యాయమూర్తు లిద్దరు అభిప్రాయపడ్డారు.

అయితే న్యాయమూర్తులు ఇంకొక డిటిస్యూడి. హెచ్. ధర్మాధికారి జారీచేసిన నిర్బంధపు టుత్తరువును తోసివేశారు. ఆయన ఉత్సవాలలో పాల్గొన్నా, వాటిని ఏర్పాటు చెయ్యనందున నిర్దోషి అని అభిప్రాయపడ్డారు.

సరిగ్గా 57 సంవత్సరాలకు పూర్వం ఇదే కోర్టులో కేత్కర్ తాత, శ్రీ లోకమాన్య తిలక్‌ను ప్రభుత్వద్రోహనేరంక్రింద శిక్షించారు.

ప్రధాని. రామ్‌కిషన్ సంభాషణలు

బెంగుళూరు, జూలై 26 : అఖిలభారత కాంగ్రెస్‌సంఘంసమావేశానంతరం విన్నపాయం త్రం పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీరామ్‌కిషన్, సమావేశ వేదిక పార్శ్వభాగంలో ప్రధానమంత్రి శ్రీ శాస్త్రిని కలుసుకుని కొద్ది నిముషాలపాటు సంభాషించారు.

ఆ తర్వాత మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్, మహారాష్ట్ర ఎదికారన్ సమితి సభ్యులు కొందరిని ప్రధానమంత్రికి పరిచయంచేశారు. మైసూరు మహారాష్ట్ర సరిహద్దు వివాదాన్ని పరిష్కారమైనంత త్వరలో పరిష్కరించవలసిందిగా సమితి సభ్యులు ప్రధాన మంత్రికి విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుతం కేరళలో భాగంగావున్న కాసర్‌గోడ్‌ను మైసూరులో కలపవలసిందిగా కోరుతూ, ఆ ప్రాంతానికి చెందిన ఒకప్రతినిధివర్గం ప్రధానిని కలుసుకోవటం జరిగింది.

జాపీ పాకెట్ రేడియో

జపాన్ పాకెట్ రేడియో సృష్టి ... రేడియో పలెను ధ్వనించును. ట్రాన్‌సిస్టర్స్, లౌడ్ స్పీకర్లు అన్నియు గ్యారంటీ గలవి. జపాన్ తయారు. పడుతూ సంగీతం వినండి. స్థానికంగా ప్రపంచంలోని అన్ని కేంద్రాలుతప్పకవినవచ్చు

వాడుటకు, వినుటకుసిద్ధంగా పంపబడును. టార్చి సెల్లులతో పనిచేయును. సైజు చిన్నది. బరువులేదు. 3 యేండ్లు గ్యారంటీ. వెల. PR—88 రు. 35, వి.పి.పి. చార్జీలు రు. 4. రేడియో కేస్ రు. 5.

Sulekha Traders (APD—88)